ఆదివారం
గత వారంలోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
నిజామాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM NIZAMABAD, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
27-12-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 327, పేజీలు : 10+4 వెల : 6.50


హెటిరో నుంచి కరోనా మాత్రలు 2లో

లాలూకు సిబిఐ షాక్.. రైల్వే స్కాంపై మళ్లీ దర్యాప్తు 5లో

# సిట్ కాదు.. సిబిఐ

## హైకోర్టు సంచలన తీర్పు



'ఎమ్మెల్యేలకు ఎర' కేసును సిట్ నుంచి తప్పించి సిబిఐకి అప్పగింత

ఇప్పటి దాకా చేసిన దర్యాప్తు వివరాలు సిబిఐకి ఇవ్వాలని ఆదేశం

డివిజన్ బెంచ్ అప్పీలుకు సిట్

బెంచ్ తీర్పు తర్వాతే విచారణ మొదలు

**హైదరాబాద్, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎంఎల్‌ఎల కొనుగోలు కేసులో హైకోర్టు సోమవారం నాడు సంచలన తీర్పును ఇచ్చింది. ఈ కేసు విచారణను సిట్ నుంచి తప్పించి సిబిఐకి అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. సిట్ విచారణ సవ్యంగా సాగడం లేదన్న పిటిషనర్ల వాదనలతో హైకోర్టు ఏకీభవించింది . దీంతో పాటు ఇప్పటి వరకు ఈ కేసుకు సంబంధించి సిట్ సాగించిన దర్యాప్తు వివరాలను, వాంగ్మూలాలను సిబిఐకి అప్పగించాలని హైకోర్టు పేర్కొంది. మరోవైపు హైకోర్టు తీర్పుపై షాక్ తిన్న సిట్ అధికారులు దీనిపై డివిజన్ బెంచ్‌లో రిట్ అప్పీల్‌కు వెళ్లాలని నిర్ణయించారు. కాగా ఈ కేసులో డివిజన్ బెంచ్ తీర్పు తరువాతే సిబిఐ విచారణ మొదలయ్యే అవకాశాలున్నాయి.

రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫాం హౌస్ కుట్ర కేసుగా పిలువబడుతున్న ఎంఎల్‌ఎల కొనుగోలు కేసుపై 45 రోజులకు పైగా సాగిన విచారణ తరువాత హైకోర్టు వెలువరించిన తుది తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి షాక్‌లా తగిలింది. గత అక్టోబర్ నెల 26వ తేదీన శివార్లలోని మొయినాబాద్‌లో గల తాండూరు ఎంఎల్‌ఎ పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫాం హౌస్‌లో ఈ ఘటన వెలుగు చూడడం తెలిసిందే. రాష్ట్రంలో అధికారపార్టీకి చెందిన ఎంఎల్‌ఎలను కొనుగోలు చేసేందుకుగానూ రామ ≫2

# జైల్లో నందు విచారణ



**4 గంటల పాటు ప్రశ్నించిన ఇడి అధికారులు**

**ఫాంహౌస్ కేసు మరో మలుపు**

**నేడు మరికొంత విచారణ**

**హైదరాబాద్, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** ఫాం హౌస్ కుట్ర కేసుతో పాటు మూడు చీటింగ్ కేసుల్లో నిం దితుడుగా వున్న నందకుమార్‌ను ఈడీ అధికారులు సోమవా రం నాడు చంచల్‌గూడ జైల్లో ఐదు గంటల పా టు విచారించారు. ఫాం హౌస్ కుట్ర కేసులో బెయిలుపై విడుదలైన నందకుమార్‌ను బంజారాహిల్స్ పోలీసులు చీటింగ్ కేసుల్లో అరెస్టు చేయడం తెలిసిందే. ఇందులో ఒక కేసులో బెయిలు లభించినా మిగతా రెండు కేసుల్లో ఇంకా బెయిలు రాకపోవడంతో అతను జైల్లోనే వుండడం విదిత మే. మరోవైపు మనీలాండరింగ్ చట్టం కింద తాండూరు ఎంఎల్‌ఎ పైలట్ రోహిత్ రెడ్డిని విచారించిన ఈడీ అధికారులు ఆయను ఫాం హౌస్ కుట్ర కేసులో ప్రశ్నించడం, ఆ తరువాత మానిక్‌చంద్ గుట్కా అధిపతి అభిషేక్‌లను విచారించడం సంచలనం రేపింది. వీరిని ≫2


రాజ్‌భవన్‌లో గవర్నర్ నిర్వహించిన ఎట్‌హోమ్‌కు హాజరైన రాష్ట్రపతి ముర్ము, సిజె ఉజ్జల్ భూయాన్, మంత్రి సత్యవతి తదితరులు

# గవర్నర్ విందుకు రాష్ట్రపతి


2లో
సోమవారం హకీంపేట విమానాశ్రయంలో రాష్ట్రపతికి స్వాగతం పలుకుతున్న సిఎం కెసిఆర్. చిత్రంలో గవర్నర్ తమిళిసై

**30 వరకు బొల్లారంలోనే రాష్ట్రపతి విడిది**

ముర్ముకు ఘనస్వాగతం పలికిన సిఎం కెసిఆర్

హకీంపేటలో త్రివిధ దళాల గౌరవవందనం

**'ఎట్‌హోమ్'కు హాజరు కాని ముఖ్యమంత్రి కెసిఆర్**

**హరీష్‌రావు సహా పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు వివిధ పార్టీల నేతలు హాజరు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్26:** రాజ్‌భవన్‌లో ఎట్‌హోమ్ విందుకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరయ్యారు. తొలిసారిగా రాష్ట్ర పర్యటనకు వచ్చిన రాష్ట్రపతి సందర్భంగా ఆమె గౌరవార్థం గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ రాజ్‌భవన్‌లో సోమవారం సాయంత్రం 'ఎట్‌హోం' విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీనికి కేంద్ర,రాష్ట్ర మంత్రులతో పాటు ఎంపీలు,ఎమ్మెల్యేలు,ప్రతిపక్ష పార్టీల నాయకులు, ఐఏఎస్,ఐపిఎస్ అధికారులు హాజరయ్యారు. గవర్నర్ఇచ్చిన విందు కార్యక్రమానికి ≫7

# 2 కోట్ల మంది రైతులకు షాక్



**పిఎం కిసాన్‌లో కెవైసి చేయకుంటే లబ్ధిదారుల కోత**

**తెలంగాణలో 6.65 లక్షల మందికి మొండిచేయి**

**ఏపిలో 4 లక్షల మంది రైతులు అనర్హులే**

**అవగాహన కల్పించడంలో వ్యవసాయ శాఖ నిర్లక్ష్యం**

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం రైతులకు ఆర్థిక సహాయం చేసే నిమిత్తం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకంలో దేశ వ్యాప్తంగా 2 కోట్ల మంది లబ్దిదారులకు ఈసారి మొండి చెయ్యి తప్పడం లేదు. ఈ కేవైసీ (నౌ యువర్ కస్టమర్/ మీ కస్టమర్‌ను తెలుసుకోండి) అప్‌డేట్ చేయని కారణంగా వీరికి పిఎం కిసాన్ పథకం అమలు నిలిచిపోనుంది. పిఎం కిసాన్ సమ్మాన్ పథకం కింద దేశ వ్యాప్తంగా ఇప్పటి వరకూ 10.40 కోట్ల మంది రైతులు లబ్ది పొందుతున్నారు. అయితే జనవరి నెలలో అమలు కానున్న 13వ విడత పిఎం కిసాన్ పథకంలో ఈ సంఖ్య 8.40 కోట్ల మంది లబ్దిదారులకు తగ్గిపోనుంది. ఇందువల్ల కేంద్ర ప్రభుత్వం చెల్లించే నగదు 22 వేల కోట్ల రూపాయల నుండి 17 వేల కోట్ల రూపాయలకు తగ్గిపోనుంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో దాదాపు 6.65 లక్షల మంది, ఆంధ్రప్రదేశ్‌లో 4 లక్షల మంది రైతులు పిఎం కిసాన్ సమ్మాన్ పథకం నుండి తగ్గిపోనున్నట్లు వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద అర్హులైన రైతులకు ప్రతీ నాలుగు నెలలకు మూడు సమాన వాయిదాలలో సంవత్సరానికి 6 వేల రూపాయలను కేంద్రం అంద చేస్తోంది. ఈ పథకాన్ని 2019 ఫిబ్రవరిలో ప్రారంభించినా 2018 డిసెంబరు నెల నుండి అమలు చేసింది. తెలంగాణలో ఈ పథకం కింద మొత్తం 39,38,432 మంది అర్హులైన రైతులు లబ్దిపొందుతున్నారు. అయితే ఈ కెవైసీని ≫7



రాజన్న సిరిసిల్ల జిల్లాలో

# బిఆర్ఎస్ హవా!

**13 డైరెక్టర్ స్థానాల్లో విజయకేతనం**

**మరో రెండు స్థానాల్లో రీ కౌంటింగ్**

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో సెస్ ఎన్నికల్లో బిఆర్ఎస్ హవా కొనసాగింది. అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారు. సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్) ఎన్నికల ఓట్ల లెక్కింపు సోమవారం వేములవాడలో జరిగింది. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు ఆధిక్యంలో సాధించారు. ≫7

**బొకేలు, శాలువాలు వద్దు..**

# నోట్‌బుక్స్ ఇవ్వండి

**గ్రామాల్లో పాఠశాలలను దత్తత తీసుకోండి**

**న్యూఇయర్ శుభాకాంక్షలు చెప్పేవారికి మంత్రి సబిత విజ్ఞప్తి**

**సమాజహిత కార్యాక్రమాలకు కృషిచేయాలని సూచన**



**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** నూతన సంవత్సరంలో తనను కలవడానికి వచ్చే వారు ఎవరు కూడా బొకేలు, శాలువాలు తీసుకురావద్దని విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. తనను కలవడానికి వచ్చే వారు విద్యార్థులకు ఉపయోగపడే నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, బ్యాగులు, వాటర్ బాటిల్స్ వంటి ఇవ్వాలని సూచించారు. ఇతర నేతలు, అధికారులను కలవడానికి వెళ్లేటప్పుడు కూడా ఇదే విధంగా వెళ్లాలని సూచించారు. బొకేలు, శాలువాలు ఇచ్చే కంటే విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి పిలుపునిచ్చారు. బొకేలు, శాలువాల స్థానంలో విద్యార్థులకు ఉపయోగపడే నోట్‌పుస్తకాలు, బ్యాగులు, వాటర్ బాటిల్స్, పెన్నులు, పెన్సిళ్లు, అంగన్‌వాడీ పిల్లలకు మ్యాట్లు, చిన్న వాటర్ బాటిల్స్, అందించాలని కోరారు. రానున్న నూతన సంవత్సరం 2023 సందర్భంగా అందరూ ఒక కొత్త నిర్ణయం తీసుకోవాలని అమలు చేయాలని మంత్రి సబిత కోరారు. నూతన సంవత్సరంతోపాటు జన్మదినాల సందర్భంగా కూడా ఇలాంటి సమాజహిత కార్యక్రమాలు చేపట్టడం ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా కూడా ఇదే పాటించాలని మంత్రి సూచించారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు అధికారులు ఈ దిశగా రానున్న జనవరి 1 నుంచి ఈ నిర్ణయాన్ని అమలు చేసి సరికొత్త విధానానికి నాంది పలకాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. నాయకులు ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని ఆయా స్కూల్స్ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని మంత్రి కోరారు.





సోమవారం హైదరాబాద్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మంత్రి కెటిఆర్. చిత్రంలో గవర్నర్ తమిళిసై, ముఖ్యమంత్రి కెసిఆర్

# 30 వరకు బొల్లారంలోనే రాష్ట్రపతి విడిది

## ముర్ముకు ఘనస్వాగతం పలికిన ముఖ్యమంత్రి కెసిఆర్

### హాకింపేటలో త్రివిధ దళాల గౌరవవందనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్26:** శీతాకాల విడిది కోసం రాష్ట్రానికి వచ్చిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ప్రభుత్వం ఘన స్వాగతం పలికింది. సోమవారం ఉదయం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాష్ట్రపతి ప్రత్యేక హెలికాప్టర్‌లో శ్రీశైలం వెళ్లారు. అక్కడ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న అనంతరం సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్‌లోని హాకింపేట ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్రపతి పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా తెలంగాణకు వచ్చిన రాష్ట్రపతి ముర్ముకు సిఎం కెసిఆర్ పుష్పగుచ్ఛం ఇచ్చి,శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు,ఇతర ప్రజాప్రతినిధులను, అధికారులను పేరు పేరునా రాష్ట్రపతికి సిఎం కెసిఆర్ పరిచయం చేశారు. త్రివిధ దళాధిపతులు ఆమెకు గౌరవవందనం చేశాయి. ఇంకా ఈ కార్యక్రమంలో సిఎం కెసిఆర్‌తో పాటు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి,మంత్రులు కెటి రామారావు,టి.హరీశ్‌రావు, మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్, వేముల ప్రశాంత్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, జి.జగదీశ్‌రెడ్డి, ఎస్.నిరంజన్‌రెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి, వి.శ్రీనివాస్‌గౌడ్, కొప్పుల ఈశ్వర్, సిహెచ్ మల్లారెడ్డి,ఎర్రబెల్లి దయాకర్‌రావు,సత్యవతి రాథోడ్,గంగుల కమలాకర్,పువ్వాడ అజయ్‌కుమార్, రాజ్యసభలో బిఆర్‌ఎస్‌పక్ష నేత కె.కేశవరావు,లోక్‌సభలో బిఆర్‌ఎస్ పక్ష నేత నామా నాగేశ్వర్‌రావు, ఎంపీలు,ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు, మేయర్ గద్వాల విజయలక్ష్మి, సిఎస్ సోమేశ్‌కుమార్,డిజిపి మహేందర్‌రెడ్డి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, జెడ్పీ చైర్మన్లు,పలు శాఖల ఉన్నతాధికారులు కూడా పాల్గొని,రాష్ట్రపతి ముర్ముకు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రముఖులందరూ రాష్ట్రపతికి ఘనంగా స్వాగతం పలకడంతో హాకింపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో సందడి నెలకొంది. ముందుగా ఉదయం 10 గంటల 40 నిమిషాలకు భారత వాయుసేన ప్రత్యేక విమానంలో శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, మంత్రి సత్యవతి రాథోడ్ రాష్ట్రపతి ఘన స్వాగతం పలికారు. రాష్ట్రపతి అక్కడి నుంచి నేరుగా హెలికాప్టర్‌లో శ్రీశైలం వెళ్లారు. ఆమె వెంట కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో పాటు, గవర్నర్ తమిళిసై ఉన్నారు. సాయంత్రం 5 గంటల సమయంలో రాష్ట్రపతి తిరిగి హాకింపేట వైమానిక స్థావరానికి చేరుకున్నారు. ముర్ము వెంట గవర్నర్ తమిళిసై సౌందర రాజన్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కూడా ఉన్నారు. హాకింపేట విమానాశ్రయంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున రిసెప్షన్ ఏర్పాటు చేశారు. అనంతరం రాష్ట్రపతి యుద్ధ వీరుల స్మారక వద్ద అమరులకు అంజలి ఘటించిన అనంతరం బొల్లారంలోని తన నిలయానికి బయలుదేరి వెళ్లారు. ఈనెల 30 వరకు రాష్ట్రపతి బొల్లారంలోనే విడిది చేస్తారు. ఈ సమయంలో భద్రాచలం,రామప్ప,యాదాద్రి ఆలయాలను సందర్శిస్తారు. హైదరాబాద్‌లో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ పర్యటనల కోసం రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన ఏర్పాట్లను ఇప్పటికే చేసింది. రహదారుల మరమ్మతులు,బారికేడింగ్, తదితర పనులను పూర్తి చేసింది. విద్యుత్,వైద్య బృందాలు నిత్యం అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేశారు. పోలీస్ శాఖ పటిష్ఠ భద్రతా ఏర్పాట్లను చేసింది. 1500 మంది పోలీసులను భద్రత కోసం వినియోగిస్తున్నారు. సీసీ కెమెరాల సహాయంతో ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించనున్నారు.

# సిట్ కాదు.. సిబిఐ

≫ చంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్ అనే వ్యక్తులు ఈ ఫాం హౌస్‌కు రాగా రోహిత్ రెడ్డి వారితో ఒకవైపు మంతనాలు సాగిస్తున్నారే మరోవైపు దీనిపై పోలీసులకు సమాచారం అందించడం విదితమే. దీంతో సైబరాబాద్ పోలీసులు పక్కాగా వ్యవహరించి ఫాం హౌస్‌పై దాడిచేసి రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌ ను అరెస్టు చేశారు. ఈ కేసులో రోహిత్ రెడ్డి ఫిర్యాదు మేరకు మొయినాబాద్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా రామచంద్ర భారతి, సింహయా జులు, నందకుమార్‌లు రోహిత్ రెడ్డితో మాట్లాడిన ఆడియో, వీడియో టేపులు, ఇదే సమయంలో ముగ్గురు నిందితులు మరికొందరితో సెల్‌ఫోన్‌లో సాగించిన మంతనా ల వివరాలను పోలీసులు జప్తు చేశారు. రాష్ట్రంలో అధికార పార్టీ ఎంఎల్‌ఎలను కొనేందుకు వంద కోట్ల రూపాయలు అంతకన్నా ఎక్కువ చెల్లించేందుకు తాము సిద్ధంగా వున్నామని రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లు చెప్పిన విషయాలు వెలుగు చూడడం సంచలనం రేపింది. దీని తరువాత మరుసటి రోజున రామచం ద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లను సైబరాబాద్ పోలీసులు ఎసిబి కోర్టులో హాజరు పరచగా వారిని రిమాండుకు తరలించేందుకు న్యాయమూర్తి నిరాకరించారు. దీంతో సైబరాబాద్ పోలీసులు హైకోర్టును ఆశ్రయించి ముగ్గురిని రిమాండుకు తరలించారు. దీని తరువాత ఈ కేసు విచారణకు సర్కారు సిట్‌ను ఏర్పాటు చేసింది. సిట్‌కు అధిపతిగా సిటీ కొత్వాల్ ఆనంద్‌ను నియమించి ఆయనకు డిప్యూటీలుగా నల్లగొండ ఎస్‌పి రెమా రాజేశ్వరి, సైబరాబాద్ క్రైం డిసిపి కల్మేశ్వర్ సింగ్వాన్, శంషాబాద్ డిసిపి జగదీశ్వర్ రెడ్డి, నారాయణపేట్ ఎస్‌పి వెంకటేశ్వర్లు సహ ఇంకొందరిని నియమించింది. సిట్ ఏర్పాటయిన తరువాత ఈ కేసు విచారణ వేగం పుంజుకుంది. కేసు విచారణలో భాగంగా న్యాయవాదులు శ్రీనివాస్, ప్రతాప్ గౌడ్, ఇదే కేసులో అరెస్టయిన నందకుమార్ సతీమణి చిత్రలేఖ, ఎవిఎస్. సంస్థ అధినేత ఒకరికి నోటీసులు ఇచ్చి విచారించింది. ఇదే సమయంలో బిజెపి సీనియర్ నేత బిఎల్ సంతోష్, కేరళకు చెందిన వైద్యుడు జగ్గుస్వామి, తుషార్, ఆతని సోదరుడు మణిపాల్‌లకు నోటీసులు ఇచ్చి విచారణకు రావాల ని కోరగా వీరంతా హైకోర్టును ఆశ్రయించి స్టే పొందారు. దీంతో పాటు కేరళకు చెందిన మరికొందరికి సిట్ తాఖీదులు ఇవ్వగా వారు అక్కడి హైకోర్టును ఆశ్రయించారు. ఇదే సమయంలో ఈ కేసు విచారణలో భాగంగా సిట్ సభ్యులు దేశ వ్యాప్తంగా పలు ప్రాంతాలలో ఆనుమానితుల కోసం, ఆధారాల కోసం గాలింపు నిర్వహించారు. ఇదే సమయంలో రామచంద్ర భారతి, నందకుమార్‌లపై చీటింగ్ కేసులు నమోదయ్యాయి. నెల రోజుల తరువాత రామచంద్ర భారతి, సింహ యాజులు, నందకుమార్‌లను జైలునుంచి విడుదలకాగా ఇందులో రామచంద్ర భారతి, నందకుమార్‌లను చీటింగ్ కేసుల్లో మళ్లీ అరెస్టు చేసి జైలుకు తరలించారు. మొత్తం మీద సిట్ విచారణ ఇలా కొనసాగుతుండగానే ఈ కేసులో అరెస్టయి జైల్లో వున్న రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్ లు హైకోర్టులో వేరు వేరుగా పిటిషన్లు దాఖలు చేసి సిట్ విచారణపై తమకు నమ్మకం లేదని, సిబిఐ లేదా మరేదైనా స్వతంత్ర సంస్థ చేత విచారణకు ఆదేశించాలని వేడుకున్నారు. ఇదే సమయంలో బిజెపి సహ మరికొందరు న్యాయవాదులు ఇదే తరహాలో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ కేసులో సిట్ తరపున సుప్రీం కోర్టుకు చెందిన సీనియర్ న్యాయవాది దుశ్యంత్ దవే, పిటిషనర్ల తరపున సుప్రీం కోర్టుకు చెందిన మరో సీనియర్ న్యాయవాది మహేష్ జెట్మాలని, బిజెపి తరపున మరో న్యాయవాది వాదించారు. ఈ వాదనలు హైకో ర్టులో 45 రోజులకు పైగా సాగాయి. ఈ కేసు విచారణ సిబిఐ చేత అవసరం లేదని సిట్ తరపున వాదించిన దుశ్యంత్ దవే కోరడం తో పాటు నిందితులుగా వున్న ముగ్గురు వ్యక్తులు సాగించిన సంభాషణల టేపులను హైకోర్టుకు అందించారు.

ఇదే సమయంలో సిట్ విచారణ ఏకపక్షంగా వుందని, కేసు విచారణ అంతా మీడియాకు లీక్ అవుతుందని పిటిషనర్ల తరపు న్యాయవాది మహేష్ జెట్మాల ని వాదించారు. ఈ కేసుకు సంబంధించి సిఎం కెసిఆర్ స్వయంగా మీడి యా సమావేశం నిర్వహించి ఫోటోలు, వీడియోలు చూపడం అంతా తమాషాగా వుందని ఆయన వాదించారు. ఈ కేసు విచారణను సర్కారు ఏకపక్షంగా సాగిస్తోందని, పారదర్శకంగా సాగడం లేద ని జెట్మాలని హైకోర్టుకు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న తరువాత ఫాం హౌస్ కుట్ర కేసుపై హైకోర్టు తన తీర్పును వెలువరిస్తూ ఈ కేసు విచారణను సిబిఐకి అప్పగిస్తూ ఆదేశించింది. ఇదే సమయంలో ఈ కేసు విచారణకు సర్కారు ఏర్పాటు చేసిన సిట్‌ను కూడా రద్దు చేసింది. ఈ కేసులో బిజెపి నే తలు దాఖలు చేసిన పిటిషన్ సాంకేతికంగా లేదని తిరస్కరించగా పిటిషనర్ల వాదనలను పరిగణలోకి తీసుకుంది. వారి వాదనలతో ఏకీభవించిన హైకోర్టు ఫాం హౌస్ కుట్ర కేసు విచారణ ఏకపక్షంగా సాగుతోందని, పారదర్శకంగా సాగడం లేదని అభిప్రాయపడింది. ఈ కేసు రాజకీయ కోణంతో నమోదయ్యిందన్న పిటిషనర్ల వాదనలను హైకోర్టు పరిగణలోకి తీసుకుంది.

కేసు విచారణ సమయంలో మీడియాకు లీకులు రావడం సిట్ వైఫల్యమేనని హైకోర్టు పేర్కొంది. ఈ విషయంలో సిట్‌అధికారులు సవ్యంగా వ్యవహరించ లేదో యాలని హైకోర్టు తప్పుపట్టింది. సిట్ తరపున జరిగిన వాదనలను హైకోర్టు తిరస్కరించి ఈ కేసు విచారణను సిబిఐకి అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ విచారణ వెంటనే సిట్ నుంచి సిబిఐ చేబట్టాలని హైకోర్టు ఆదేశించింది. దీంతో పాటు ఈ కేసుకు సంబంధించిన సిట్ అధికారులు ఇప్పటి వరకు సాగించిన విచారణ తాలూకు వివరాలు, వాంగ్మూలాలు, అన్ని రకాల సమాచారాన్ని వెంటనే సిబిఐకి అప్పగించాలని హైకోర్టు పేర్కొంది.

**హైకోర్టు డివిజన్ బెంచ్‌లో రిట్ అప్పీల్‌కు వెళ్లనున్న సిట్**

ఇదిలావుండగా ఫాం హౌస్ కుట్ర కేసుకు సంబంధించి సిట్ విచారణను హైకోర్టు కొట్టి వేయడంతో పాటు ఈ కేసు విచారణను సిబిఐకి అప్పగిస్తూ హైకోర్టు ఇచ్చిన ఆ దేశాలపై సిట్ అధికారులు డివిజన్ బెంచ్‌లో రిట్ అప్పీల్‌కు వెళ్లాలని నిర్ణయించారు. హైకోర్టు తీర్పుకు సంబంధించిన కాపీ అందగానే దీనిపై డివిజన్ బెంచ్‌లో రిట్ అప్పీల్‌కు వెళ్లాలని వారు నిర్ణయించారు. హైకోర్టు తీర్పుపై సిట్ అధికారులతో పాటు పోలీసు ఉన్నతాధికారులు సోమవారం సాయంత్రం అత్యవసరంగా సమావేశమై ఈ విషయమై సమాలోచనలు సాగించారు. దీనిపై సిఎం కెసిఆర్‌కు కూడా వారు పూర్తి సమాచారం అందించారని తెలిసింది. డివిజన్ బెంచ్‌లో రిట్ అప్పీల్‌కు వెళ్లే విష యాన్ని కూడా వారు సిఎంకు వివరించారని తెలిసింది. సిఎం ఆదేశాల మేరకు వారు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కాగా ఇదే విషయమై అడ్వకేట్ జనరల్ మీడియాతో మాట్లాడుతూ హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును తాము డివిజన్ బెంచ్‌లో సవాల్ చేస్తామని, ఇందుకు న్యాయమూర్తి కూడా అంగీకరించారని వెల్లడించారు. మరోవైపు ఈ కేసులో డివిజన్ బెంచ్ తీర్పు తరువాతే సిబిఐ విచారణ మొదలయ్యే అవకాశాలున్నాయి.

**రాష్ట్రంలో సిబిఐ రాకకు నిషేధం వున్నా హైకోర్టు ఆదేశంతో కేసుల విచారణ చేయవచ్చు..సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ**

మరోవైపు ఫాం హౌస్ కుట్ర కేసు విచారణపై హైకోర్టు వెల్లడించిన తీర్పు రాష్ట్రంలో సంచలనం రేపింది.
రాష్ట్రంలో సిబిఐ రాకపై సర్కారు నిషేధం విధించడం తెలి సిందే. ఈ నేపథ్యంలో సిబిఐ విచారణ ఎలా సాగుతుందనే దానిపై సిబిఐ మాజీ జెడి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల ప్రకారం సిబిఐ ఏ కేసునైనా వి చారణ చేబట్టేందుకు వీలుంటుందని తెలిపారు. హైకోర్టు ఆదేశాలను అందరు గౌరవించవలసిందేనని ఆయన తెలిపారు.

## వారం - వర్జ్యం

27-12-2022 మంగళవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
పుష్య మాసం, శుక్ల పక్షం, కార్తి మూల
చవితి ఉ.07-01; త.పంచమి తె.04-49
ధనిష్ఠ రా.08-19
వర్జ్యం రా.తె.03-05 ల 04-45
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ప్రారంభించిన పనులు వాయిదా. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**వృషభం:** విద్యార్థులకు శుభ యోగం. ఆరోగ్య, ఆహార సలహాలు పాటించండి.

**మిథునం:** వృధా ఖర్చులను నియంత్రిస్తారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కర్కాటకం:** ఉత్సాహంగా గడుస్తుంది. శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు.

**సింహం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. చిరు వ్యాపారులకు సామాన్యం.

**కన్య:** తీర్థ యాత్రలు చేయాలన్న ఆలోచన ఫలిస్తుంది. క్రయ-విక్రయాలు సామాన్యం.

**తుల:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. దేవాలయాలు సందర్శిస్తారు.

**వృశ్చికం:** క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. ఉద్యోగులకు స్థాన చలనం.

**ధనుస్సు:** శుభ వార్తలు వింటారు. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

**మకరం:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. నూతన వ్యక్తులతో పరిచయం.

**కుంభం:** వివాదాలకు దూరంగా ఉంటే మంచిది. ఉద్యోగులకు పనివత్తిడి అధికం.

**మీనం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ముఖ్యమైన నిర్ణయాలు అమలు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:26/12/22

DAY - SINGAM SERIES Dr No:167
1st Prize Rs.100000/- 534884
2nd Prize Rs.7000/- 04769
3rd Prize Rs.3500/-
24597 41644 46345 49493 63714
69665 70477 71191 91945 92163
4th Prize Rs.200/-
0610 0878 1493 2448 3248 3249 4349
4989 5210 7989
5th Prize Rs.100/-
0171 0179 0993 2265 3832 4162 4821
7045 8682 8817
6th Prize Rs.50/-
0494 2125 3432 5150 6247 8303 9136
0512 2137 3545 5151 6265 8338 9384
0530 2435 3654 5174 6403 8370 9391
0683 2508 3846 5410 6566 8379 9435
0909 2685 4081 5510 6660 8460 9574
1271 2786 4185 5729 6765 8478 9615
1359 2805 4260 5744 6957 8568 9628
1453 2916 4370 5817 7100 8616 9662
1678 2926 4712 5834 7154 8621 9727
1852 2934 4756 5855 7187 8623 9868
1893 2995 4822 5977 7438 8631
2065 3091 4976 5988 7707 8870
2068 3099 5057 6061 7743 8909
2099 3267 5065 6078 7892 9013
2114 3380 5127 6091 8277 9061

DAY - KUIL SERIES Dr No:167
1st Prize Rs.100000/- 968926
2nd Prize Rs.7000/- 23124
3rd Prize Rs.3500/-
15763 22675 44514 57472 71380
79147 81163 92528 95316 95545
4th Prize Rs.200/-
2566 2739 3088 3116 3984 4109 6350
7426 7528 8876
5th Prize Rs.100/-
0369 2880 3697 4294 7621 7627 9343
9575 9696 9895
6th Prize Rs.50/-
0017 1156 2671 3909 5487 7591 9376
0039 1182 2696 3948 5620 7601 9378
0068 1320 2727 4079 5705 7874 9383
0090 1340 2996 4081 6192 7918 9453
0149 1614 3002 4148 6260 7937 9492
0281 1707 3065 4207 6344 8195 9603
0325 1726 3123 4502 6478 8315 9652
0450 1845 3387 4820 6533 8595 9691
0497 2045 3397 4870 6558 9002 9732
0599 2066 3428 4936 6569 9056 9790
0774 2148 3560 4952 6997 9066
0849 2187 3572 5019 7179 9185
1082 2516 3618 5224 7346 9246
1090 2523 3658 5400 7399 9248
1102 2599 3843 5436 7547 9302

### ROSA DEER ROYAL MONDAY
DrawDate on:26/12/22

DAY - ROSA SERIES Dr No:167
1st Prize Rs.100000/- 142765
2nd Prize Rs.7000/- 13325
3rd Prize Rs.3500/-
04096 16679 44690 46548 59076
59958 64148 82468 86302 86594
4th Prize Rs.200/-
1324 1798 2415 3192 3634 4422 5095
6745 7034 9824
5th Prize Rs.100/-
0486 1150 2069 4917 5657 6566 8410
9460 9701 9726
6th Prize Rs.50/-
0118 1963 2747 4484 5936 7294 8908
0148 1992 2750 4533 6026 7296 9191
0273 2045 2893 4539 6059 7328 9234
0301 2134 2957 4698 6240 7491 9587
0977 2173 3020 4746 6440 7578 9684
1195 2175 3164 4881 6480 8028 9695
1212 2207 3222 5375 6590 8065 9840
1293 2289 3228 5393 6678 8273 9909
1313 2333 3417 5575 6784 8315 9919
1332 2456 3670 5637 6812 8405 9920
1494 2470 3674 5661 6855 8564
1500 2492 3788 5679 6941 8735
1705 2526 3946 5721 7110 8817
1735 2590 4359 5747 7251 8835
1867 2724 4447 5928 7293 8844

DAY - DEER SERIES Dr No:167
1st Prize Rs.100000/- 693472
2nd Prize Rs.7000/- 87571
3rd Prize Rs.3500/-
09065 21301 48478 48993 50739
67592 68407 78245 81452 88148
4th Prize Rs.200/-
0076 1371 3792 3958 4180 4321 4774
4792 5737 6177
5th Prize Rs.100/-
0150 0979 1579 1847 2045 3241 3436
4139 7904 8437
6th Prize Rs.50/-
0013 1747 3072 4772 6420 8124 9033
0047 1793 3227 5012 6594 8130 9063
0113 1854 3331 5190 6701 8210 9069
0116 1897 3366 5266 6891 8285 9283
0500 1985 3539 5373 7038 8346 9450
0694 2001 3624 5634 7174 8364 9684
0714 2060 3660 5683 7183 8393 9776
0779 2095 3712 5702 7336 8427 9891
0781 2097 3929 5913 7705 8510 9967
1138 2108 3947 6005 7725 8632 9989
1247 2301 3957 6024 7824 8687
1306 2319 4086 6237 7826 8689
1589 2577 4090 6259 7882 8887
1651 2881 4292 6351 7935 8943
1693 2939 4697 6387 8012 9015

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:26/12/22

DAY - THANGAM SERIES Dr No:167
1st Prize Rs.100000/- 381738
2nd Prize Rs.7000/- 55388
3rd Prize Rs.3500/-
05728 22703 35206 35450 53265
53626 65004 75785 83459 86058
4th Prize Rs.200/-
0193 0786 2512 3281 3682 6248 6766
8824 8898 9023
5th Prize Rs.100/-
1037 2112 2424 2802 3786 4780 4996
5996 8820 8884
6th Prize Rs.50/-
0145 1689 2629 4274 4993 7064 8364
0221 1747 2673 4295 5023 7219 8431
0278 1748 2778 4368 5265 7256 8434
0605 1785 2933 4425 5317 7546 8529
0635 1841 3107 4455 5820 7622 8675
0836 1939 3301 4473 5866 7702 8712
0843 2202 3305 4502 5960 7800 8823
0886 2284 3336 4631 6035 7932 8913
0931 2315 3574 4654 6237 8190 9062
1032 2320 3783 4734 6553 8219 9260
1069 2351 3891 4735 6567 8238
1116 2516 3947 4835 6652 8295
1163 2529 3975 4847 6771 8301
1223 2555 4184 4859 6803 8328
1566 2613 4196 4907 6953 8346

DAY - VAIRAM SERIES Dr No:26
1st Prize Rs.50000/- 895147
2nd Prize Rs.7000/- 64264
3rd Prize Rs.3500/-
39970 42441 50287 56456 60097
72045 73221 74198 87032 93171
4th Prize Rs.200/-
1124 1712 2469 3079 5091 5901 6090
6748 7439 9264
5th Prize Rs.100/-
1557 1633 2347 2430 3338 4808 5591
5880 6563 8080
6th Prize Rs.50/-
0126 2249 3302 4435 6069 6897 8991
0369 2291 3339 4553 6098 6954 9166
0438 2315 3383 4619 6166 7202 9238
0461 2360 3453 4695 6270 7406 9388
0502 2577 3493 4836 6363 7561 9424
0548 2748 3542 4858 6381 7576 9684
0804 2852 3575 5211 6571 7837 9801
1380 2958 3615 5262 6623 7928 9830
1382 2980 3896 5351 6626 7961 9851
1390 3030 3926 5562 6668 8103 9945
1796 3034 4039 5632 6705 8188
1851 3106 4050 5675 6820 8401
2010 3112 4097 5723 6821 8650
2027 3185 4247 5774 6825 8701
2159 3280 4255 5864 6829 8843

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:26/12/22

DAY - NALLANERAM SERIES Dr No:167
1st Prize Rs.50000/- 432236
2nd Prize Rs.7000/- 22309
3rd Prize Rs.3500/-
02176 04471 17995 20685 25332
61384 63455 68418 73420 99455
4th Prize Rs.200/-
0591 1188 2228 3063 3791 4887 7677
8510 9438 9993
5th Prize Rs.100/-
1031 1417 1539 4614 5450 5755 6636
7537 8130 9646
6th Prize Rs.50/-
0037 0965 2652 4430 5976 7181 8778
0097 1118 2995 4526 6282 7268 8813
0182 1129 3148 4631 6380 7390 8844
0239 1334 3272 4676 6443 7465 8927
0292 1360 3335 4847 6486 7679 9002
0313 1775 3477 4968 6525 7728 9241
0315 1818 3637 5115 6584 7774 9247
0409 1826 3705 5232 6614 7961 9427
0410 1995 3757 5342 6813 7989 9655
0570 2001 3872 5344 6830 8044 9966
0665 2054 4029 5392 6858 8099
0679 2098 4139 5569 6969 8206
0689 2110 4266 5622 6983 8393
0771 2213 4279 5740 7018 8569
0882 2623 4337 5871 7083 8609

DAY - MANI SERIES Dr No:26
1st Prize Rs.50000/- 687507
2nd Prize Rs.7000/- 82099
3rd Prize Rs.3500/-
00615 03348 14468 16659 34127
50410 51792 57409 57928 72094
4th Prize Rs.200/-
1193 1347 2258 2656 3335 5577 7226
7629 8423 8841
5th Prize Rs.100/-
0751 3172 4822 5248 7472 8106 8865
9062 9738 9802
6th Prize Rs.50/-
0035 1539 3218 4653 6357 7773 9228
0328 1693 3352 4658 6391 7837 9306
0381 1763 3438 4884 6480 8105 9333
0602 1932 3484 4926 6519 8111 9368
0662 1999 3543 4971 6538 8133 9465
0781 2122 3567 5197 6559 8147 9593
0849 2205 3578 5333 6707 8267 9636
0923 2213 3625 5611 6801 8326 9688
0941 2359 3749 5795 6835 8332 9763
0975 2543 3818 5837 6896 8417 9937
1058 2684 4051 5902 6911 8479
1104 2711 4061 5977 7366 8518
1132 2738 4176 6121 7462 8790
1479 2857 4266 6222 7572 8959
1499 2956 4523 6322 7659 9053

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:26/12/22

DAY - KUMARAN SERIES Dr No:167
1st Prize Rs.50000/- 823172
2nd Prize Rs.7000/- 36331
3rd Prize Rs.3500/-
00138 22470 38571 66048 68705
71860 83770 89987 94666 98350
4th Prize Rs.200/-
1971 2257 2747 6156 6240 6521 8144
8727 9523 9705
5th Prize Rs.100/-
0033 0197 0454 0777 1689 2988 3644
4032 7299 9923
6th Prize Rs.50/-
0023 1344 2586 4880 6247 7737 8997
0068 1386 2756 5031 6356 7742 9129
0128 1400 2933 5084 6360 7773 9213
0156 1477 3359 5245 6406 7800 9556
0196 1574 3415 5280 6470 8124 9598
0217 1722 3463 5299 6680 8149 9660
0271 1735 3682 5319 6914 8342 9667
0345 1877 3699 5409 7288 8344 9703
0387 1933 3747 5537 7464 8439 9752
0416 2003 3809 5566 7478 8525 9929
0490 2011 3811 5627 7528 8527
0529 2032 4172 5834 7557 8614
0756 2315 4405 6072 7623 8780
0895 2351 4551 6157 7630 8872
1080 2422 4682 6180 7701 8890

DAY - VISHNU SERIES Dr No:167
1st Prize Rs.50000/- 536263
2nd Prize Rs.7000/- 53734
3rd Prize Rs.3500/-
07491 17633 27250 53949 69338
69648 86295 94179 97866 99375
4th Prize Rs.200/-
0151 0689 1407 1850 3787 4620 4654
5167 5707 5889
5th Prize Rs.100/-
0068 0290 0855 2254 3136 3740 3840
4822 5032 8491
6th Prize Rs.50/-
0004 1405 2450 3590 5237 7045 9044
0240 1415 2474 3786 5428 7065 9232
0424 1555 2508 3967 5544 7281 9403
0434 1603 2623 4131 5629 7348 9410
0472 1742 2698 4222 5665 7439 9501
0618 1803 2739 4245 5680 7527 9619
0634 1845 2866 4253 5696 7652 9720
0717 1856 3086 4486 6101 7762 9908
0723 1861 3227 4562 6141 7797 9919
0851 2025 3261 4728 6190 8173 9993
0894 2035 3337 4753 6479 8216
0934 2052 3405 4815 6517 8486
1010 2083 3444 5014 6561 8573
1112 2108 3482 5080 6884 8586
1152 2368 3569 5142 6915 8882

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:26/12/22

DAY - SWARNALAXMI SERIES Dr No:167
1st Prize Rs.50000/- 564130
2nd Prize Rs.7000/- 75439
3rd Prize Rs.3500/-
18225 29417 31555 42600 53712
64826 75115 86200 86957 97443
4th Prize Rs.200/-
0012 0774 3961 4144 5224 7149 8248
8577 9256 9554
5th Prize Rs.100/-
2334 3616 3877 4786 5194 5423 5437
6937 8484 8755
6th Prize Rs.50/-
0010 1657 3014 4157 5273 7015 8510
0024 1833 3217 4240 5639 7281 8542
0144 1880 3260 4282 5800 7295 8567
0245 1910 3290 4410 5937 7397 8638
0546 2082 3305 4481 6024 7419 8983
0595 2238 3386 4528 6107 7464 9180
0712 2253 3396 4618 6152 7520 9425
0731 2372 3509 4645 6311 7578 9573
1133 2441 3735 4714 6417 7648 9660
1188 2462 3778 4848 6422 7903 9883
1373 2657 3838 4893 6563 7980
1385 2739 3962 4934 6570 8024
1406 2808 3972 5001 6620 8136
1418 2891 4039 5028 6717 8416
1513 2946 4065 5238 7006 8493

DAY - LION SERIES Dr No:26
1st Prize Rs.50000/- 417997
2nd Prize Rs.7000/- 41980
3rd Prize Rs.3500/-
17599 28855 39414 41713 52793
63981 74244 85111 85860 96555
4th Prize Rs.200/-
1407 1978 2828 3239 5692 6005 6675
7676 7977 8995
5th Prize Rs.100/-
1566 3084 3853 3896 4855 5993 6111
8363 8396 9094
6th Prize Rs.50/-
0194 1408 2503 4981 5988 7459 9089
0260 1442 2607 5204 6019 7497 9451
0512 1548 2709 5249 6034 7623 9610
0516 1644 2783 5268 6049 7700 9658
0572 1751 3134 5273 6064 7893 9718
0667 1809 3219 5274 6286 8073 9808
0777 1825 3541 5309 6321 8181 9821
0827 1884 3723 5341 6346 8185 9838
0966 1993 3751 5369 6437 8320 9886
1063 2030 3783 5504 6642 8334 9910
1098 2081 3803 5673 6677 8373
1183 2082 4664 5787 6830 8442
1184 2286 4729 5842 6842 8569
1197 2357 4799 5875 7191 8592
1330 2487 4871 5942 7287 8934

# హెటిరో నుంచి కరోనా మాత్రలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** హైదరాబాద్‌కేంద్రంగా ఉన్న మందుల ఉత్పత్తిసంస్థ హెటిరోకు చెందిన కొవిడ్19 చికిత్సలో వినియోగించే మాత్రలు నిర్మత్రెల్‌వీర్‌కు ప్రపంచ ఆరోగ్యసంస్థ ఔషధ ముందస్తు ధృవీకరణ పొందింది. ఇందుకు సంబంధించి హెటిరోసంస్థ ప్రకటన విడుదలచేసింది. ఫైజర్‌కంపెనీ ఉత్పత్తిచేసిన కొవిడ్ నోటిమాత్ర పాక్స్‌లోవిడ్‌కు ముందు ప్రపంచ ఆరోగ్యసంస్థ ధృవీకరణ ఇచ్చిందని, కొవిడ్‌పరంగా హైరిస్క్ ఉన్న రోగుల్లోకూడా మంచి ఫలితాలు వచ్చినట్లు వెల్లడించింది. ప్రస్తుతం హెటిరోకంపెనీ ఉత్పత్తిచేసిన ' నిర్మత్రెల్‌వీర్' ఫైజర్‌కంపెనీ పాక్స్‌లోవిడ్‌కు జనరిక్ వెర్షన్ అని వెల్లడించింది. నిర్మత్రెల్‌వీర్, రిటోనావీర్‌లను స్వల్పన, ఒకమోస్తరు కొవిడ్ క్షణాలున్న రోగులకు వినియోగించవచ్చని ఆసుపత్రుల్లో చేరిన రోగులకుసైతం వీటిని వాడవచ్చనిసూచించింది. రోగనిరోధకశక్తి తగ్గిన రోగులు, వ్యాక్సినేషన్ చేయని రోగులకుసైతం వినియోగించవచ్చని వెల్లడించింది. హెట్రో ఇందుకు సంబంధించి కాంబోపాక్‌ను విడుదలచేసింది. నిర్మాకామ్ పేరిట నిర్మత్రెల్‌వీర్ 150ఎంజి రెండు మాత్రలు, రిటోనావీర్ 100 ఎంజి ఒక మాత్రతో కూడిన కాంబో విడుదలచేసింది. కేవలం వైద్యుల సిఫారసుపైమాత్రమే వీటిని విక్రయిస్తారు. రోగికి లక్షణాలు బయటపడిన ఐదురోజుల తర్వాతనుంచి వీటిని వాడవచ్చు. నిర్మాకామ్‌ను హెటిరో ఉత్పత్తి కేంద్రాలన్నింటిలోనూ తయారుచేస్తున్నట్లు వెల్లడించింది. హెటిరో సంస్థ ఇప్పటికే కేంద్ర డిసిజిఐనుంచి నిర్మాకామ్ ఉత్పత్తి, విక్రయాలకు అత్యవసర వినియోగానికి ధృవీకరణ ఆమోదం పొందింది. ప్రపంచ ఆరోగ్యసంస్థకూడా ఇప్పటికే నిర్మత్రెల్‌వీర్, రిటోనావీర్‌లను ఒకమోస్తరు లక్షణాలతో బాధపడుతున్న రోగులకు ఇవ్వవచ్చని అనుమతించింది. హైరిస్క్‌తో ఆసుపత్రుల్లోచేరినవారికి వయోవృద్ధులకు సైతం ఇవ్వవచ్చనిసూచించింది.

# జైల్లో నందు విచారణ

≫ విచారించిన తరువాత నందకుమార్‌ను విచారించేందుకు నిర్ణయించిన ఈడీ ఇం దుకుగానూ నాంపల్లి కోర్టు నుంచి అనుమతి తీసుకుంది. కోర్టు అనుమతి తరువాత సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వ రకు ఈడీ అధికారుల బృందం చంచల్‌గూడ జైలుకు వెళ్లి నందకుమార్‌ను అనేక అంశాలపై ప్రశ్నించింది. మధ్యలో సుమారు గంట పాటు భోజన విరామం ఇచ్చినట్లు తెలిసింది. రోహిత్ రెడ్డితో పాటు ఆయన సోదరుడితో నందకుమార్‌కు వా్యపార లావాదేవీలు వున్నాయని లభించిన ఆధారాలతోనే ఈడీ విచారణ చేసిందని తెలిసింది. ఇదే కోణంలోనే ఈడీ అధికారులు నందకుమార్‌ను విచారించారని తెలిసింది. దీంతో పాటు నందకుమార్‌పై వున్న చీటింగ్ కేసులు, ఫాం హౌస్ కుట్ర కేసుకు సంంధించి న వివరాలను కూడా ఈడీ సేకరించినట్లు తెలిసింది. ఇదే సమయంలో నందకుమార్ వ్యక్తిగత వివరాలను కూడా ఈడీ తెలుసుకుందని తెలి సింది. జైలర్ గదిలో ఈ వి చారణ సాగిందని సమాచారం. కాగా నందకుమార్‌ను మంగళవారం కూడా ఈడీ అధికారులు విచారించనున్నారు.

# కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు అస్వస్థత

**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అస్వస్థతకు గురయ్యారు. సోమవారం ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో ఆమె చేరారు. అయితే ఆమె ఆరోగ్యం బాగానే ఉందని, ఆందోళన చెందాల్సిందేమీ లేదని అధికారిక వర్గాలు తెలిపాయి. ఛాతీలో ఇబ్బందిగా అనిపించడం, డీహైడ్రేషన్ కారణంగానే నిర్మలా సీతారామన్ ఆసుపత్రిలో చేరారని అధికారులు పేర్కొన్నారు. వైద్యులు ఆమెకు మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. ఆమె పరిస్థితి నిలకడగానే ఉందని స్పష్టం చేశారు. నిర్మలాసీతారామన్ మాజీ ప్రధాని, బిజెపి దిగ్గజనేత వాజ్‌పేయి జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. కానీ ఆ మరునాడే ఆమె అనారోగ్యానికి గురైనారు.

ఫాం హౌస్ కుట్ర కేసు..

# హైకోర్టు తీర్పుపై సర్కారు అప్రమత్తం

**హైదరాబాద్, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫాం హౌస్ కుట్ర కేసుపై హైకోర్టు సోమవారం వెలువరించిన సంచలన తీర్పుపై సర్కారు అప్ర మత్తమయ్యింది. ఈ కేసు విచారణను సిట్ నుంచి తప్పించి హైకోర్టుకు అప్పగిస్తూ హైకోర్టు ఆదేశించడం తెలిసిందే. కాగా ఈ తీర్పు వెంటనే అమలు చేయకుండా ఆపాలని రాష్ట్ర సర్కారు హైకోర్టును కోరింది. ఈ కేసుకు సంబంధించిన ఫైనల్ కాపీ వచ్చేవరకు ఆపాలని సర్కారు కోరగా ఇందుకు సమ్మతించిన హైకోర్టు అంగీకరించి జడ్జి మెంట్‌ను సస్పెన్షన్‌లో వుంచుతూ ప్రకటించింది.

## ఇడి విచారణపై హైకోర్టులో రోహిత్ రెడ్డి పిటిషన్

**హైదరాబాద్, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** మనీలాండరింగ్ చట్టం కింద తనకు నోటీసులు ఇచ్చి ఫాం హౌస్ కుట్ర కేసులో ఈడీ అధికారులు విచారించడాన్ని తాండూరు ఎంఎల్‌ఎ పైలట్ రోహిత్ రెడ్డి సోమవారం హై కోర్టులో సవాల్ చేశారు. ఫాంహౌస్ కేసుపై ఈడీ అధికారులు ఏ కారణంతో విచారిస్తున్నారనేది తెలియడం లేదని ఆయన తనపిటిషన్‌లో వెల్లడించారు. మనీలాండరింగ్ చట్టంకింద తనను విచారణకు రావాలని ఈడీ అధికారులు కోరగా తానువెళ్లానని, అయితే అక్కడ జరిగిన విచారణ మాత్రం దీనికి భిన్నంగా వుందని ఆయన తెలిపారు. ఈడీ అధికారుల విచారణ ఎంత మాత్రం సరిగ్గా లేదని, ఈ నేపథ్యంలోనే తాను హైకోర్టును ఆశ్రయించినట్లు ఆయన తెలిపారు. కాగా రోహిత్‌రెడ్డి పిటిషన్‌ను హైకోర్టు విచారణకు స్వీకరించింది. మరోవైపు రోహిత్‌రెడ్డి సోమవారం సాయంత్రం మీడియాతో మాట్లాడుతూ ఫాంహౌస్ కుట్ర కేసుపై హైకోర్టు వెలువరించిన తీర్పు కాపీ అందిన తరువాత దీనిపై ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై నిర్ణయిస్తానని తెలిపారు.



రాజ్‌భవన్‌లో గవర్నర్ నిర్వహించిన ఎట్‌హోమ్‌కు హాజరైన రాష్ట్రపతి ముర్ము, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు హరీష్, జగదీశ్‌రెడ్డి తదితరులు

# నాకు న్యాయం చేయండి

## రాష్ట్రపతికి పుల్లారెడ్డి స్వీట్స్ యజమాని కోడలు ప్రజ్ఞారెడ్డి లేఖ

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** "దయచేసి నాకు.. నా కూతురికి న్యాయం చేయండి" అని కోరుతూ పుల్లారెడ్డి స్వీట్స్ యజమాని జి.రాఘవరెడ్డి కోడలు ప్రజ్ఞారెడ్డి రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు లేఖ రాశారు. శీతాకాల విడిది కోసం రాష్ట్రానికి వచ్చిన రాష్ట్రపతి ముర్ము ఈ నెల 29న నారాయణమ్మ కాలేజీని సందర్శించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రజ్ఞారెడ్డి రాసిన లేఖ సంచలనంగా మారింది. నారాయణమ్మ కాలేజీని నిర్వహిస్తున్న జి.రాఘవరెడ్డి ఆయన భార్య భారతిరెడ్డి వారి కుమార్తె శ్రీవిద్యరెడ్డి రెండేళ్లుగా తనని, తన కూతురుని వేధిస్తున్నారని ప్రజ్ఞా రెడ్డి రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లారు. తనను, తన కూతురిని చంపేందుకు యత్నించారని.. వరకట్నం కోసం తనని హించించారని ఆవేదన చెందారు. తనను, తన 8 ఏళ్ల కూతురుని ఇంటి నుంచి బయటకు రాకుండా రాత్రికిరాత్రే గదిబయట గోడ కట్టారని ఆరోపించారు. ఇవన్నీ నేను చేస్తున్న ఆరోపణలు కాదు, మీడియాలో అందరూ చూశారని పేర్కొన్నారు. కోర్టు కూడా వారిపై ఆగ్రహం వ్యక్తంచేసి గది బయట గోడ కూల్చివేయమని ఆదేశించిందని దీంతో అధికారులు వచ్చి ఆ గోడను తొలగించారని లేఖలో పేర్కొన్నారు. అలాగే తనకు, తన కూతురు న్యాయమైన హక్కులను కాలరాస్తూ బెదిరిస్తున్నారని, అత్త భారతిరెడ్డిపై ఇప్పటికే హైదరాబాద్‌లో భూకబ్జా కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఒక మహిళగా మీరు నా బాధ అర్థం చేసుకుని న్యాయం చేస్తారని ఎదురుచూస్తున్నానని లేఖలో పేర్కొన్నారు.

నలుగురు ఎమ్మెల్యేల ఫాంహౌజ్ కేసు విచారణ

# హైకోర్టు ధర్మాసనం సిబిఐకి అప్పగించడాన్ని స్వాగతిస్తున్నాం

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్



**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** నలుగురు ఎమ్మెల్యేల ఫాంహౌజ్ కేసుల విచారణకు హైకోర్టు ధర్మాసనం సిబిఐకి అప్పగిండాన్ని స్వాగతిస్తున్నామని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఈ కేసులో వాస్తవాలన్ని బయటకు రావాలని బిజెపి కోరుకుంటుందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వాస్తవాలను దాచి పెట్టి అసత్య ప్రచారంతో బిజెపి బదనాం చేసే కుట్రకు తెరదీసిందన్నారు. ఫాంహౌజ్ కేసులో కర్త, కర్మ, క్రియ ముమ్మాటికి ముఖ్యమంత్రి కెసిఆర్, కథ, స్క్రీన్ ప్లే, డైరక్షన్‌కు ప్రగతిభవన్ అడ్డాగా మారిందన్నారు. అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరించేందుకు కెసిఆర్ ప్రభుత్వం ఆడుతున్న డ్రామాపై ప్రజల్లో చర్చ జరుగుతుందన్నారు. నేరస్తులను కాపాడటానికి సిట్ విచారణ సాగుతున్నట్లుగా కనిపిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఇప్పటి వరకు అనేక కేసులపై సిట్ విచారణ జరిపినా కనీసం కొండను తవ్వి ఎలుకనుకూడా పట్టలేకపోవడమే ఇందుకు నిదర్శనం అన్నారు. అభివృద్ధి గురించి మాట్లాడే దమ్ము, ధైర్యం ముఖ్యమంత్రికి లేదన్నారు. లిక్కర్, డ్రగ్స్, అవినీతి కేసుల్లో నిండా కూరుకుపోయిన తన కుటుంబాన్ని కాపాడుకునేందుకు ప్రజల దృష్టిని మళ్లించడానికి కెసిఆర్ అల్లి కట్టుకథ ఫాంహౌజ్ కేసు అన్నారు. ఫాంహౌజ్ కేసులో దోషులెవరో గుర్తించడానికి సిబిఐ విచారణ అవసరమని ప్రజలు కోరుతున్నారన్నారు. సిబిఐ విచారణతో వాస్తవాలన్నీ వెలుగులోకి వస్తాయని బిజెపి భావిస్తుందన్నారు.

### బిజెపి కార్యకర్తల సహనాన్ని చేతగానితనంగా భావించొద్దు: ఎంపి బండి సంజయ్

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** బిజెపి కార్యకర్త సహనాన్ని చేతగానితనంగా భావించవద్దని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ అన్నారు. సెల్ ఎన్నికల ఫలితాల్లో అధికార పార్టీ అక్రమాలపై ప్రశ్నించిన సిరిసిల్ల బిజెపి నాయకులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని ఖండించారు. ఆందోళన చేస్తున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేశ్, ఎంపిపి బండ మల్లేశం, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యారం వెంకటేష్‌తో సహా పలువురు అదుపులోకి తీసుకుని పోలీసు వాహనాల్లో తరలించడం దారుణం అన్నారు. కెసిఆర్ ప్రభుత్వ, పోలీసుల తీరును తీవ్రంగా ఖండించారు. సెస్ ఫలితాల్లో అధికార పార్టీ అక్రమాలను ప్రశ్నిస్తే లాఠీచార్జ్ చేసి అరెస్టు చేస్తారా? అన్నారు. తక్షణమే భేషతరుగా బిజెపి నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోలీసులు, ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు.

# బిఆర్ఎస్ జడ్పీటిసి దారుణహత్య

## హత్య వెనుక పలు అనుమానాలు

## 24 గంటల్లో పూర్తి వివరాలు వెల్లడిస్తాం : పోలీస్ కమిషనర్ శ్వేత

**చేర్యాల, డిసెంబరు 26, ప్రభాతవార్త:** మండలంలోని గుర్జకుంట గ్రామానికి చెందిన శెట్టె మల్లేశం (43) చేర్యాల మండలం జడ్పీటీసిని ఉదయం గుర్తుతెలియని దుండగులు దాడిచేసి హతమార్చారు. పోలీస్ కమిషనర్ ఎస్ శ్వేత, ఎసిపి సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. తన గ్రామం గుర్జకుంట నుండి జనగామ-సిద్దిపేట హైవేరోడ్డు వరకు రోజు మాదిరిగానే సోమవారం ఉదయం వాకింగ్ చేస్తున్న క్రమంలో గుర్తుతెలియని దుండగులు తనపై దాడి చేయడంతో తీవ్రగాయాలతో పడిపోగా విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు 108 ద్వారా సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తలకు తీవ్ర గాయాలు తగలడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడని తెలిపారు. ఈ కేసులో ప్రత్యేకటీంను ఏర్పాటుచేసి పరిశోధన ప్రారంభించడం జరిగిందని 24 గంటలలోపు నిందితులను పట్టుకుని హత్యకు గల కారణాలను ఛేదించి వివరాలు తెలియజేస్తామని కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.



మల్లేశం (ఫైల్)

ఇదిలా ఉండగా ఊర్లో జరపాల్సిన పెద్ద పండగపై ఇరు వర్గాల ఘర్షణే అందులో ఏడుగురి ప్రమేయం ఉందని అందుకే ఇంతటి సంఘటనకు ఒడిగట్టారని, మరికొందరు ఊర్లో భూతగాదాలు ఉన్నాయని దాంట్లో తాను జోక్యం చేసుకున్నాడని మరికొందరు ఆరోపిస్తున్నారు. పోలీసుల ముందు ఒక వ్యక్తి మాత్రం తానే స్వయంగా దాడిచేసి లొంగిపోయినట్లు విశ్వసనీయ సమాచారం.

### తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి హరీశ్‌రావు

స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి చేర్యాల మండల జడ్పీటీసి శెట్టె మల్లేశం మృతి పట్ల మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేవారు. నిత్యం ప్రజాసేవలో ఉండే మంచి నాయకుడు మల్లేశం అని ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తంచేసి, కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘటనపై పూర్తి విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని పోలీస్ కమిషనర్‌కు తెలియజేశారు. ఆదివారం తన స్నేహితులతో పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొని అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుని అనందంగా గడిపిన ఆయన సోమవారం ఉదయం మరణించాడనే వార్తతో పలువురు స్నేహితులు ఆయన మృతి పట్ల కన్నీరు మున్నీరయ్యారు.

# చిన్న కులాలకు న్యాయం చేస్తోన్న మోడీ ప్రభుత్వం

- ఎస్టీలకు రిజర్వేషన్ పెంపు పేరుతో మోసగిస్తున్న సిఎం కెసిఆర్
- పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, ఎంపి డా.లక్ష్మణ్



**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం చిన్న కులాలకు న్యాయం చేస్తున్నదని, కానీ రాష్ట్రంలో ఉన్న కెసిఆర్ ప్రభుత్వం ఎస్టీలకు రిజర్వేషన్ పెంపు విషయంలో మోసం చేస్తున్నాడని పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, ఎంపి డా.లక్ష్మణ్ మండిపడ్డారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాజ్యసభ సభ్యునిగా కొత్త అనుభూతి వచ్చిందన్నారు. ప్రతిపక్షాలు అంతరాయం పెట్టిన అర్థవంతమైన చర్చలు జరిగాయన్నారు. అసెంబ్లీతో పోలిస్తే పార్లమెంటు భేషజాలు లేకుండా అన్ని పార్టీల సభ్యులకు అవకాశం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర పథకాల పేరు మార్పు, నిధుల మళ్లింపు విష యాలు కూడా ప్రస్తావించి అవకాశం వచ్చిందన్నారు. రాజ్యసభలో తెలంగాణ, అటు ఆంధ్రా గొంతుగా మారడం అదృష్టం అన్నారు.

విద్యుత్ డిస్కం సమస్యలు అన్నారు. ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం అవ్వడం, హెచ్‌ఎంటి లాంటి భూములు అన్యాక్రాంత ప్రస్తావిం చాను. ఆవాస్ యోజన పథకాలు నిధులు మళ్లింపు అన్నారు. 15 ప్రశ్నలకు లిఖిత పూర్వకంగా సమాధానం వచ్చిందన్నారు. వాల్మీకి బోయలకు ఎస్టీ హోదా, మాదాసి కురుమ ఎస్సీ హోదా అంశాలు అన్నారు. మోడి ప్రభుత్వం మాత్రం చిన్న కులాలకు న్యాయం చేస్తుందన్నారు. ఎస్టీలకు సిఎం కెసిఆర్ మోసం చేశారన్నారు. పనికి ఆహార పథకంలో పనులు కాంట్రాక్టర్లకు ఇచ్చి నిధుల దుర్వినియోగం చేయడాన్ని పార్లమెంటు సాక్షిగా చెప్పే అవకాశం వచ్చిందన్నారు. రైతులకు అత్యంత ద్రోహం చేస్తుంది కెసిఆర్ సర్కార్ అన్నారు. తెలంగాణలో ఫసల్ భీమా తెలంగాణలో అమలుకు నోచుకోవడం లేదన్నారు. రైతులకు మేలు జరిగితే కెసిఆర్‌ని మరిచిపోతారన్నారు. ఆయుష్మాన్ భారత్‌ను అమలు చేయకపోవడంతో వేల కుటుంబాలు కరోనా సమయంలో నష్టపోయారన్నారు. బిజెపి, ప్రజల ఒత్తిడి మేరకు అమలు చేస్తున్నామని చెప్పినా సరైన గైడ్ లైన్స్ ఇవ్వలేదన్నారు. యూపిలో ఐదు సంవత్సరాలలో 50 లక్షల ఇండ్లు పూర్తయ్యాయని, డబుల్ బెడ్ రూంలు ఎంత మందికి ఇచ్చారని ప్రశ్నించారు. కేంద్రం ఎస్సీ విద్యార్థులకు రూ.250కోట్ల స్కాలర్‌షిప్ ఇస్తే మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకుండా కెసిఆర్ దళిత విద్యార్థులకు అందకుండా చేశారన్నారు. గవర్నమెంట్ హాస్టల్‌లో ఫుడ్‌పెట్టక విషపూరితం చేసింది కెసిఆర్ సర్కార్ అన్నారు. రాంజీ గోండ్ మ్యూజియం కోసం రూ.15కోట్లు 2019లో ఇస్తే ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. సైనిక స్కూల్ కోసం వరంగల్‌లో స్థలం ఇవ్వకుండా ఆపేశారన్నారు. ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు కోసం తెలంగాణ నిధులు ఇవ్వక భూసేకరణ ఆగిపోతుందన్నారు. ఉపాధి నిధులు కేంద్రం ఇస్తే ఉపాధి, కూలీ అవకాశం ఇవ్వకుండా రూ.150 కోట్లు కాంట్రాక్టర్లకు దారి మళ్లించారన్నారు. దేశంలో పేదల కోసం ఉచిత బియ్యం మరో రెండేళ్లు కేంద్రం ఇస్తుందన్నారు. రాజకీయ, కుటుంబ లబ్ది పొంది తెలంగాణ ప్రజలకు కెసిఆర్ సర్కార్ ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. రాష్ట్రం వాటా ఇవ్వకపోగా కేంద్రం మీద నెపం నెడుతున్నారన్నారు. ఐదు లక్షల కోట్ల అప్పులు ఏం చేశారని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేక అబాసు పాలైందన్నారు.

# ఐటి కారిడార్‌లో అదుపుతప్పిన టిప్పర్ బీభత్సం

## స్విగ్గీ డెలివరీ బాయ్ మృతి.. మరో ఐదుగురికి తీవ్రగాయాలు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), డిసెంబరు 26, ప్రభాతవార్త:** ఐటి కారిడార్‌లో అర్థరాత్రి అదుపు తప్పిన ఓ టిప్పర్ విధ్వంసం సృష్టించింది. విప్రో చౌరస్తా వద్ద మితిమీరిన వేగంతో వచ్చిన టిప్పర్ అదుపుతప్పి సిగ్నల్ వద్ద ఆగిఉన్న మూడు కార్లు, మూడు ద్విచక్ర వాహనాల మీదకు దూసుకు వెళ్లింది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహ నంపై ఉన్న ఓ స్విగ్గి డెలివరీ బాయ్ మృతి చెందగా, మరో ఐదుగురికి తీవ్రగాయాల య్యాయి. ఇందులో ముగ్గురి పరి స్థితి విషమంగా ఉంది. ఈ ప్రమాదంలో కార్లు, ద్విచక్రవాహనాలు నుజ్జునుజ్జ య్యాయి. గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గచ్చిబౌలి త్రిపుల్‌ఐటి వైపు నుంచి ఐటి కారిడార్ విప్రో సర్కిల్‌వైపు ఆదివారం అర్థరాత్రి ఓ టిప్పర్ (టిఎస్15యుఎ 1569) లారీ బండరాళ్ల లోడుతో దూసుకువచ్చింది. ఖాజామెట్‌లో బండరాళ్లను లోడ్ చేసుకొని వట్టినాగుపల్లి క్రషర్‌కు వెళ్లే క్రమంలో త్రిపుల్‌ఐటి చౌరస్తా నుంచి ఐఎస్‌బి మీదుగా విప్రో చౌరస్తాకు వచ్చింది. బీహార్‌కు చెందిన డ్రైవర్ షేక్ ఖాసీం (38) మూడు రోజుల క్రితం నగరానికి వచ్చి క్రషర్‌లో టిప్పర్ డ్రైవర్‌గా పనిలో చేరాడు. కాగా మైక్రోసాఫ్ట్ దాటాక పూర్తి దిగుడుగా ఉన్న రహదారిని గుర్తించకుండా మితిమీరిన వేగంతో టిప్పర్‌ను నడిపాడు. విప్రో చౌరస్తా వద్ద రహదారి దిగుడుగా ఉండడంతో టిప్పర్ నియంత్రణ కోల్పోయాడు. అక్కడ రెడ్ సిగ్నల్ పడడంతో వేచి అక్కడ వేచి ఉన్న మూడు కార్లు, మూడు ద్విచక్రవాహనాలను ఢీకొట్టాడు. అయినా టిప్పర్ అదుపులోకి రాకపోగా, ఎదురుగా క్యాసిటీ నుంచి నానక్‌రాంగూడ వైపు వెళ్తున్న మరో టిప్పర్‌ను ఢీకొట్టి ఆగి పోయింది. ఈ తీవ్ర ప్రమాదంలో టిప్పర్ కిందపడి కార్లు, ద్విచక్రవాహనాలు నుజ్జునుజ్జ య్యాయి. ఓ ద్విచక్రవాహనం మీద ఉన్న స్విగ్గి డెలివరీ బాయ్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. నాంపల్లికి చెందిన షేక్ నజీర్‌హుస్సేన్(30) 8 నెలలుగా స్విగ్గిలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి పిజ్జా డెలివరీ ఉండడంతో విప్రో జంక్షన్ వద్దకు వచ్చి రెడ్‌సిగ్నల్ పడడంతో వాహనాన్ని నిలిపి ఉంచగా, టిప్పర్ అదుపుతప్పి ఢీకొట్టడంతో మృతి చెందాడు. మరో ద్విచక్రవాహనం మీద ఉన్న ఎంజి ఐటిలో మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థి రజాక్ తీవ్రంగా గాయపడ్డాడు. వీరి పక్కనే మరో ద్విచక్రవాహనం మీదున్న యూసుఫ్‌గూడకు చెందిన సురేంద్రదాస్ కూడా తీవ్రంగా గాయపడ్డాడు.



షేక్ నజీర్‌హుస్సేన్(ఫైల్)

స్విగ్గిలో పనిచేస్తున్న సురేంద్రదాస్ స్నేహితుడిని వదిలిపెట్టేందుకు వచ్చి ప్రమాదానికి గురయ్యాడు. వీరితో టిప్పర్ డ్రైవర్ షేక్‌ఖాసీం పక్కన కూర్చున్న క్రషర్ సూపర్‌వైజర్ కలీం సైతం తీవ్రంగా గాయపడ్డాడు. కాగా, ఈ ఘటనలో కార్లు తీవ్రంగా దెబ్బతిన్నా, అందులోని వారికి గాయాలు కాలేదని పోలీసులు తెలిపారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని గాయపడిన వారిని పలు ఆసుపత్రులకు తరలించారు. నజీర్ హుస్సేన్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలిం చారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# కమాండ్ కంట్రోల్ చైర్మన్‌గా మహేందర్‌రెడ్డి!

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్ర సర్కారు ప్రతిష్టాత్మకంగా నిర్మించిన తెలంగాణ స్టేట్ పోలీసు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు చైర్మన్‌గా డిజిపి మహేందర్‌రెడ్డిని నియమించనున్నారు. మహేందర్‌రెడ్డి ఈ నెల 31వ తేదీన పదవీ విరమణ చేయనుండడం తెలిసిందే. పదవీవిరమణ తరువాత ఆయనను ఈ పోస్టులో నియమించేందుకు సర్కారు నిర్ణయించినట్లుగా తెలిసింది. కమాండ్ కంట్రోల్ చైర్మన్‌గా ఆయన ఇదే అంతస్తులో ఏడవ ఫ్లోర్‌లో ఏర్పాటుకానున్న కార్యాలయంలో బాధ్యతలు చేబట్ట నున్నట్లు సమాచారం. కాగా ఆయన ఆధీనంలో పోలీసు శాఖకు సంబంధించిన టెక్నాలజీ విభాగం, సైబర్ సెక్యూరిటీ బ్యూరో పనిచేయనుందని సమాచారం.




తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న అద్భుతమైన అవకాశం
బిల్డర్లు/ డెవలపర్లు/సంస్థలు/కంపెనీలు/కార్పొరేట్ కార్యాలయాలు/వ్యక్తులకు
హైదరాబాద్ మరియు పరిసరాలలోని ప్రధాన ప్రాంతాలలో అపార్ట్ మెంట్లు/
కార్యాలయ సముదాయాలు/బహుళ ప్రయోజనాల సముదాయాలు/ఇండ్లు నిర్మించుటకు

hmda Growing Global

క్రింద తెలిపిన ల్యాండ్ పార్సెల్ లకు ఈ-వేలం ప్రతిపాదించడమైనది

రంగారెడ్డి జిల్లా

| | గ్రామం & మండలం | విస్తీర్ణం చ.గ.లలో | నిర్ధారించిన ధర చ.గ.నికి |
|---|---|---|---|
| 1. | సర్వే నం. 360, పుప్పాలగూడ, గండిపేట | 1,452 | 60,000/- |
| 2. | సర్వే నం. 161, పుప్పాలగూడ, గండిపేట | 9,680 | 60,000/- |
| 3. | సర్వే నం. 17, బైరాగిగూడ, గండిపేట | 968 | 35,000/- |
| 4. | సర్వే నం. 57, బైరాగిగూడ, గండిపేట | 2,420 | 35,000/- |
| 5. | సర్వే నం. 430, మంచిరేవుల, గండిపేట | 5,082 | 60,000/- |
| 6. | సర్వే నం. 413, మంచిరేవుల, గండిపేట | 7,986 | 60,000/- |
| 7. | సర్వే నం. 44, పీరంచెరువు, గండిపేట | 4,477 | 60,000/- |
| 8. | సర్వే నం. 5, కోకా పేట, గండిపేట | 1,452 | 1,10,000/- |
| 9. | సర్వే నం. 144, కోకా పేట, గండిపేట | 8,591 | 1,10,000/- |
| 10. | సర్వే నం. 161, నల్లగండ్ల, శేరిలింగంపల్లి | 2,420 | 1,50,000/- |
| 11. | సర్వే నం. 188, నల్లగండ్ల, శేరిలింగంపల్లి | 4,840 | 1,50,000/- |
| 12. | సర్వే నం. 34, దర్గా హుస్సేన్ షవాలి, శేరిలింగంపల్లి | 3,630 | 1,00,000/- |
| 13. | సర్వే నం. 174, చందానగర్, శేరిలింగంపల్లి | 1,694 | 1,00,000/- |

సంగారెడ్డి జిల్లా

| | గ్రామం & మండలం | విస్తీర్ణం చ.గ.లలో | నిర్ధారించిన ధర చ.గ.నికి |
|---|---|---|---|
| 1. | సర్వే నం. 255 ఇస్నాపూర్, పటాన్‌చెరు | 7,260 | 10,000/- |
| 2. | సర్వే నం.287 వెలిమెల, ఆర్.సి. పురం | 3,630 | 30,000/- |
| 3. | సర్వే నం. 507 వెలిమెల, ఆర్.సి. పురం | 5,929 | 40,000/- |
| 4. | సర్వే నం. 598 వెలిమెల, ఆర్.సి. పురం | 1,694 | 50,000/- |
| 5. | సర్వే నం.254 మేదారం, జిన్నారం | 726 | 13,000/- |
| 6. | సర్వే నం. 823, అమీన్‌పూర్ | 514.25 | 70,000/- |
| 7. | సర్వే నం. 823, అమీన్‌పూర్ | 514.25 | 70,000/- |
| 8. | సర్వే నం. 823, అమీన్‌పూర్ | 302.5 | 70,000/- |
| 9. | సర్వే నం. 88 పటేల్ గూడ, అమీన్‌పూర్ | 2,178 | 70,000/- |
| 10. | సర్వే నం. 439 సుల్తాన్‌పూర్, అమీన్‌పూర్ | 1,210 | 40,000/- |
| 11. | సర్వే నం. 439 సుల్తాన్‌పూర్, అమీన్‌పూర్ | 1,452 | 40,000/- |
| 12. | సర్వే నం. 439 సుల్తాన్‌పూర్, అమీన్‌పూర్ | 1,694 | 40,000/- |
| 13. | సర్వే నం. 439 సుల్తాన్‌పూర్, అమీన్‌పూర్ | 1,089 | 40,000/- |
| 14. | సర్వే నం. 439 సుల్తాన్‌పూర్, అమీన్‌పూర్ | 2,904 | 40,000/- |
| 15. | సర్వే నం. 439 సుల్తాన్‌పూర్, అమీన్‌పూర్ | 2,904 | 40,000/- |
| 16. | సర్వే నం. 439 సుల్తాన్‌పూర్, అమీన్‌పూర్ | 3,751 | 40,000/- |
| 17. | సర్వే నం. 439 సుల్తాన్‌పూర్, అమీన్‌పూర్ | 3,388 | 40,000/- |

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా

| | గ్రామం & మండలం | విస్తీర్ణం చ.గ.లలో | నిర్ధారించిన ధర చ.గ.నికి |
|---|---|---|---|
| 1. | సర్వే నం. 835 కొర్రేముల, ఘట్‌కేసర్ | 2,662 | 20,000/- |
| 2. | సర్వే నం. 835 కొర్రేముల, ఘట్‌కేసర్ | 3,025 | 20,000/- |
| 3. | సర్వే నం. 363 బాచుపల్లి | 2,299 | 40,000/- |
| 4. | సర్వే నం. 75 మూసాపేట, కుకట్ పల్లి | 6,171 | 70,000/- |
| 5. | సర్వే నం. 694 బౌరంపేట్, గండిమైసమ్మ | 2,420 | 24,000/- |
| 6. | సర్వే నం. 130 బౌరంపేట్, గండిమైసమ్మ | 3,509 | 24,000/- |
| 7. | సర్వే నం. 694 బౌరంపేట్, గండిమైసమ్మ | 302 | 24,000/- |
| 8. | సర్వే నం. 166 & 167 సూరారం, కుత్బుల్లాపూర్ | 4,840 | 32,000/- |

డౌన్‌లోడ్ కొరకు క్రింది QR కోడ్ ను స్కాన్ చేయగలరు
KML ఫైల్ బ్రోచర్
గూగుల్ ఎర్త్ పై ప్లాట్ లు సరిగ్గా ఎక్కడ ఉన్నాయో తెలుసుకోవడానికి, క్రింది సూచనలను పాటించండి
1. గూగుల్ ఎర్త్ డౌన్ లోడ్ చేసుకోండి
Google Earth App Store Google Play
1 KML ఫైల్ డౌన్‌లోడ్ చేసుకోవడానికి QR కోడ్ ను స్కాన్ చేయగలరు

దరఖాస్తు విధానం

- https://www.mstcecommerce.com/auctionhome/govts/index.jsp ను సందర్శించి,
- Register as Bidder ను క్లిక్ చేయగలరు. సూచనలను పాటిస్తూ రిజిస్ట్రేషన్ ఫారం పూర్తి చేసి, రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించుటకు లాగ్‌ఇన్ పేజ్ https://www.mstcecommerce.com/auctionhome/govts/index.jsp పై ఉన్న e-payment for new/deactivated buyers ను క్లిక్ చేయగలరు
- వివరణాత్మక సూచనల కొరకు బ్రోచర్ చూడగలరు

ఈ-వేలం (e-Auction) షెడ్యూలు

| | |
|---|---|
| ప్రకటన తేది | 21-12-2022 |
| రిజిస్ట్రేషన్‌కు చివరి తేది మరియు సమయం | 16.01.2023 సా॥ 5 గం॥ల వరకు |
| రిజిస్ట్రేషన్ ఫీజు | రూ. 1,180/- జిఎస్‌టి తో సహా (వాపసు రాదు) |
| ఈఎమ్‌డి | రూ. 5,00,000/- ఒక్కొక్క ప్లాటుకు |
| ఈఎమ్‌డి చెల్లింపుకు చివరి తేది | 17.01.2023 |
| ప్రీ-బిడ్ సమావేశం (ప్రీ-బిడ్ సమావేశం నిర్వహించు వేదిక వివరాలు హెచ్.ఎం.డి.ఏ వెబ్‌సైటులో పొందుపరుస్తారు) | 04.01.2023 (రంగారెడ్డి) 05.01.2023 (సంగారెడ్డి) 06.01.2023 (మేడ్చల్-మల్కాజ్‌గిరి) |
| ఈ-వేలం (e-Auction) తేది మరియు సమయం | 18.01.2023 (శుక్రవారం) సెషన్-1 : ఉ॥ 11 - మ॥ 2 వరకు 20 ప్లాట్లు సెషన్-2 : మ॥ 3 - సా॥ 6 వరకు 17 ప్లాట్లు |
| కనీస బిడ్ పెంపుదల చ॥గ॥నికి | రూ. 1000/- చొప్పున లేదా వేలల్లో |

వేలంలో పాల్గొనడానికి కావలసిన అర్హతలు

- వ్యక్తిగాని లేదా వ్యక్తుల సమూహం (18 సం॥లు నిండిన భారతీయ పౌరులు), కంపెనీ (ప్రైవేటు/పబ్లిక్/లిమిటెడ్ లయబిలిటీ పార్ట్నర్‌షిప్), ప్రొప్రైటరీ సంస్థలు, భాగస్వామ్య సంస్థలు/ఎల్‌ఎల్‌పి, ట్రస్టులు, రిజిస్టర్డైన సొసైటీలు, ఆర్థిక సంస్థలు, బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలు, రియల్ ఎస్టేట్ ఫండ్స్, కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వాల పబ్లిక్ మరియు సెమీపబ్లిక్ సంస్థలు, ప్రభుత్వ విభాగాలు, జాయింట్ వెంచర్ కన్సార్టియం.
- వేలంలో పాల్గొనేవారు భారతదేశంలో వాణిజ్య పరమైన/బహుళ ప్రయోజనాలకోసం ఆస్తులను కలిగి ఉండటానికి, నిర్మించడానికి అర్హత కలిగి ఉండాలి మరియు కాంట్రాక్టు చేసుకోవడానికి యోగ్యత కలిగి ఉండాలి.
- DIP-GoI నియమాలననుసరించి ఆటోమాటిక్ మార్గంలో 100% ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులకు అవకాశం.
- RBI, GoI / FEMA / FERA నియమాల ఆధారంగా విదేశీ కంపెనీ ఏదైనా భారతదేశంలో బ్రాంచ్ ఆఫీస్ ప్రారంభించి కార్యకలాపాలు కొనసాగిస్తున్నా లేదా ఏదైనా వ్యాపారం చేస్తున్నా, వారి వ్యాపార నిమిత్తం భారతదేశంలో స్థిరాస్తులు కొనడానికి అనుమతి ఉన్నట్లైతే.*

*https://www.mea.gov.in/images/pdf/acquisition-and-transfer-of-immovable-property-in-india.pdf

ప్రత్యేకతలు

1. 100 % ఎటువంటి చిక్కులు లేని క్లియర్ టైటిల్ ఉన్న ప్రభుత్వ భూమి
2. సంపూర్ణమైన భూ యాజమాన్య హక్కులు
3. బహుళ ప్రయోజన జోన్లు - కార్యాలయాలు, ఐటి గృహాలు, వాణిజ్యం, సంస్థలకు మిశ్రమ వినియోగం
4. భూమి వినియోగానికి సంబంధించిన మార్పులు చేయాల్సిన అవసరంలేదు
5. సత్వర నిర్మాణానికి అనువైన ప్లాట్లు
6. ముఖ్యమైన ప్రాంతాలలో లేఅవుట్లు
7. వివిధ రంగాలకు, వర్గాలకు అనువైన విస్తీర్ణాలలో
8. అన్ని ప్లాట్ లకు చక్కని రోడ్డు అనుసంధానం

స్థల సందర్శన మరియు వివరాల కోసం సంప్రదించాల్సిన నెంబర్లు: హెచ్.ఎం.డి.ఏ: 9154843213, ఎమ్ ఎస్ టి సి: 9177067332, 9650554645 అన్ని పని దినములలో
లాగిన్ అవ్వండి : https://www.hmda.gov.in/auctions/ | www.mstcecommerce.com | www.mstcindia.co.in

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం.

వార్త

మానవ ప్రగతికి అడ్డుగోడలు
తరతరాల మూఢాచారాలే.
-మిల్

# తెలుగు కాంతులు సభలకేనా ?

“ఏ జాతి తన భాష, సంస్కృతులను మరిచిపోతుందో ఆ భాష మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్న మహాత్ముని మాటలు అక్షర సత్యాలని ఆంధ్రప్రదేశ్ న్యాయమూర్తి జస్టిస్ ఇ.వి.శేషసాయి అభిప్రాయపడ్డారు. విజయవాడలో రెండురోజులపాటు జరిగిన ఐదవప్రపంచ తెలుగురచయితల మహాసభలు ముగింపు సందర్భంగా ఆయన ఆవేదన, ఆందోళన పూరితమైన ప్రసంగం చేసారు. కళలు, కళారూపాలు, సాహిత్యం అన్నవి భాషారూపాలలో ఉంటాయని ఒక్కసారి భాష అంతరించిపోతే అవన్నీ కనుమరుగైపోతాయని చివరకు తెలుగువాళ్లమని చెప్పుకునే పరిస్థితి ఉండదని న్యాయమూర్తి ఆందోళన వ్యక్తంచేసారు. ఎంతో ఘనంగా రెండురోజులపాటు నిర్వహించిన ఈ సభల్లో పద్దెనిమిది తీర్మానాలు ఆమోదించారు. మాతృభాషను కాపాడుకునేందుకు నిరంతరం అప్రమత్తంగా వుండాలని సభలో పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఇప్పుడే కాదు తెలుగుకు సంబంధించి సమావేశాలు ఏ స్థాయిలో ఎక్కడ జరిగినా తెలుగును కాపాడుకోవలసిన ఆవశ్యకతను గురించి చర్చోపచర్చలు జరుగుతూనే వున్నాయి. తీర్మానాలు చేస్తూనే వున్నారు. ప్రపంచస్థాయిలో జరిగే సమావేశాలు ఎంతో అట్టహాసంగా జరుగుతున్నాయి. వాస్తవంగా భాష ఔన్నత్యం కోసం ఒక మహాసభను జరిపి ప్రపంచంలో నలుమూలల్లో వున్న తెలుగు అభిమానులను ఒక దగ్గరకు చేర్చి తెలుగుభాషా విశిష్టతను గురించి జాతికి చాటాలనే సంకల్పానికి 1975లోనే అంకురార్పణ జరిగింది. అయితే ప్రపంచమే ఒక గ్లోబల్ విలేజ్‌గా మారింది. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు.. తెలుగంటూ పరిమితులు గీసుకుంటే ఎలా? అని ప్రశ్నించేవారు కూడా వున్నారు. అభివృద్ధివైపు పరుగులిడవచ్చు. అందుకు అను కూలమైన అవసరమైన భాషలను నేర్చుకోవచ్చు. అన్యభాషలను ద్వేషించమని చెప్పడంలేదు. కానీ మాతృభాష పైన మమకారం, అభిమానం పెంచుకోవడం తప్పుకాదు. తెలుగు భాష అమలుకు ఎన్నో చట్టాలు చేశారు. ఎన్నో నిబంధన లు విధించారు. అధికారా భాషాసంఘాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పుడు రెండు రాష్ట్రాలు అయిన తరువాత రెండు అధికార భాషా సంఘాలు ఏర్పడ్డాయి. ఏదో నామమాత్రపు అధికారాలు తప్ప తెలుగు రాష్ట్రాల్లో కనీసం ప్రభుత్వ కార్యాలయాలు తెలుగును అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకొనే అధికారాలైనా కట్టబెట్టలేదు. పరిపాలనా విషయంలో తెలుగుకు తీరని అన్యాయం జరుగుతున్నది. వాస్తవానికి 1966 మే 14న తెలుగును అధికార భాషగా గుర్తించారు. ఇన్ని దశాబ్దాలైనా నేటికీ తెలుగు అధికార భాషగా అమలు కావడంలేదు. అందుకు త్రికరణ శుద్ధిగా ప్రయత్నం జరగడంలేదనేది వాస్తవం. ఇందువల్ల సామాన్యులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పోలీస్ అకాడమీ చేసిన సర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. అధిక శాతం నేరాల్లో నేరస్తులు శిక్ష నుంచి తప్పించుకోగలుగుతున్నారు. ఇందుకు ప్రధాన కారణం అభియోగం పత్రం(చార్జిషీట్) పకడ్బందీగా డాఖలు చేయకపోవడమని బయట పడింది. ఆంగ్ల భాష అంతగా రాని టైపిస్టులు కింది స్థాయి ఉద్యోగులతో అభియోగ పత్రాలు తయారు చేయిస్తున్నారు. అయితే చెప్పదలచుకున్నదంతా బాధితులు పూర్తిగా చెప్పలేకపోతున్నారు. బాధితులు చెప్తున్న విషయాలు ఆంగ్లంలోకి తర్జుమా చేయడంలో పోలీసు ఉద్యోగులు విఫలమవుతున్నారు. ముఖ్యాంశాలెన్నో చార్జిషీటులో చోటు చేసుకోవడం లేదు. బాధితుల్లో అధిక శాతం ఆంగ్ల పరిజ్ఞానం లేకపోవడంతో మధ్యవర్తులు కంగారు పడుతున్నారు. ఇప్పుడు తాజాగా కంప్యూటర్లు రావడం మరింత సులువుగా మారిపోయింది. హత్య కేసులకు ఒక నమూనా, దొంగతనాలకు ఒక నమూనా.. ఇలా కొన్ని నమూనాలను తయారు చేసుకొని ఆయా కేసులు వచ్చినప్పుడు పేర్లు మాత్రం మార్చి చార్జిషీటు తయారు చేస్తున్నారు. కోర్టుముందుకు వచ్చినప్పుడు వాస్తవంగా జరిగినదానికి చార్జిషీటులో వున్నదానికి తేడా వుండడంతో బాధితులు, సాక్షులు తడబడుతున్నారు. అలా ఎన్నో కేసులు వీగిపోతున్నాయి. ఒక్క పోలీసు శాఖ అనే కాదు, ప్రభుత్వపరంగా విడుదలవుతున్న ఉత్తర్వులన్నీ ఆంగ్లంలోనే ఉంటున్నాయి. అవేవీ సామాన్యులకు అర్థంకావు. ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ తెలుగు అమలుకు చిత్తశుద్ధితో కృషి చేస్తే సామాన్యులకెంతో మేలు చేసినవాళ్లవుతారు. అంతేకాదు, నిత్యం ప్రజలతో కలసి మెలసి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాల్సిన అత్యంత కీలకమైన జిల్లా కలెక్టర్, ఎస్‌పి లాంటి పదవుల్లో తెలుగు రానివారితో నింపుతున్నారు. వీరికి తెలుగు రాదు, ఫిర్యాదుదారులకు ఆంగ్లం రాదు. వారు తమ బాధను ఎలా వ్యక్తంచేస్తారు? వీరికి ఎలా అర్థమవుతుంది? ఎలా పరిష్కరిస్తారు? నేతలు మనసుపెట్టి ఒక్కసారి ఆలోచించాలి. స్థానిక భాష కొంతవరకైనా వచ్చి వుండాలనే నిబంధన ఏమైందో అర్థంకాదు. 1816లో ఛార్లెస్ ప్రిన్స్ బ్రౌన్ మద్రాసు అడుగు పెట్టినప్పుడు తెలుగు భాష అంటూ ఒకటి వుందని కూడా ఆయనకు తెలియదు. స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుని వారితో మమేకం కావాలనుకుంటే వారి భాష నేర్చుకుంటేనే తప్ప అది సాధ్యం కాదని ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించింది. ఆ నిబంధన మేరకే బ్రౌన్ తెలుగు నేర్చుకోవడమే కాదు, ఏకంగా ఒక నిఘంటువునే తయారు చేసి తెలుగు ప్రజలకు, తెలుగుకు మరిచిపోలేని సేవలు అందించారు. ఇప్పటికైనా వాస్తవికతను పాలకులు దృష్టిలో పెట్టుకుని సామాన్యులకు ఉపయోగపడే విధంగా భాషను తీర్చిదిద్దాలి. తెలుగు అమలుకు త్రికరణశుద్ధిగా నడుం కట్టాలి. అప్పుడే ఈ సభలకు అర్థం, పరమార్థం ఉంటుంది.

అనివార్యమైన యుద్ధం అంటూ ఉండదు. యుద్ధం వచ్చిందంటే మానవ మేధస్సు విఫలమైందన్న మాట.



బోనార్ లా

దేశం కోసం తమ జీవితాలను అర్పించగల, సర్వత్యాగాలు చేయగల, సర్వసన్నద్ధులైన యువకులు నేడు కావాలి.



స్వామి వివేకానంద


# ఆర్థిక అసమానతలు తొలగేదెప్పుడు?

**ఇన్నాళ్లూ ఎస్సీల వర్గీకరణ అధికారం రాష్ట్రాల పరిధిలోనిది కాదు అని దాటవేస్తూ వచ్చిన వారికి ఒక పరిష్కార మార్గంలా సుప్రీంకోర్టు ఆ అధికారం రాష్ట్రాలకు ఉంది అని స్పష్టం చేసింది. ఏ మార్పు చెందని సమాజం ఒక బండరాయి వంటిది. రాజకీయ పార్టీల్లో అందరి మద్దతు ఉన్నా వర్గీకరణ ఎందుకు కావడం లేదో, అది కోరుకునే సామాన్య ప్రజానీకానికి అర్థంకాదు. ఫలితం కోసం కళ్లుకాయలు కాసేలా చూసిన తర్వాత ఆకాంక్షల పట్ల అప్రమత్తం గా ఉండాల్సిన పాలక వర్గం నిర్లక్ష్య ధోరణే ప్రజలను చట్టసభల వైపు కాకుండా, కోర్టులవైపు చూసే దాకా చేసింది. కోట్ల రూపాయలు పెట్టి కొత్త పార్లమెంట్ భవనం కడుతున్నారు. కానీ పైసా ఖర్చు లేకుండా ఒక నూతన సమాజాన్ని దళిత గిరిజనుల్లో నిర్మించే వర్గీకరణను మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారు.**



మన్నారం నాగరాజు

భారతదేశ ప్రజలమైన మేము అనే భావాక్యంతో మన రాజ్యాంగం ప్రారంభమవుతుంది. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ప్రజలను పాలనలో భాగస్వామ్యం చేయడం, ప్రజాప్రతినిధులు, అధికారులు, న్యాయమూర్తులు, ప్రజానీకానికి జవాబుదారీవహించడం కీలకం. వీటికి చట్టబద్ధత కల్పించిందే రాజ్యాంగం. రాజ్యాంగ బద్ధత ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. భారతదేశం ఒక సంపూర్ణ ప్రజాస్వామ్యదేశం. బాసిన సమాజం, అర్ధ బానిస సమాజం నుంచి రాజరికం దాకా వచ్చి ప్రస్తుతం ప్రజాస్వామ్యం వద్ద మనదేశం నిలిచింది. అందుకు ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు సాగాయి. అన్నికులాలకు, సామాజికవర్గాలకు వారి జనాభా దామాషా వాటా దక్కాలి. అప్పుడే దేశంలో సమైక్యత, సమగ్రత, శాంతి వెల్లివిరిస్తుంది. కానీ ఈ దేశంలో గత 75 సంవత్సరాలుగా నిచ్చెనమెట్ల కులవ్యవస్థ వల్ల దేశంలో దళితుల పరిస్థితి పురాణాల నుంచి ఆధునిక రోజుల వరకు హీనంగానే ఉన్నాయన్న చేదుగానైనా సమ్మతించాల్సిన అంశం. అణగారిన వర్గాల సామాజిక సమస్యల పరిష్కారానికి శతాబ్దాల తరబడి ఎంతో మంది పోరాడుతున్నారు. వర్గీకరణ కోసం అమరులు కూడా అయ్యారు. అందులో ఎవరి శక్తి మేరకు వారు కృషి చేశారనడంలో ఎటువంటి సందేహం లేదు. అయితే భారత స్వాతంత్య్ర ఉద్యమంలో దేశానికి రాజ్యాధికారం, స్వాతంత్య్రం సామాజిక సమానత్వం కూడా కావాలని భారత రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ చేసిన పోరాటం అనిర్వచనీయం. ఆయన పోరాటం, బోధనలు ఇప్పటికీ ఎన్నో సామాజిక ఉద్యమాలను ప్రభావితం చేస్తున్నాయి. వాస్తవంగా దళితుల్లో కూడా ఆర్థిక అసమానతలు తీవ్రంగా ఏర్పడ్డాయంటే అతిశయోక్తికాదు. అందుకు పలు రాష్ట్రాల్లో దళిత ఉపకులాల వర్గీకరణ ఉద్యమాలే నిలువెత్తు నిదర్శనం. గతంలో 2016లో హైదరాబాద్ ధర్మయుద్ధం పేర పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన బహిరంగ సభ పెద్దఎత్తున విజయవంతం కావడం శుభకరమైన విషయం. పాలకపక్షం, ప్రతిపక్ష, వామపక్షం అందరూ వర్గీకరణ అనుకూలం అంటూ ప్రకటనలు చేయడం ఆనందకరమైన విషయం. కాంగ్రెస్ హయాంలో 1975లో పంజాబ్ అప్పటి జైల్‌సింగ్, 1994లో హర్యానాలో భజన్లాల్ వర్గీకరణకు చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వర్గీకరణ అమలు చేశారు. అటు తర్వాత వచ్చిన కాంగ్రెస్ ముఖ్యమంత్రులు వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి కూడా కొంత మేర వర్గీకరణ చర్యలు చేపట్టారు. ఇటీవల ఏర్పడిన కొత్త రాష్ట్రం దాని పగ్గాలు స్వీకరించిన టిఆర్‌ఎస్ కూడా వర్గీకరణకు అసెంబ్లీలో తీర్మానం చేసింది. అనుకూలం అని చెబుతున్నది. ఈ సమస్య అన్నివర్గాల ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నది. అయితే టిఆర్‌ఎస్ ప్రభుత్వం మరింత కృషి చేయాల్సిన అవసరం ఉంది. తీర్మానం చేసి చేతులు దులుపుకోకుండా కేంద్ర ప్రభుత్వం చెంతకు అఖిల పక్షాన్ని తీసుకెళ్లాల్సిన అనివార్యత కనిపిస్తోంది. వర్గీకరణ ఒక సుదీర్ఘ ఉద్యమం. రాజకీయ నాయకుల హామీలు, పాలకుల ప్రకటనలు కొద్దిసేపు పక్కన పెట్టి 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో అధికారికంగా నివేదించబడిన కొన్ని చారిత్రక నిజాలను తెలుసుకుందాం.




స్వాతంత్ర్యం వచ్చిన తొలి దశాబ్దంలోనే షెడ్యూల్డ్ కులాలు, తెగల రిజర్వేషన్లను సంఖ్యాపరంగా అధికంగా, రాజకీయంగా అవగాహన ఉన్న ఒకటి, రెండు కులాలు, తెగలు మాత్రమే ఆయా రాష్ట్రాల్లో అత్యధికంగా లబ్ధిపొందుతున్నాయనే వాస్తవాలు బయటికొచ్చాయి. అందుకే కేంద్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల జాబితా సవరణకు నాడు లోకూర్ కమిషన్ (1965)ను నియమించింది. ఆ కమిషన్ 1956-57, 1957-58 సంవత్సరాలకు, సంబంధించిన నివేదిక పరిశీలించిన మేర 1958-59 నివేదికలో తక్కువ వృద్ధి సాధించిన షెడ్యూల్డ్ కులాలు, తెగలకు ప్రాధాన్యం ఇవ్వాలని భావించారు. లోకూర్ కమిషన్ తన నివేదిక తయారు చేసే ముందు అనేకమంది ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలను కలిసింది. ఆ సందర్భంగా దళితుల్లో అందరికంటే ముందున్న కొన్ని కులాలను జాబితా నుండి తొలగించాలని ఆనాడే అభిప్రాయం వ్యక్తం అయింది. వారు ఆంధ్రాలో, మహారాష్ట్రలో, ఉత్తరప్రదేశ్, బీహార్, పంజాబ్, మధ్యప్రదేశ్‌ల్లో ఉన్నారు. కారణాలేమైనా నాడు ఆ తొలగింపులు జరగలేదు. పరిష్కరించబడని ఏ సమస్య అయినా నిరంతరం రగులుతూనే ఉంటుంది. పరిష్కారం వెతకాల్సిన అవసరం, సందర్భం ఇప్పుడు వచ్చింది. ఈ అసమానతలతోనే కాలం గడుస్తున్న క్రమంలో 1975లో మొట్టమొదటి సారి ఈ వర్గీకరణ పంజాబ్ రాష్ట్రంలో జరిగింది. అందుబాటులో ఉన్న ఎస్సీ రిజర్వేషన్లలో 50 శాతం వెనుకబడ్డ దళిత కులాలకు కేటాయించబడ్డాయి. 1986-87 సంవత్సర వార్షిక నివేదికలో ‘అఖిల భారత స్థాయిలో రిజర్వ్ ఖాళీల భర్తీ, అసమానుల మధ్య పోటీలా తయారైంది. రాష్ట్రాలలో కూడా ఇదే పరిస్థితి ఉంది. అభివృద్ధి చెందిన వారితో పోటీపడి ఈ అవకాశాలు పొందడంలో వెనుకబడ్డ వారు అసంతృప్తితో ఉన్నారు అని స్పష్టంగా పేర్కొనడం జరిగింది. స్వాతంత్ర్యం వచ్చిన తొలి దశాబ్దంలోనే బయట పడ్డ ఈ అసమానతలు గుర్తించినా ఏ మార్పుని కోరుకోని పాలకుల నిర్లక్ష్యం వల్లే ఇప్పటికీ ఆ అసంతృప్తి దళిత కులాలు, గిరిజనుల్లో నెలకొని ఉంది. 1994లో హర్యానాలో ఎస్సీ రిజర్వేషన్లు బ్లాక్ ఏ అండ్ బిగా విభజన చేశారు. ఇవన్నీ కూడా సమస్య తీవ్రత తగ్గించడానికి ఆయా రాష్ట్రాలు తమ పరిధిలో తీసుకున్న నిర్ణయాలు. వాటితో కొంతమేర ఫలితాలు దక్కాయి. కానీ ఆ ఫలితాలు ఇంకా శాశ్వతం కాలేదు. దక్షిణ భారతదేశంలో కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఈ వర్గీకరణ సమస్య ఉంది. తమిళనాడులో అరుంధతీయులకు మూడుశాతం ప్రత్యేకంగా రిజర్వేషన్లను ఇచ్చారు. అవి ఇప్పటికీ అమలవుతున్నాయి. దళిత ఉద్యమాలు సాగిన ప్రతి రాష్ట్రంలో ఈ అంశం చర్చకు వచ్చింది. ఉత్తరప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాల్లో ఈ అంశంవారు పైవారిని అందుకోలేక ఇంకా వెనుకబడిపోతున్నారు. ‘బలవంతుడి దగ్గర పండ్ల తట్టు పెడితే మిగతా వారి సంగతేంటి’ అని ప్రశ్నించింది సుప్రీంకోర్టు. అయినా ఇంకా ఈ విషయం పరిష్కారానికి నోచుకోలేదు. ఇన్నాళ్లూ ఎస్సీల వర్గీకరణ అధికారం రాష్ట్రాల పరిధిలోనిది కాదు అని దాటవేస్తూ వచ్చిన వారికి ఒక పరిష్కార మార్గంలా సుప్రీంకోర్టు ఆ అధికారం రాష్ట్రాలకు ఉంది అని స్పష్టం చేసింది. ఏ మార్పు చెందని సమాజం ఒక బండరాయి వంటిది. రాజకీయ పార్టీల్లో అందరి మద్దతు ఉన్నా వర్గీకరణ ఎందుకు కావడం లేదో, అది కోరుకునే సామాన్య ప్రజానీకానికి అర్థంకాదు. ఫలితం కోసం కళ్లుకాయలు కాసేలా చూసిన తర్వాత ఆకాంక్షల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన పాలక వర్గం నిర్లక్ష్య ధోరణే ప్రజలను చట్టసభల వైపు కాకుండా, కోర్టులవైపు చూసే దాకా చేసింది. కోట్ల రూపాయలు పెట్టి కొత్త పార్లమెంట్ భవనం కడుతున్నారు. కానీ పైసా ఖర్చు లేకుండా ఒక నూతన సమాజాన్ని దళిత గిరిజనుల్లో నిర్మించే వర్గీకరణను మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారు. ●

# మానవత్వానికి మాయని మచ్చ యాసిడ్‌దాడులు

ఐ.పి.రావు

గత రెండు దశాబ్దాలుగా భారతదేశంలో ఎక్కువగా మహిళలపై యాసిడ్ దాడులు పెరుగుతున్నాయి. పురుషాంకారానికి ప్రతీకగా యాసిడ్ దాడులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ప్రేమ వ్యవహారాలు బెడిసి కొట్టడంతో తట్టుకోలేక అసహనంగా, అనాలోచితంగా మానవుడు మృగంగా మారి క్షణికావేశంలో ఉద్దేశ్యపూర్వకంగానే ఇటువంటి దాడులకు ఒడిగట్టడం మానవ స్వభావానికి మాయని మచ్చలా ఉండిపోతుంది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో తాజా సమాచారం ప్రకారం 2016 నుంచి 2021 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా 1686 యాసిడ్‌దాడులు జరిగినట్లు నివేదిక పేర్కొంది. అనగా ప్రతీ సంవత్సరం సగటున 250 నుంచి 300 యాసిడ్‌దాడులు జరుగుతున్నట్లు సమాచారం. గత సంవత్సరం 2021లో ప్రతీ నెలా సగటున 14 యాసిడ్‌దాడులు జరిగినట్టు నివేదిక పేర్కొంది. ఈ యాసిడ్‌దాడుల్లో ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ మొదటి స్థానంలో ఉన్నాయి. 2019లో 83శాతం యాసిడ్‌దాడులు జరగగా 54 కేసులు నిర్ధారణ అయింది. 2020లో 86 శాతం యాసిడ్ దాడులు జరగగా, 72 కేసులు నిర్ధారణ జరిగింది. ఇక గత సంవత్సరం 2021లో 89శాతం యాసిడ్ దాడులు జరగగా, కేవలం 20కేసులు నిర్ధారణ అయింది. తన ప్రేమను అంగీకరించలేదు అనే ఒకే ఒక కారణంతో ఆ అమ్మాయి జీవితాన్ని, అందాన్ని చెరిపివేయాలనే ఒకే ఒక దుర్మార్గపు ఆలోచనతో ఈ యాసిడ్ దాడులకు పాల్పడుతున్నారు. 2013 సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం యాసిడ్ అన్ని దుకాణాల్లో అమ్మరాదు. కానీ ఇటీవల ఆన్‌లైన్ ద్వారా కూడా యాసిడ్ అందుబాటులోకి వచ్చింది అని తెలుస్తోంది. నిఘా పెంచాలి. ఇటీవల ఉత్తరప్రదేశ్‌లో ద్వారకకు చెందిన 17 ఏళ్ల అమ్మాయిపై జరిగిన యాసిడ్ దాడి తాజా ఉదాహరణ. 2005లో యాసిడ్ దాడికి గురై తిరిగి ప్రాణాలతో బయటపడిన లక్ష్మీ అగ్రవాల్ యాసిడ్ దాడుల బాధితుల హక్కుల కోసం పోరాడుతున్నది. ముఖ్యంగా గత కొన్ని సంవత్సరాలుగా యువత మీద సోషల్ మీడియా, పలు సైట్లు చెడు సంస్కృతి, అలవాట్లను, హింసా ప్రవృత్తిని పెంచే విధంగా ప్రోత్సహిస్తున్నాయి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు ఎక్కువ సమయం కేటాయించాలి. వారుచూసే వెబ్‌సైట్లు, చేసే స్నేహాలపై దృష్టి సారించాలి. తల్లిదండ్రులు, టీచర్లు, స్నేహితులు వలే మంచి సలహాలు సూచనలు ఇవ్వాలి. ఈ రోజు కుటుంబ సభ్యులు ఒకేచోట ఉన్న సందర్భంలో కూడా ఎవరి సెల్ గోల్ వారిదే అన్నట్లుగా దూరం పెంచుకుంటున్న సంఘటనలు మనముందే




అనేకం. ఇటువంటి పరిస్థితులు చూస్తుంటే కుటుంబ సంబంధాలు, మానవసంబంధాలు కనుమరుగై, ఒంటరితనం పెరిగి అనేక మానసిక రుగ్మతలు పెరిగి, నానా సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ముఖ్యంగా దేశంలో దాదాపు 40శాతం మందిప్రజానీకం మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నారుఅని నివేదికలు చెబుతున్నాయి. అసహనం, హింసాప్రవృత్తి రోజురోజుకు పెరిగిపోతుంది. మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని, సమాజాన్ని, ప్రభుత్వ విధానాలు, నిత్యావసర వస్తువుల ధరలు, నిరుద్యోగం వంటి విషయాలు గూర్చి విశ్లేషణ చేసే యువత కరవు అవుతుంది. రకరకాల మత్తులకు యువత బానిసలు అవుతున్నారు. దాదాపు ప్రతీ ఒక్కరూ ఇరవైనాలుగు గంటలూ సెల్‌తో సహజీవనం చేస్తున్నారుఅంటే అతిశయోక్తికాదేమో. చివరికి కుటుంబ వ్యవస్థకు పునాది అయిన ‘వివాహం’ వంటి సామాజిక బాధ్యతకు కూడా దూరంగా ఉండాలని నేటి యువత కోరుకుంటున్నట్లు కొన్ని సర్వేలు చెబుతున్నాయి. భవిష్యత్తులో సమాజ పరిణామంఎటు? వ్యక్తుల సమూహమే సమాజం. అటువంటి వ్యక్తులు ఒక క్రమ పద్ధతిలో జీవనవిధానం కొనసాగితేనే సమాజంలో కొన్ని వికృత చేష్టలకు చెక్‌పెట్టగలం. అదేవిధంగా ఆస్తి తగాదాలు, వివాహేతర సంబంధాలు పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో ప్రతీఒక్కరూ నైతిక, సామాజిక, మానవ విలువలతో ఆదర్శంగా జీవించాలి. మన ప్రవర్తన మీదనే సమాజం ఆధారపడి ఉంటుంది అని గ్రహించాలి. అప్పుడు మాత్రమే యాసిడ్ దాడులు, అఘాయిత్యాలు, హత్యలు, ఆత్మహత్యలు, ఆక్రమణలు వంటి వాటిని అరికట్టగలం. అదే సమయంలో పాలకుల పనితీరు, స్వభావం కూడా ప్రజలపై ప్రభావం చూపుతుంది అనే విషయం నేటిపాలకులు ప్రభుత్వాలు గ్రహించాలి. చట్టాలు చేయడమే కాకుండా, వాటిని సక్రమంగా అమలు చేయడంలో చిత్తశుద్ధి చూపాలి. రేప్ చేసిన వారు, యాసిడ్‌దాడులు చేసిన వారు, హత్యలు, మానభంగాలు చేసినవారు, అవినీతిపరులు బయట ప్రపంచంలో మామూలుగా తిరుగుతున్నవైనం మనం ప్రత్యక్షంగా చూస్తూనే ఉన్నాం. నేరారోపణ ఎదుర్కొంటున్నవారు జైలు నుండి బయటకు వస్తుంటే, భారీఎత్తున పూలదండలు, బాణాసంచా కాల్చి ఆహ్వానం పలుకుతూ ఉండుటదేనికి సంకేతం? పౌరసమాజమా ఆలోచనచేయాలి. సరైన శిక్షలు ఖరారు చేసి, వేగంగా అమలు చేస్తేనే సమాజాన్ని గాడిలో పెట్టేందుకు వీలుకలుగుతుంది. లేకపోతే నేరప్రవృత్తికి మనదేశం చిరునామాగా మారే అవకాశంఉంది. ధర్మానికి, న్యాయానికి, మానవ విలువలకు, నైతికప్రవర్తనకు మారుపేరుగా చెప్పుకునే మన దేశంలో, అసభ్యకరమైన ప్రవర్తనకు, హింసకు, అవినీతికి, ఆక్రమణలకు నేడు కేరాఫ్ అడ్రస్‌గా మారుతున్న ప్రస్తుత తరుణంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వాలు, పాలకులు, స్వచ్ఛంద సంస్థలు, న్యాయ, రక్షణ సంస్థలు తమ సమయాన్ని బాధ్యతలను అంకితభావంతో పారదర్శకంగా అందించుట ద్వారానే ఉత్తమ భారతసమాజాన్ని నిర్మించగలం. ●

# బ్యాంకుల పనితీరు మెరుగుపడాలి!

డా.యం. సురేష్‌బాబు

సామాన్య ప్రజలకు రూపాయి రుణం ఇవ్వడానికి సవాలక్ష షరతులు విధించిన ప్రభుత్వ బ్యాంకులు, పేద రైతులు తీసుకున్న రుణానికి న్యాయంగా ఇవ్వాల్సిన రెండు శాతం ఇంట్రెస్ట్ సబ్వెన్షన్ అలాగే సంవత్సరంలో కట్టిన వారికి ఒక్కశాతం ప్రాంప్టరి పేమెంట్ ఇన్సెంటివ్ ఇవ్వని బ్యాంకులు ఏకంగా కార్పొరేట్ సంస్థలకు, బడా పారిశ్రామికవేత్తలకు 11.17 లక్షల కోట్ల రుణాలు రద్దుచేయడం చూస్తుంటే ప్రభుత్వాలు ఎవరి సంక్షేమం కోసం పనిచేస్తున్నాయో తెలియందికాదు. సాధారణ ప్రజలుబ్యాంకు రుణాలను సకాలంలో కట్టకపోతే నోటీసులు, వేలం, జప్తు, జరిమానాలతో తెగ హడావిడి చేస్తాయి. వారిని బ్లాక్ లిస్టులో పెట్టి మిగతా బ్యాంకులు, ప్రైవేట్‌వ్యక్తులు అప్పులు పుట్టకుండా చేస్తారు. కానీ లక్షల కోట్లు ఎగవేసినవారికి మాత్రం ఎటువంటి దండన లేదు. సరికదా వారి అప్పులు ఏకంగా రద్దు చేసి రుణగ్రహీతల జాబితా నుంచి తొలగిస్తుండడాన్ని ఏమనాలి? తాజాగా కేంద్ర ఆర్థిక శాఖ రుణ ఎగవేతదారులకు సంబంధించిన రూ.11.17 లక్షల కోట్ల రుణాలను రద్దు చేసినట్టు ప్రకటించడం విస్మయం గొలుపుతోంది. ఆదాయం విషయంలో ముందుండే మోడీ సర్కార్ ఇటువంటి నిర్ణయం తీసుకోవడం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ప్రభుత్వరంగ బ్యాంకులు రూ.8,16,421 కోట్లు, కమర్షియల్ బ్యాంకులు 11,17,883 కోట్లు గత ఆరేళ్లలో రద్దుచేశాయి. ఇది 2021-22 ఆర్థిక సంవత్సరంలోపు కేంద్రం వద్ద ఉన్న సమాచారం. గడిచిన ఆరేళ్లలో దేశంలో బ్యాంకులు రూ.11.17 లక్షల కోట్లరుణాలు రద్దు చేశాయని పార్లమెంట్‌లో కేంద్రం వెల్లడించింది. అలాగే రూ.25 లక్షలకుపైగా రుణాల్ని రద్దు చేసిన రుణగ్రహీతల వివరాల్ని కూడా కేంద్రం వెల్లడించింది. కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి భగవత్ కారద్ ఈ విషయంపై లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం నిరర్థక ఆస్తులు రద్దు చేయడం వంటి చర్యల ద్వారా రుణాల్ని రద్దు చేసినట్లు మంత్రి తెలిపారు. 2017 జూన్ 30నాటికి పాతిక లక్షలకుపైగా రుణాలు రద్దు అయిన వాళ్లు 8,045 మంది ఉండగా జూన్ 30,2022 నాటికి 12,439 మంది ఉన్నారు. ప్రైవేట్ బ్యాంకుల్లో జూన్ 30,2017 నాటికి రూ.25 లక్షల రుణాలు రద్దు చేసిన వారి సంఖ్య 1,616 మంది ఉండగా జూన్30,2022 నాటికి 2,447 మంది ఉన్నారు. బ్యాంకు మోసాలకు సంబంధించిన 515 మందిపై ఈడీ కేసులు నమోదు చేసింది. ఈ యేడాది డిసెంబర్ నాటికీ





ఈడీ జప్తు చేసిన ఆస్తుల విలువ రూ. 44,992 కోట్లుగాఉంది. దైనందిన జీవితంలో ఉదయం నుంచిరాత్రి వరకూ కొనుగోలు చేసే ప్రతీ వస్తువు నుంచి జిఎస్టీ వసూలు చేస్తున్నారు. పేద, ధనిక అన్న భేదం లేకుండా అవకాశం ఉన్నచోట ఆదాయాన్ని లాగేస్తున్నారు. అయితే ఇలా అధిక మొత్తంలో వస్తున్న ఆదాయం రుణ ఎగవేతదారులకు ఇస్తున్నారన్న ప్రశ్న ఇప్పుడు దేశవ్యాప్తంగా ఎదురవుతోంది. సాధారణ ప్రజలకు బ్యాంకు సకాలంలో రుణాలు కట్టనప్పుడు బ్యాంకర్లు తెగ హడావుడి చేస్తారు. సామాన్యుల విషయంలో సవాలక్ష భయాలు పెట్టే బ్యాంకర్లు బడాబాబుల విషయంలో ఎందుకు చూపడం లేదన్న ప్రశ్నకు సమాధానం లేకుండాపోతుంది. రుణాలను రద్దు చేయడం ద్వారా, బ్యాంకు తన పుస్తకాలపై నిరర్థక ఆస్తుల స్థాయిని తగ్గించవచ్చు. అదనపు ప్రయోజనం ఏమిటంటే అలా రద్దు చేయబడిన మొత్తం బ్యాంకు పన్ను బాధ్యతను తగ్గిస్తుంది. రుణగ్రహీత రుణం తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ అయిన తర్వాత రికవరీకి చాలా తక్కువ అవకాశం ఉన్న తర్వాత బ్యాంకు రుణాన్ని రద్దు చేస్తుంది. రుణదాత డిఫాల్ట్ చేసిన రుణాన్ని లేదా ఎన్పిఏ ఆస్తులవైపు నుంచి తరలించి, ఆ మొత్తాన్ని నష్టంగానివేదిస్తారు. రైట్-ఆఫ్ తర్వాత బ్యాంకులువివిధ ఎంపికలను ఉపయోగించి రుణాన్ని తిరిగిపొందేందుకు తమప్రయత్నాలను కొనసాగించాలి. వారుకూడా బందోబస్తు ఏర్పాటుచేయాలి. లాభంనుండి రాసినమొత్తం తగ్గించబడుతున్నందున పన్నుబాధ్యత కూడా తగ్గుతుంది. ఏదిఏమైనప్పటికీ రైట్-ఆఫ్ లోన్‌ల నుండి రికవరీ అవకాశాలు చాలాతక్కువగా ఉంటుంది. ఆర్‌టిఐ ప్రత్యుత్తరం చూపినట్లుగా ఈ డిఫాల్టర్లకు బ్యాంకులు రుణాలు ఇచ్చిన ఆస్తులు లేదా తాకట్టు గురించి ప్రశ్నలు లేవనెత్తుతుంది. అయితే ప్రభుత్వం తప్పు బ్యాంకర్లపైకి నెడుతున్నది. ఈపరిస్థితికి బ్యాంకర్ల ఉదాసీనతే దీనికి కారణం అనిచెబుతున్నారు. ఎవరో అప్పులుచేయడమేమిటి? వారు అప్పుకట్టపోతే రద్దు చేయడం ఏమిటి? ప్రజల నుంచి పన్నుల రూపంలో వస్తున్న ఆదాయం మాటేమిటి అన్న ప్రశ్నలకు తిరుగుడు సమాధానాలు చెబుతున్నారు. ఆదాయం విషయంలో మొండిగా వ్యవహరించే మోడీ సర్కారు అప్పులు ఇచ్చే విషయంలో మాత్రం శ్రద్ధ కనబరచకపోవడం ఏమిటని రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే ఆర్థిక తిరోగమన దిశలో దేశం ఉన్న దృష్ట్యా ఎంతో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం మొండి బకాయిలను, కేటాయింపులు జరిపిన నిరర్థక రుణాలను నాలుగేళ్ల తర్వాత బ్యాంకు వాటి ఖాతాపుస్తకాల్లో నుంచి రైటాఫ్‌చేస్తాయని రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా ఆర్థిక మంత్రి చెప్పారు. రుణాలు రైటాఫ్ జరిగినా, సంబంధిత రుణగ్రస్తులు రుణాలు చెల్లించాల్సిందేనని, రికవరీ ప్రక్రియను బ్యాంకులు కొనసాగిస్తాయని వివరించారు. ●

# ప్రజావాక్కు



### ముఖ్యమంత్రి చొరవ చూపాలి!

గత మూడున్నర సంవత్సరాలుగా రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులు ముందుకు సాగని పరిస్థితి ఉంది. వర్షాలు సమృద్ధిగా కురిసినా, నీటిని పంటపొలాలకు మళ్లించడానికి జలాశయాలు, పంట కాలువలు లేక వ్యవసాయం దైవాధీనంగా కొనసాగుతోంది. రవాణా సౌకర్యాలు అంతంత మాత్రమే. వివిధ కారణాలతో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం లేదు. ఈ నేపథ్యంలో ఉపాధి లేక గ్రామాలకు గ్రామాలువలసలుపోతున్నారు. రాష్ట్రవిభజన హామీల్లో భాగంగా రాయలసీమకు రావాల్సిన నిధులు కేంద్రం ఇవ్వడం లేదు. అభివృద్ధికానరాక ప్రజల్లో అసంతృప్తి పెరిగిపోతున్నది. ముఖ్యమంత్రి చొరవ తీసుకొని కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రాబట్టివెనుకబడినరాయలసీమఅభివృద్ధికిప్రత్యేకదృష్టి పెట్టాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ర్యాగింగ్‌కు పాల్పడడం దురదృష్టకరం

రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో ర్యాగింగ్ మళ్లీ వెలుగుచూడటం ఆందోళనకర విషయం. కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో కింది తరగతివారిని శారీరకంగా, మానసికంగా పైతరగతి విద్యార్థులు వేధిస్తూ పైశాచిక ఆనందం పొందడం దురదృష్టకరం. ఇలాంటి ఘటనలు శంకర్ పల్లి రాజేంద్రనగర్, బాసర ఆర్జీయూకేటీలో ఈ నెలలోనే మూడు చోటు చేసుకోవడం ర్యాగింగ్ తీవ్రత ఎలా ఉందో అద్దం పడుతోంది. దీన్ని కట్టుదిట్టం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాలు కఠినంగా అమలు చేయాలి. ర్యాగింగ్‌కు పాల్పడినవిద్యార్థులను ఎక్కడా చదువుకోకుండా జీవితకాలం నిషేధం విధించాలి. ఏ విద్యాసంస్థల్లో చేర్చుకోకుండా ఆదేశాలివ్వాలి. అంతేకాకుండా విచారణ జరిపి జైలు శిక్ష, జరిమానా బేషరతుగా విధించాలి.

-టి. గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### కాలుష్యాన్ని అరికట్టాలి

తీర ప్రాంతాల్లో ఇష్టానుసారం ఏర్పాటు చేస్తున్న పలు ఫార్మా కంపెనీలు రసాయన వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెడుతుండడం వల్ల మత్స్య సంపద నశించిపోతుంది. తద్వారా మత్స్యకారుల జీవనానికి విఘాతం ఏర్పడుతుంది. పట్టణాల్లో చెత్తాచెదారాన్ని, ప్లాస్టిక్ వ్యర్థాలను టన్నుల కొద్దీ ట్రాక్టర్ల ద్వారా తెచ్చి నిత్యం సముద్రాలలో పడివేయడంతో సముద్రజలాలు కాలుష్యం అవుతున్నాయి. నీటికాలుష్యం వల్ల ప్రజలు కూడా అస్వస్తతకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సముద్రజలాల కాలుష్యం అరికట్టాలి.

-ఎన్.శివరాం, నెల్లూరు

### రహదారి మీద ధాన్యం ఆరబోత

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ఉన్న ప్రధాన రహదారులు, వివిధ పట్టణాలు, నగరాలు, మండలాలను కలిపే రహదారుల మీద వ్యవసాయ దారులు ధాన్యం ఆరబోసి, వాని పక్కన బండరాళ్లు పెడుతుండడంతో ఆయా మార్గాలగుండా ప్రయాణించేవారు ప్రమాదానికి గురిఅవుతూ, మరణించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. తాజాగా హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం శనిగరం గ్రామం వద్ద రోడ్ మీద ధాన్యం ఆరబోయడంఅదేమార్గంలో కార్‌లో ప్రయాణిస్తూ నలుగురు మరణించిన ఘటన అందరినీ కలచి వేసింది. అలాగే ప్రతీరోజూ ఏదో ఒకచోటఇలాంటి సంఘటనలు జరుగుతూ ఉన్నాయి. రాత్రివేల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఏ సీజన్‌లో వేసే పంటను ఆ సీజన్‌లో రోడ్ల మీద ఆరబోస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు, పోలీసు శాఖ స్పందించి రైతులు ధాన్యాన్ని ఆరబోయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### పాలకపక్షాలను విమర్శించడమే పని

పాలక పక్షాలు ఏం చేస్తున్నా ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ప్రతినిత్యం అవి తు.చ తప్పకుండా పనిచేస్తున్నాయి. అయితే అధికార పార్టీని తిడుతూ కూర్చోవడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగదుపైగా వారికి రాజకీయ నాయకులపై చులకనభావం కలుగుతుంది. వారిని అసహ్యించుకుంటారు. అయితే వారు ఏవీ పట్టించుకోరు. అధికార పక్షాన్ని విమర్శించటమే తమ పని అన్నట్టుగా ప్రవర్తిస్తారు. తమలో మార్పు తెచ్చుకునే ప్రయత్నంచేయరు. రాష్ట్రంలోను, దేశంలోను ఉన్న ప్రతిపక్షాల లక్ష్యం ఒక్కటే. అది పాలక పక్షాలను విమర్శించడమే.

-మిథునం, హైదరాబాద్

### ఆర్టీసీ బస్సుల్లో డిజిటల్ సేవలు


ప్రస్తుత కాలానికి అనుగుణంగా ఆర్టీసీ డిజిటల్ బాటపట్టింది. ఇప్పటివరకు ప్రయాణికులు ప్రయాణసమయంలో కండక్టర్‌కు నగదు చెల్లించి టికెట్ తీసుకోవాల్సి ఉండేది. చిల్లర సమస్యతో ప్రయాణికులు, కండక్టర్లు ఇబ్బందులు పడేవారు. పెద్ద నోటు ఇస్తే కండక్టర్లు టిక్కెట్ వెనకాల చిల్లర రాసి తర్వాత ఇచ్చేవారు. చిల్లర తీసుకోవడం మరిచిపోయి వెళ్లడం జరిగేది. ఇప్పుడు డిజిటల్ చెల్లింపులకు అనుకూలంగా కండక్టర్లకు కొత్త టిమ్స్ అందచేశారు. జేబులో డబ్బులు లేకపోయినప్పటికీ మొబైల్, ఎటిఎం కార్డు, ఖాతాలో నగదు ఉండే చాలు. గూగుల్, ఫోన్‌పే, పేటిఎం ద్వారా డబ్బులు చెల్లించి టికెట్ పొందేవిధంగా కొత్తటిమ్స్ అందుబాటులోకి వచ్చాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# దేశంలో పెరుగుతున్న ఊపిరితిత్తుల కేన్సర్!

**రెండేళ్లలో 5.2శాతం పెరిగిన రోగులు**



**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** భారత్‌లో ఊపిరితిత్తుల్లో కేన్సర్‌సోకిన రోగులసంఖ్య గణనీయంగా పెరుగుతోంది. దక్షిణాదిరాష్ట్రాల్లో కేవలం ఒక్క తెలంగాణలోనే తక్కువగా కేన్సర్ కేసులునమోదయ్యాయి. పార్లమెంటులో కేంద్ర వైద్యఆరోగ్యశాఖ వెల్లడించిన వివరాలప్రకారంచూస్తే 2020లో 98,278 కేసులునమోదయ్యాయి. అదే 2022లో 1,03,371 కేన్సర్‌కేసులు నమోదయినట్లు తేలింది. మహిళలు, పురుషుల్లో ఈ ఏడాది ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే 2,10,958 కేసులు గుర్తించినట్లు కేంద్రం పార్లమెంటులో వెల్లడించింది. లక్షద్వీప్ మినహా మరెక్కడా కేసులు తగ్గుతున్నట్లులేదని ఆరోగ్యశాఖ వివరించింది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, బీహార్ రాష్ట్రాల్లో అత్యధికశాతం ఊపిరితిత్తుల కేన్సర్ కేసులు నమోదయ్యాయి. ఎక్కువగా 40 నుంచి 64 ఏళ్ల మధ్య వయసువారిలోనే ఈ కేన్సర్ లక్షణాలు కనిపిస్తున్నాయి. దేశవ్యాప్తంగా డచిన రెండేళ్లలో చూస్తే ఐదుశాతం పెరిగినట్లు కేంద్రం వెల్లడించింది. ముందుసంవత్సరంకంటే 34వేలకేసులు పెరిగినట్లు తేలింది. దక్షిణాదిరాష్ట్రాల్లో ఎక్కువగా తమిళనాడులో ఉన్నాయి. ఆ తర్వాత కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళల్లో ఉన్నాయి. ఐసిఎంఆర్, జాతీయ క్యాన్సర్ రిజిస్ట్రీస్ కింద ఈ వివరాలను సేకరించింది. ఉత్తరప్రదేశ్ తర్వాత మహారాష్ట్రలో 1,21,717 కేసులు వచ్చాయి. ఆతర్వాత పశ్చిమబెంగాల్‌లో 1,13,851కేసులు ఉన్నాయి. బీహార్‌లో 1,09,274 కేసులు వెలుగుచూసినట్లు తేలింది. తమిళనాడులో 95,536, కర్ణాటకలో 90,349, ఆంధ్రప్రదేశ్‌లో 73,536, కేరళలో 59,143 కేసులు వచ్చాయి. 2019నుంచి ఈ రాష్ట్రాల్లో ఊపిరితిత్తులకేన్సర్ పెరుగుతూ వస్తోంది. దక్షిణాదిరాష్ట్రాలన్నింటిలోను తెలంగాణలో తక్కువ కేసులు వచ్చాయి. 2019లో తెలంగాణలో 46,464 కేసులు వచ్చాయి. 2020లో 47,620 కేసులు పెరిగాయి.

2021లో 48,775 కేసులున్నట్లు కేంద్రం పార్లమెంటులోప్రకటించింది. పురుషుల్లో 40 ఏళ్లు దాటినతర్వాత ఊపిరితిత్తుల కేన్సర్ అనేది సర్వసాధారణంగా వస్తోందని మహిళల్లో అయితే బ్రెస్ట్ కేన్సర్ ఎక్కువ సోకు తున్నట్లు ఐసిఎంఆర్ వెల్లడించింది.

# గడ్డకట్టే చలిలోనూ టీషర్ట్‌తోనే రాహుల్ యాత్ర!



**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** ఎఐసిసి మాజీ అధ్య క్షుడు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు రోజురోజుకూ ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో సోమవారం ఆయన యాత్రసం దర్భంగా ఢిల్లీలో ఆసక్తికర వ్యాఖ్యలుచేసారు. ప్రస్తుతం హర్యానానుంచి ఢిల్లీచేరుకన్న యాత్రకు తొమ్మిదిరోజుల బ్రేక్ ఇచ్చారు. ఈసందర్భంగా మహాత్మాగాంధీ, మాజీ ప్రధానులు జవహర్‌లా ల్‌నెహ్రూ, లాల్ బహదుర్‌శాస్త్రి, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, అటల్‌బిహారీ వాజ్‌పేయి లసమా ధులను సందర్శించిన రాహుల్ వారికి నివాళుల ర్పించారు. ఎముకలు కొరికే చలిలోనూ టీషర్ట్ ధరించి పాదరక్షలు లేకుండా ఒట్టి కాళ్లతోనే ఆయన సమాధుల వద్దకువెళ్లడంపై వెల్లువెత్తిన కేడర్‌సందేహాలను ఆయన నివృత్తిచేసారు. అలాగే అధికార బిజెపి విమర్శలు ఛలోక్తులకుసైతం చెక్‌పెట్టారు. రైతులు, కార్మికులు, పేద పిల్లలను ఇలా ఎందుకు అడగలేదు. చలినుంచి రక్షించే వెచ్చటి బట్టలు, ప్రాథమిక వస్తువులు కొనుగోలు చేయనివారిగురించి ఎప్పుడైనా ఆలోచించారా రాహుల్‌నే ఎందుకు ప్రశ్నించారు. సుమారు 2800 కిలోమీటర్లు నడిచానని, ఏమంత పెద్ద విషయం కాదని, వాస్తవానికి వ్యవసాయంచేసే రైతులు, కూలీలు, పరిశ్రమల్లోపనిచేసే కార్మికుల రోజూ చాలాదూరం నడుస్తారని, కష్టపడతారని చెప్పారు. ఈ యాత్రలో అన్ని వర్గాలప్రజలను కలు సుకు న్నానని రాహుల్ బదు లిచ్చారు. బిజెపి ఆర్ఎస్ఎస్‌లు దేశంలో భయాన్ని వ్యాప్తి చేస్తు న్నాయని, కానీ నాకు యాత్ర ప్రారంభించిన పుడూ ప్రజల్లో ద్వేషం ఉంటుందని భయ పడ్డానని, టీవీ చూస్తేనాలు కేవ లం హిందూ ముస్లిం అనేదే కనిపిస్తోంది వినిపిస్తోందని, కానీ దేశప్రజల్లో అలాంటి విద్వేషాలు లేవని అయాన అన్నారు. గడ్డ కట్టేచలి లోనూ రాహుల్‌కేవలం టీషర్ట్ మాత్రమే ధరించి బయటకు వస్తున్నారు. 52ఏళ్లవయసులో రాహుల్ 25 ఏళ్ల యుకు డిలా ఉత్సాహంగా నడుస్తున్నారని పార్టీ నేతలు ఆయన్ను ప్రశంసించారు.

## బీహార్ మాజీ సిఎం లాలూకు సిబిఐ షాక్

### రైల్వే కుంభకోణం కేసులో మళ్లీ దర్యాప్తు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 26:** ఆర్‌జెడి అధినేత లాలూప్రసాద్ యాదవ్‌కు సిబిఐ మరోసారి షాకిచ్చింది. పాత కేసునొకదానిని తిరగతోడింది. యుపిఎ 1 హయాంలో లాలూ కేంద్రమంత్రిగా ఉన్న సమయంలో రైల్వే ప్రాజెక్టుల కేటాయింపుల్లో అవినీతి జరిగిందన్న ఆరోపణలున్నాయి. ఈ అంశంలో సిబిఐ 2018లో దర్యాప్తు ప్రారంభించింది. 2021లో దర్యాప్తును ముగించింది. ఈ కేసులో లాలూతోపాటు ఆయన కుమారుడు తేజస్వీయాదవ్, కుమార్తెలు చందాయాదవ్, రాగిణియాదవ్ నిందితులుగా ఉన్నారు. ఇటీవల బీహార్ సిఎం నితీశ్‌కుమార్‌కు చెందిన జెడియుతో ఆర్‌జెడి పొత్తు పెట్టుకున్నందునే ఈ కేసును సిబిఐ తిరగతోడిందన్న విమర్శలొ స్తున్నాయి. ఈ ఏడాది ఆగస్టులో బిజెపితో బంధం తెంచుకున్న నితీశ్. ఆర్‌జెడి, కాంగ్రెస్ కూటమితో కలిసి ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. తేజస్వీయాదవ్‌ను ఉప ముఖ్యమంత్రిగా నియమించారు. లాలూ ఇప్పటికే దాణా కుంభకోణం కేసులో శిక్ష అనుభవిస్తున్నారు. అయితే, అనారోగ్య కారణాలతో ఆయన బెయిల్‌పై బయట ఉన్నారు. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స కోసం సింగపూర్ వెళ్లారు. అక్కడ ఆయన కుమార్తె కిడ్నీ దానం చేయడంతో శస్త్ర చికిత్స జరిగింది.

## బీహార్‌లో నలుగురు విదేశీయులకు కరోనా

**పాట్నా,డిసెంబర్ 26:** బీహార్‌లో నలుగురు విదేశీ యులకు కరోనా సోకినట్లు తేలింది. గయ విమా నాశ్రయంలో నిర్వహించిన ఆర్‌టిపిసిఆర్ పరీక్షల్లో వారికి పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. బౌద్ధ గురువు దలైలామా నెలరోజులపాటు బోధ్‌గయలో ఉండనుండటంతో ఆయన్ని కలిసేందుకు విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆ ప్రాంతానికి వస్తున్నారు. ఈ క్రమంలో ఆ రాష్ట్ర వైద్యశాఖ ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. గయ ఎయిర్‌పోర్టు, రైల్వేస్టేషన్ లాంటి కీలకప్రాంతాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పా టు చేసింది. ఆదివారం జలుబు, దగ్గుతో బాధపడుతున్న 33మందిని పరీక్షించగా నలుగురికి పాజిటివ్ తేలింది. వారు ఇంగ్లాండ్, మయన్మార్ వాసులని ప్రాథమికసమాచారం. అందులో ముగ్గురిని గయలో ఐసోలేషన్‌లో ఉంచారు. మరో వ్యక్తిఢిల్లీకి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. దాంతో, ఆ రాష్ట్ర అధికారులు అప్రమ త్తమయ్యారు.

## చైనా నుంచి బెంగళూరు వచ్చిన వ్యక్తికి కరోనా..

**బెంగళూర్, డిసెంబర్ 26:** ఆదివారం చైనా నుంచి బెంగళూర్‌లోని కెంపెగౌడ విమానాశ్ర యానికి చేరుకున్న వ్యక్తికి కరోనా పాజిటివ్‌గా తేలింది. ప్రస్తుతం ఆ వ్యక్తిని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి ఐసోలేషన్‌లో ఉంచినట్లు వైద్యాధికా రులు తెలి పారు. బాధితుని కొవిడ్ నమూనాను జీనోమ్ సీక్వెన్సింగ్‌కు పంపారు. చైనాలో కరోనా విజృం భిస్తున్న విషయం తెలిసిందే. దాంతో, అక్కడి నుంచిభారత్‌కు వచ్చినవారిలో ఎవరికైనా పాజి టివ్ తేలితే, వైరస్ ఏవేరియంట్‌దో గుర్తించేం దు కు జీనోమ్ సీక్వెన్సింగ్‌కు పంపిస్తున్నారు. చైనా ప్రభావంతో ఇప్పటికే బ్రెజిల్, అమెరికా, జపాన్, దక్షిణకొరియాల్లో కరోనా కేసులుపెరుగుతున్నాయి.

## మేఘాలయ, త్రిపుర, నాగాలాండ్ రాష్ట్రాలకు పరిశీలకులను నియమించిన కాంగ్రెస్ పార్టీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** వచ్చే యేడాది మొదట్లో మేఘాలయా, త్రిపుర, నాగాలాండ్ రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పరిశీల కులను కాంగ్రెస్ పార్టీ సోమవారం నియమించింది. ఈ మూడు రాష్ట్రాలకు సీనియర్ పరిశీలకుడిగా పార్టీ ఎంపి ముకుల్‌వాస్నిక్‌ను నియమించింది. ఒక్కోరాష్ట్రానికి ఇద్దరు పరిశీలకులను పార్టీ నియమించింది. 2023లో మూడు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం సీనియర్ పరిశీలకుడు, పరిశీలకులను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నియమించారని, వీరి నియామకం వెంటనే అమలులోకి వస్తుందని పార్టీ ఓ ప్రకటనలో పేర్కొన్నది. ఈ మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కోసం సీనియర్ పరిశీలకుడిగా రాజ్యసభ ఎంపి ముకుల్ వాస్నిక్‌ను పార్టీ నియమించగా, మేఘాలయలో ఎన్నికల పరిశీలకులుగా కేరళకు చెందిన పార్టీ ఎంపి బెన్నీ మెహనాన్, మాజీ ఎంపి జెడి శీలంను నియమించింది. అలాగే ఇద్దరు ఎంపిలనునాగాలాండ్ రాష్ట్రానికి పరిశీలకులుగా గోవామాజీ ముఖ్యమంత్రి ఫ్రాన్సిస్కో సర్దిన్హా, కె.జయకుమార్ నియమించగా, త్రిపుర అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీ ఎంపి అబ్దుల్ ఖలేఖా, కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ శాఖకు చెందిన నాయకుడు అర్విందర్‌సింగ్ లవ్లీలను పరిశీలకులుగా నియ మించింది. వచ్చే యేడాది మొదట్లో ఈ మూడు ఈశాన్య రాష్ట్రాల అసెం బ్లీలకు ఎన్నికలు జరగనున్నాయని, ఆయా రాష్ట్రాల్లో అధికారంలోకి రావా లని కాంగ్రెస్ పార్టీ కృతనిశ్చయంతో ఉన్నది.

## బిజెపిలో ప్రకంపనలు సృష్టిస్తున్న రాహుల్ ప్రసంగాలు

### తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్



**చెన్నై, డిసెంబరు 26:** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై ప్రశం సల వర్షం కురిపించారు తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్. భారత్ జోడో యాత్రలో రాహుల్ స్పీచ్‌లు చూసి కొందరు భయంతో వణికిపోతున్నారని అన్నారు. ఆయన ప్రసంగాలు చూస్తుంటే జవహర్‌లాల్ నెహ్రూ గుర్తుకు వస్తున్నారని కొనియాడారు. నెహ్రూ,గాంధీల వారసలు మాట్లాడుతుంటే గాడ్సే భక్తులకు మండుతోందని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ తన స్పీచ్‌లలో ఎన్నికలపరమైన రాజకీయాల గురించి, సిద్ధాంతపరమైన రాజకీయాల గురించి ప్రస్తావిస్తున్నారనని స్టాలిన్ పేర్కొన్నారు. ఈ ప్రసంగాలు చూసి కొన్ని పార్టీలు భయడపతున్నాయన్నారు. భారత తొలి ప్రధాని నెహ్రూ నిజమైన ప్రజాస్వామ్యవాది అని స్టాలిన్ అన్నారు. కానీ ప్రస్తుత బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని విస్మరిస్తోందని ధ్వజమెత్తారు. ప్రభుత్వ సంస్థలను అమ్మేస్తోందని, పార్లమెంటులో ప్రతిపక్షాలు మాట్లాడటానికి కూడా అనుమతించకుండా గొంతు నొక్కుతోందని మండిపడ్డారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లోనే భారత్, చైనా బలగాల ఘర్షణ విషయంపై చర్చ జరపాలని ప్రతి పక్షాలు పట్టుబట్టగా బిజెపి నిరాకరించింది. సభ్యులుసభలో ఆందోలనలు చేయడంతో రోజూ వాయిదాల పర్వాన్నే కొనసా గించింది. ఈ నేపథ్యంలోనే శీతాకాల సమావేవాలను ఆరురోజులు ముందుగానే ముగించింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 194, మృతులు జీరో

### దేశంలో మొత్తం బాధితులు 4,46,77,302

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొన సాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 194 కేసులు నమోదయ్యాయి. మృతి లేదు. ఇప్ప టివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,77,302కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,43,179 మంది కోలుకోగా 3428మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందు తున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కార ణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,695కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 81,36,511కిచేరగా, 79,87, 948మంది వరకు కోలుకున్నారు. 1,48,415 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 68,28,053కి చేరింది. అందులో 67,55,106మంది కోలుకున్నారు. 71,550 మందిమరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,798కి చేరింది. అందులో 40,30,270 మంది కోలుకున్నారు. 40,307 మంది మరణిం చారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,358కి చేరింది. అందులో 35,56.262 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## 66.19 కోట్లకు పెరిగిన ప్రపంచదేశాల వైరస్ బాధితులు

### 66.86 లక్షలకు చేరిన మరణాలు

**జెనీవా, డిసెంబరు 26:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. రోజురోజుకూ చిన్నదేశాల్లో మరింతగా కలవరం పెరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా సోమవారం నాటికి 66.19 కోట్లమందికి కరోనాసోకి 66. 86 లక్షలమంది చనిపోయారు. మరో 38,699 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 63.44 కోట్లకుపగైఆ నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.24 కోట్లమందికికరోనాసోకి 19.78 లక్షలమంది చనిపోయారు. మరో7867 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 23.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 41.86 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.10 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 15.76 లక్షలమందిచనిపోయారు. మరో 9240 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.58 కోట్లకుపైగా నమో దుకాగా మరో 35.82 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.55 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 15.09 లక్షలమంది చనిపో యారు. రికవరీలు 19.30 కోట్లకుపైగా నమో దుకాగా మరో 1.10 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తు న్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.65 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.40 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.40 కోట్లకుపైగా నమో దుకాగా మరో 12.15 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితు లుంటే వారిలో 2,58,322 మందిచనిపోయారు.

# సంకుచిత ధోరణులు వీడాలి

## గురుగోబింద్‌సింగ్ సాహసాలు స్ఫూర్తిదాయకం

### వీర్‌బల్ దివస్‌లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** సంకుచితతత్వం, ధోరణులనుంచి బయట పడాలని, కాలమానంతో పరుగులు తీస్తూ దేశాన్ని కొత్త విజయశిఖరాలవైపు తీసు కువెళ్లాలని ప్రధానిమోడీ విజ్ఞప్తి చేసారు. దేశం ఇపుడు అమృత్‌కాల్‌లో కొనసాగుతోందని, ఇందుకు అనుగుణంగా అన్నివర్గాల ప్రజలు ఉన్నతశిఖరాలకు చేరుకునేదిశగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. వీర్‌బల్ దివస్ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోడీ మాట్లాడుతూ ఒకవైపు ఉగ్రవాదం, మరోవైపు ఆధ్యాత్మికత, ఒకవైపు మతపరమైన హింస, మరోవైపు ఉదారవాదం, ఓవైపు లక్షలాది బలగాలు ఉన్నా మరోవైపు సహసాంతో చలించని వీర్‌షాహిబ్‌జాదేలున్నారని మోడీ పేర్కొన్నారు. వీర్‌బల్ దివస్ సందర్భంగా మతవిశ్వాసాన్ని కాపాడుతూ తమ ప్రాణాలను అర్పించిన గురుగోవింద్‌సింగ్ కుమారులు జోరావర్‌సింగ్; ఫతేసింగ్‌లకు ఆయన సోమవారం ఘనంగా నివాళు లర్పించారు. ఈసందర్భంగా మోడీ మాట్లాడుతూ దేశం ప్రస్తుతం అమృత కాల్‌లో నడుస్తోందని దేశ ప్రజలంతా అభివృద్ధివైపు ముందుకు సాగాలని మోడీ కోరారు. ముఘల్‌చక్రవర్తులకాలంలో ఔరంగజేబు ఆతని ప్రజలు కత్తి ఆధారంగా గురుగోవింద్‌సింగ్ పిల్లలను మతం మార్చాలని చూసారని, అందుకే ఆతడు ఇద్దరు అమాయక పిల్లలను చంపాలని నిర్ణయించుకున్నాడని మోడీ వెల్లడించారు. ఔరంగజేబు భీభత్సానికి వ్యతిరేకంగా భారత్ దేశాన్ని మార్చాలనే గోవింద్ సింగ్‌ప్రణాళికలు ఆనాడు ఎంత సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్నారో దోహదం చేస్తాయన్నారు. ఇలాంటి పరిణామాలకే ఆనాడు గోవింగ్‌సింగ్ పర్వతంలా నిలి చారని ప్రశంసించారు. జనవరి తొమ్మిదిన గురుగోవింద్‌సింగ్ ఝయంతి సం దర్భంగా డిసెంబరు 26న వీర్‌బల్‌దివస్‌గా పాటిస్తున్నట్లు ప్రధాని ప్రకటించారు. చరిత్రపేరుతోప్రజల్లో న్యూనతాభావాన్ని పెంపొందించే సంస్కరణలు ఇపుడు బోధిస్తున్నారని, వీటికివ్యతిరేకంగా అమృత్‌కాల్‌లో ముం దుకుసాగాలని, భవి ష్యత్తులో భారత్‌ను విజయపథంలోకి తీసుకెళ్లాలని ప్రధాని అన్నారు. పంజాబ్, మహారాష్ట్ర ముఖ్యమంత్రులు హాజరైన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పఠించిన షాబాద్ కీర్తనను ప్రధాని మోడీ ఆలకించారు.

---

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad

**O.A. No. 562 of 2022**

HDFC BANK LIMITED ...Applicant
AND
Mohd Muzfar Hussain ...Defendants

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
**1. Mohd Muzafar Hussain,** S/o. Mohd Gulam Hussain, Age: 46 years; Occ: Business, H. No. 3-1-14, Old Ramanthapur, Near D Mart, Hyderabad, Telangana - 500013. Mobile No. 8247832465. **Also at: Mohd Muzafar Hussain,** S/o. Mohd Gulam Hussain, Age: 46 years; Occ: Business, H. No. 3-1-10, Old Ramanthapur, Near D Mart, Hyderabad, Telangana - 500013. Mobile No. 8247832465.
**2. Aijaz Ghulam Hussain,** S/o. Gulam Hussain, Age: 58 years; Occ: Business, H. No. 3-1-14, Old Ramanthapur, Hyderabad, Telangana - 500013. Mobile No.: 97001 81476. **Also at: Aijaz Ghulam Hussain,** S/o. Gulam Hussain, Age: 58 years; Occ: Business, H. No. 2-51, Venkatapuram, Ghatkesar, Medchal, Hyderabad, Telangana - 500088. ...Defendants

Please take the summons in the above **O. A. No. 562 of 2022** filed by the Applicant for Recovery of money of **Rs. 31,14,112.59 Ps** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** Telugu Daily, Hyderabad District Edition newspaper and posted the matter to **25.01.2023.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
V) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **25.01.2023 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad – 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day **13th Day of December, 2022.**
(By order of the Court)
**Asst Registrar**
**Debts Recovery Tribunal – II, Hyderabad**

---

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad

**O.A. No. 449 of 2022**

HDFC BANK LIMITED ...Applicant
AND
Gudur Santosh Reddy ...Defendant

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
**1. Gudur Santosh Reddy,** S/o. Sanjeeva Reddy Guduru, Age: 40 Years; Occ: Private Service, F. No. 302, H. No. 15-86, Venkateswara Towers, Street No. 3, Amrutha Colony, Hyderabad, Telangana - 500039. Mobile No. 8886665114. **Also at: Gudur Santosh Reddy,** C/o. Teamlease Services Limited, Indusind Bank, Buldg Patik Adda, Begumpet, Hyderabad, Telangana - 500016. Mobile No.: 8886665114 ...Defendants

Please take the summons in the above **O. A. No. 449 of 2022** filed by the Applicant for Recovery of money of **Rs. 27,70,834.98 Ps** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** Telugu Daily, Hyderabad District Edition newspaper and posted the matter to **23.01.2023.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
V) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **23.01.2023 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad – 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day **13th Day of December, 2022.**
(By order of the Court)
**Asst Registrar**
**Debts Recovery Tribunal – II, Hyderabad**

---

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad

**O.A. No. 586 of 2022**

HDFC BANK LIMITED ...Applicant
AND
V. Renuka ...Defendant

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
**1. V. Renuka,** D/o. Gaddamida Chinna Lingappa, Age: 38 years; Occ: Private Service, Balaji Mangalam Dhaba, R/o. 8-5-154/1, Durga Nagar, Kattedan, Rajendranagar, Hyderabad, Telangana - 500005. Mobile No. 9704867642 **Also at: V. Renuka,** M/s. Siddi Vinayaka Enterprises, H. No. 6-3-169, Adarsh Nagar, Aramghar Road, Shivrampally, Near Ramdev Baba Temple, Rajendranagar, Rangareddy, Hyderabad, Telangana - 500077. **Also at: V. Renuka,** R/o. 6-5-63, Babu Reddy Nagar, Near Pochamma Temple, Katedan, Rangareddy Dist, Hyderabad, Telangana - 500077. Mobile No. 9704867642. ...Defendant

Please take the summons in the above **O. A. No. 586 of 2022** filed by the Applicant for Recovery of money of **Rs. 25,59,628.76 PS** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** Telugu Daily, Hyderabad District Edition newspaper and posted the matter to **30.01.2023.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
V) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **30.01.2023 at 10.30a.m.** at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad – 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day **13th Day of December,2022.**
(By order of the Court)
**Asst Registrar**
**Debts Recovery Tribunal – II, Hyderabad**

---

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad

**O.A. No. 587 of 2022**

HDFC BANK LIMITED ...Applicant
AND
Bhukya Shankar ...Defendant

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
**1. Bhukya Shankar,** S/o. Poolu, Age 32 years, Occ; Business, H.No. 14-1-211/621/59/1, Parwathnagar, Allapur, Borabanda, Hyderabad, Telangana - 500018. Mobile No. 9866263302. **Also at: Bhukya Shankar,** C/o. 1st Stop Facility Services, R/o. 8-3-231/B/11, Sri Krishna Nagar, Yousufguda, Hyderabad, Telangana - 500045, Mobile No.: 98662 63302. ...Defendant

Please take the summons in the above **O. A. No. 587 of 2022** filed by the Applicant for Recovery of money of **Rs. 23,59,512.69 Ps** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** Telugu Daily, Hyderabad District Edition newspaper and posted the matter to **30.01.2023.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
V) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **30.01.2023 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad – 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day **13th Day of December, 2022.**
(By order of the Court)
**Asst Registrar**
**Debts Recovery Tribunal – II, Hyderabad**

---

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad

**O.A. No. 588 of 2022**

HDFC BANK LIMITED ...Applicant
AND
V Rama Rao Bandaru ...Defendant

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
**1. V. Rama Rao Bandaru,** S/o. Peddulu Bandaru, Age: 34 years; Occ: Private Service, F. No. G-3, P. No. 163, Bommarillu Homes, Srinivas Nagar Colony, Nizampet, Hyderabad, Telangana - 500090. Mobile No.: 9000110329. **Also at: V. Rama Rao Bandaru,** S/o. Peddulu Bandaru, Age: 34 years; Occ: Private Service, C/o. International Specialty Products in Block C, 7th Floor, Divya Sree Omega, Kothaguda, Serilingampally, Kondapur, Hyderabad, Telangana - 500032. Mobile No. 90001 10329. **Also at: V. Rama Rao Bandaru,** S/o. Peddulu Bandaru, Age: 34 years; Occ: Private Service, R/o. 1-105-5, LIG 11-162, Housing Board Colony, Radepalligudem, West Godavari, Andhra Pradesh - 534101, Mobile No. 7569539158. ...Defendant

Please take the summons in the above **O. A. No. 588 of 2022** filed by the Applicant for Recovery of money of **Rs. 27,89,339.49 Ps** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** Telugu Daily, Hyderabad District Edition newspaper and posted the matter to **30.01.2023.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **30.01.2023 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad – 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day **13th Day of December,2022.**
(By order of the Court)
**Asst Registrar**
**Debts Recovery Tribunal – II, Hyderabad**

---

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad

**O.A. No. 589 of 2022**

HDFC BANK LIMITED ...Applicant
AND
Carlos Marcelo Cardenas Becerra ...Defendant

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
Carlos Marcelo Cardenas Becerra, S/o. Carlos Cardenas, Age 57 Years; Occ: Private Service, B 504, Golf Edge Residency, Financial District, Golf Edge, Near Wipro Circle, Hyderabad, Telangana - 500032, Mobile No. 92054 21312. **Also at:** Carlos Marcelo Cardenas Becerra, S/o. Carlos Cardenas, Age 57 Years; Occ: Private Service, C/o. Interglobe Aviation Limited, RGI International Airport, Shamshabad, Hyderabad, Telangana - 500035, Mobile No.: 92054213212. ...Defendant

Please take the summons in the above **O. A. No. 589 of 2022** filed by the Applicant for Recovery of money of **Rs. 28,39,128 Ps** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** Telugu Daily, Hyderabad District Edition newspaper and posted the matter to **30.01.2023.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
V) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **30.01.2023 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad – 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day **13th Day of December, 2022.**
(By order of the Court)
**Asst Registrar**
**Debts Recovery Tribunal – II, Hyderabad**

---

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad

**O.A. No. 583 of 2022**

HDFC BANK LIMITED ...Applicant
AND
Mohammed Hameed Uddin ...Defendant

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
**1. Mohammed Hameed Uddin,** S/o. Late: MD Rashhed Uddin, Age: 60 Years; Occ: Private Service, H. No. 18-8-244/D/46/A/1, Fatheshah Nagar, Imadhiya Function Hall, Hyderabad, Telangana - 500059. Mobile No.: 93902 78433. **Also at: Mohammed Hameed Uddin,** S/o. Late: MD Rashhed Uddin, Age: 60 Years; Occ: Private Service, C/o. TS GENKO, Unit 2, SEZ Unit Infocity, Khairathabad, Hyderabad, Secunderabad, Telangana - 500004. Mobile No.: 93902 78433. ...Defendant

Please take the summons in the above **O. A. No. 583 of 2022** filed by the Applicant for Recovery of money of **Rs. 23,74,937.48 Ps** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** Telugu Daily, Hyderabad District Edition newspaper and posted the matter to **30.01.2023.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
V) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **30.01.2023 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad – 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day **13th Day of December, 2022.**
(By order of the Court)
**Asst Registrar**
**Debts Recovery Tribunal – II, Hyderabad**

---

**FORM NO.**
**[See Regulation 33(2)]**
By Regd. A/D, Dasti failing which by Publication

**OFFICE OF THE RECOVERY OFFICER-I/II DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)**
1st Floor, Triveni Complex, Abids, Hydeabad 500 001

**NOTICE FOR SETTLING A SALE PROCLAMATION UNDER RULE 53 OF THE SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961 READ WITH THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993.**

**RC/730/2019** **26-12-2022**

**HDFC BANK**
**Versus**
**MS MAK V ASSOCIATES and Others**

To
**(CH 1)** HDFC BANK LTD, Departmental of Spl. Operational, H.No. 6-3-246/A, 4th Floor, Desk No.1074, (Beside Virinchi Hospital), Khaitabad Mandal, Hyderabad.
**(CD 1)** M/s. Mak V Associates, Rep by its Proprietor, Kishore Babu Vallabhaneni, C-2, Behind Toyota Showroom, Industries Estate, Sanathnagar, Hyderabad -500018, Telangana,
**Also At:**
H.No.167/168, Vijayasai Residency, Hyder Nagar, KPHB, Kukatpally, Hyderabad - 500072.
**(CD 2)** SRI KISHORE BABU VALLABHANENI, S/o V. Sambasiva Rao, Occ: Business, H.No.167/169, Vijaya Sai Residency, Hyderabad, KPHB Kukatpally, Hyderabad - 500072, Telangana.

Whereas you the **MS MAK V ASSOCIATES** and Another was ordered by the Presiding Officer of DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2) who had issued the Recovery Certificate dated **22/11/2019** in **OA/232/2019** to pay to the Applicant Bank(s)/Financial Instution(s) Name of applicant, the sum of **Rs 1,78,08,702.57 (Rupees One Crore Seventy Eight Lakhs Eight Thousand Seven Hundred Two And Paise Fifty Seven Only)** along with pendentellite and future interest @12% w.e.f. 23.11.2019 till realization and costs of **Rs 0 ( Only )**, and whereas the said has not been paid the undersigned has ordered the sale of undermentioned immovable
Immoveable property.

**2.** You are hereby informed that the **12/01/2023 at 10.30 A.M.** has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attached to the said properties or any portion thereof.

**Specification of property**

Flat admeasuring 600 sqft. situated at Sahurudaya Apartments, bearing Flat No. 203, 2nd Floor, H.No. 3-5-82/51, Old H.No. 5-82/51 on Plot No. 28 in Survey Nos. 150 & 151/1 situated at Chaitanya Nagar, Opp: Anupama Hospital, V V Nagar, Baghameer Village, GHMC, Kukatpally Circle, Balanagar Mandal, Rangareddy District, PIN 500 072 belongs to Defendant No.2 and **bounded by:** East: Flat No. 201 and 202, West: Open to Sky, North: Open to Sky, South: Open to Sky.

Given under my hand and the seal of the Tribunal, on this date: **26/12/2022.**

**Recovery Officer**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2)**

## యువతి ప్రాణాలను నిలిపిన పర్సు!

బస్సులో పర్సు మరిచిపోయిన ప్రయాణికురాలు

సకాలంలో స్పందించిన కండక్టర్‌కు ఆర్టీసి ఎండి సజ్జనార్ అభినందన

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు ప్రాంతం.. ఓ యువతి ఆర్టీసి బస్సు ఎక్కి సికింద్రాబాద్ జెబిఎస్‌లో దిగింది. ప్రయాణికులందరూ దిగిపోయాక.. బస్సులో ఓ పర్సు ఉండటాన్ని కండక్టర్ రవీందర్ గమనించారు. అది ఎవరిదో తెలుసుకోవడానికి పర్సును తెరిచి చూస్తే... అందులో రూ.403తో ఓలేఖ దొరికింది. తనకు పెళ్లి చేసుకోవడం ఇష్టం లేదని ..అందుకే చనిపోవాలను కుంటున్నానని ఆ లేఖలో రాసి ఉంది. దీంతో ఆ కండక్టర్.. యువతి పర్సులో ఆధార్‌కార్డు ఉండటంతో వెంటనే యువతి విషయాన్ని ఆయన ట్విటర్ ద్వారా ఆర్టీసి ఎండీ సజ్జనార్ దృష్టికి తీసుకెళ్లారు. సుసైడ్ లేఖ, ఆధార్‌కార్డు ఫోటోలను షేర్ చేశారు. దీంతో ఎండీ తక్షణం స్పందించి.. ఆ యువతిని గుర్తించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆర్టీసి ఎస్సై దయానంద్ మారేడ్‌పల్లి పోలీసుల సహాయంతో ఎట్టకేలకు ఆమెను గుర్తించి కుటుంబికులకు అప్పగించారు. ఈ సందర్భంగా సకాలంలో స్పందించి యువతి ప్రాణాలను కాపాడిన సిబ్బందితోపాటు కండక్టర్ రవీందర్‌ను చైర్మన్ బాజిరెడ్డిగోవర్ధన్, ఎండి సజ్జనార్ అభినందిస్తూ ట్వీట్ చేశారు.

## పెద్దల కమీషన్ల కోసమే తప్ప పథకాలలో చిత్తశుద్ధిలేదు



పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** రైతులకు 24గంటల కరెంటు 15 గంటలు అయిందని, పెద్ద కమీషన్ల కోసమే తప్ప పథకాలలో చిత్తశుద్ధి లేని ఫలితం ఇది అని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. భగీరథ కార్మికులకు జీతాలు ఇవ్వలేక కుంటుపడు తుందన్నారు. కెసిఆర్ తొమ్మిదేళ్ల పాలన దుష్ఫలితాలు ఒక్కొక్కటిగా బట్ట బయలు అవుతున్నాయని అన్నారు. ఈమేరకు రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు.

## మళ్లీ పాల ధర పెంచిన మదర్ డెయిరీ

నేటి నుండి రూ.2 పెంపు

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** పెట్టుబడి ఖర్చులు పెరగడంతో పాల ధరను లీటరుకు 2 రూపాయల చొప్పున పెంచాలని మదర్ డెయిరీ నిర్ణయించింది. ఈ పెంచిన ధరలు మంగళవారం నుండి అమల్లోకి రానున్నాయి. ప్రముఖ పాల సరఫరాదారుల్లో ఒకటైన మదర్ డెయిరీ ఈ ఏడాది పాల ధరలను పెంచడం ఇది ఐదోసారి. మదర్ డెయిరీ ఫుల్ క్రీమ్ పాల ధరను లీటరుకు 2 రూపాయల చొప్పున పెంచడంతో అది 66 రూపాయలకు చేరింది. టోన్డ్ మిల్క్ రేటు లీటరుకు 51 రూపాయల నుండి 53 రూపాయలకు, డబుల్ టోన్డ్ మిల్క్ లీటరుకు 45 రూపాయల నుండి 47 రూపాయలకు చేరింది. ఆవు పాటు, టోకెన్ (బల్క్ వెండెడ్) పాల వేరియర్‌ల ధరను మాత్రం పెంచకూడదని మదర్ డెయిరీ నిర్ణయించింది. కాగా పాడి రైతుల నుండి కంపెనీకి ముడి పా సేకరణ వ్యయం పెరగడమే ధర పెంపునకు కారణమని మదర్ డెయిరీ యజమాన్యం ప్రకటించింది. ముడి పాల సేకరణ ధరలు గత ఏడాది కంటే దాదాపు 24 శాతం పెరిగాయని పేర్కొంది. పెరిగిన ధరలు ఈ నెల 27వ తేదీ నుండి అమల్లోకి రానున్నట్లు తెలిపింది.

## హైదరాబాద్‌లో డిఆర్ఐ దాడులు.. రూ. 49.77 కోట్ల మెపిడ్రోన్ జప్తు

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని రసాయన పరిశ్రమలో గుట్టుగా తయారవు తున్న ప్రమాదకర రసాయన మాదకద్రవ్యం మెపిడ్రోన్ గుట్టును డిఆర్ఐ అధికారులు రట్టు చేశారు. శివార్లలోని జిన్నారం పారిశ్రామికవాడలో గల రసాయన ల్యాబ్‌లో వీటిని తయారు చేస్తున్నట్లు సమాచారం అందుకున్న డిఆర్ఐ అధికారులు ఈ నెల 21వ తేదీన దాడిచేసి 49.77 కోట్ల రూపాయల విలువ చేసే 4.885 కిలోల మెపిడ్రోన్ మాత్రలను జప్తు చేశారు. ఈ సందర్భంగా ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. కాగా ఈ కేసులో కీలక నిందితుడిని యుపిలోని గోరక్‌పూర్‌లో అరెస్టు చేశారు. ఇతగాడు 60 లక్షల రూపాయలతో పారిపోతుండగా పట్టుకున్నారు. నిందితులను సోమవారం హైదరాబాద్‌లో రిమాండుకు తరలించారు. పట్టుబడ్డ వారంతా ఇంతకు ముందు పలుమార్లు ఇదే తరహా మాదకద్రవ్యాలను తయారు చేస్తూ దొరికిపోయిన వారేనని తేలింది.

## లిక్కర్ అమ్మకాల్లో రికార్డు బ్రేక్

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణలో లిక్కర్ అమ్మకాల్లో రికార్డు బ్రేక్ సృష్టించింది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గత తొమ్మిది నెలల కాలంలో 25,147 కోట్ల రూపాయలకు పైగా మద్యం అమ్మకాలు జరిగాయి. గత ఏడాది ఇదే కాలనికి రాష్ట్రం మొత్తం మీద 21,763 కోట్ల రూపాయల చొప్పున లిక్కర్ అమ్మకాల ద్వారా సమకూరింది. ఈ లెక్కన గత ఏడాది కంటే ఈ సరి 30 శాతం మేర ఆదాయం పెరిగి అదనంగా 3,384 కోట్ల రూపాయలు సమకూరాయి. అత్యధికంగా రాష్ట్రంలోనే రంగారెడ్డి జిల్లాలో 5,841 కోట్ల రూపాయలు మద్యం అమ్మకాలు జరగ్గా, 2,720 కోట్ల రూపాయలతో హైదరాబాద్ జిల్లా రెండో స్థానంలోను, 2,552 కోట్ల రూపాయలతో నల్లగొండ మూడో స్థానంలో నిలిచింది.



అభ్యర్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

## పోలీస్ రిక్రూట్‌మెంట్ విధానంలో గందరగోళం

సిఎం దృష్టికి వెళ్లకుండా అడ్డుకుంటున్నారు: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ఇటీవల జరుగుతున్న పోలీస్ రిక్రూట్‌మెంటన గందరగోళంగా ఉందని గతంలో 3.8మీటర్లు ఉన్న లాంగ్‌జంప్‌ను 4మీటర్లకు పెంచడంతో అభ్యర్థులు తీవ్ర ఇబ్బందుల ఎదుర్కొంటున్నారని కావున గతంలో మాదిరిగానే లాంగ్‌జంప్‌ను నిర్వహించాలని బిసిసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం విద్యానగర్‌లో పలువురు కానిస్టేబుల్ అభ్యర్థులతో కలిసి అభ్యర్థులకు న్యాయం చేయాలని ర్యాలీ నిర్వహించించారు. అనంతరం బిసి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో జరుగుతున్న అవకతవకలపై అభ్యర్థులను చేస్తున్న ఆందోళనలు పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సిఎం దృష్టికి వెళ్లకుండా అడ్డుకుంటుందన్నారు. రన్నింగ్‌లో క్వాలిఫై అయిన అభ్యర్థులకు మెయిన్ ఎగ్జామ్స్ రాయడానికి అవకాశం కల్పించాలన్నారు. అలాగే హైకోర్టు తీర్పు ప్రకారం ఏడు మల్టిపుల్ ప్రశ్నలకు ఏడు మార్కులు కలపాలని డిమాండ్ చేశారు. సిఎం కెసిఆర్ చొరవ తీసుకుని పోలీస్ రిర్రూట్‌మెంట్‌లో జరుగుతున్న పరిస్థితులపై సమీక్షించి అభ్యర్థులను న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

గంజాయి చాకెట్లు అమ్ముతున్న

# అంతర్రాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్ అరెస్టు

### మగ్గం వర్క్ మాటున స్మగ్లింగ్

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మాదకద్రవ్యాల స్మగ్లర్ల ఆగడాలు ఆగడం లేదు. ఇప్పటికే అనేక మంది దేశ, విదేశాలకు చెందిన బడా స్మగ్లర్ల ను పోలీసులు అరెస్టు చేసినా, కొత్తవారు ఈ గోల్‌మాల్ వ్యాపారాలను ఆపడం లేదు. తాజాగా మగ్గం వర్క్ మాటున గంజాయి చాకెట్లను విక్రయిస్తున్న ఓ అంతరాష్ట్ర స్మగ్లర్‌ను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఇతని వద్ద నుంచి 31 కిలోల గంజాయి చాకెట్ల (164 ప్యాకెట్లు)ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టా స్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు సోమవారం మీడియాకు వెల్లడించారు. బిహార్‌లోని సీతామార్హి జిల్లాకు చెందిన మహ మ్మద్ జాఫర్ ఉల్ హక్ (41) పొట్టకూటి కోసం 2015లో హైదరాబాద్‌కు వలసవచ్చి మెహదీపట్నంలోని ఆసిఫ్‌నగర్‌లో గల జేబాబాగ్ ప్రాంతంలో భార్య నలుగురు పిల్లలతో వుంటున్నాడు. తన కుటుంబ పోషణ కోస ం మహిళల జాకెట్లను మగ్గం వర్క్ ద్వారా ఉత్తమంగా తయారు చేసేవాడు. ఇదే క్రమంలో ఈ వ్యాపారం ముసుగులో బిహార్ నుంచి రెండు నెలలకు ఓసారి గంజా యి చాకెట్లను తక్కువ ధరకు ఖరీదు చేసి వాటిని హైదరాబాద్ లో తనకు తెలిసిన వారికి ఒక్కో చాక్లెట్‌ను 20 రూపాయల నుంచి 50 రూపాయలకు అమ్మసాగాడు. కాగా ఇతగాడి గురించి పక్కా సమాచారం సేకరించిన పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఖలీల్ పాషా నేతృత్వంలోని పోలీసు బృందం సోమవారం నాడు జేబాబా గ్‌లోని అతని స్థావరంపై దాడిచేసింది. ఈ సందర్భంగా జాఫర్ ఉల్ హక్ వద్ద 31 కిలోల గంజాయి చాకెట్లు పట్టుబడ్డాయి. ఈ సరుకు ఇటీవలే బిహార్ నుంచి తెప్పిం చినట్లు తేలింది. నిందితుడిని అరెస్టు చేసి, అతని వద్ద వున్న గంజాయి చాకెట్లను జప్తు చేశారు. నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం ఆసిఫ్‌నగర్ పోలీసులకు అప్పగించారు.



గంజాయి చాకెట్లతో దొరికిపోయిన అంతర్రాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్

## సంక్రాంతికి రానుపోను టికెట్‌పై 10 శాతం ఆర్టీసి రాయితీ

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** సంక్రాంతికి ఇతర ప్రాంతాలకు వెళ్లివచ్చే ప్రయాణీకులు రానుపోను ఒకేసారి టికెట్లు బుక్ చేసుకుంటే తిరుగు ప్రయాణంపై 10 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ ఆర్టీసీ) ప్రకటిం చింది. ఈ మేరకు దీనికి సంబంధించి సోమవారం సంస్థ ఛైర్మన్ బి గోవర్ధన్ ఒక ప్రకనటలో డీలక్స్, సూపర్ లగ్జరీ, రాజధాని, గరుడ ప్లస్ బస్సుల్లో అడ్వాన్స్ రిజర్వేషన్ బుకింగ్‌కు ఈ రాయితీ వర్తిస్తుందని తెలిపారు. ఈ రాయితీ జనవరి నెలాఖరు వరకూ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. ప్రయాణీకులపై భారాన్ని తగ్గించేందుకే ఈ రాయితీ నిర్ణయాన్ని తీసుకున్నట్లు పేర్కొన్నారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 12

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 26:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. సోమవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 12కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,307 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 3912 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,82,39,789 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,131మంది కోలుకోగా (99.50 శాతం)సోమవారం ఆరుగురు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 65కు చేరింది. సోమవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 12 మందికి కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# పత్తి మాయాజాలం.. పడిపోతున్న ధరలు

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణలో పత్తి కొనుగోళ్ల విషయంలో మాయాజాలం జరుగుతోంది. వ్యాపారులు సిండికేట్‌గా మారి ధరలను తగ్గించివేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో పత్తి రైతులు నష్టపోతున్నారు. సీజన్ ప్రారంభంలో క్వింటాలుకు 10 వేల రూపాయలకు పైగా ధర పలికిన పత్తి ప్రస్తుతం క్వింటాలుకు 2,500 రూపాయలకు పైగా ధర తగ్గింది. వానాకాలం సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 70 లక్షల ఎకరాల్లో పత్తి సాగవుతుందని రాష్ట్ర సర్కార్ అంచనా వేసినా, క్షేత్ర స్థాయిలో దాదాపు 50 లక్షల ఎకరాల వరకే సాగైంది. దీనికి తగినట్లుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీన వర్షాలు, వరదల కారణంగా దాదాపు 4 లక్షల ఎకరాల్లో పత్తి చేన్లు జాలువారి దెబ్బతిన్నాయి. అంతేకాకుండా వేర్లు కుళ్లిపోవడంతో వివిధ తెగుళ్లు సోకి చెట్లు ఆశించిన స్థాయిలో ఎదగ లేదు. కాయలు పట్టకపోవడం, పట్టిన కాయలు పెరగకపోవడం, రాలిపోవడం వంటి సమస్యలతో దిగుబడి సగానికి తగ్గిపోయింది. దీంతో ఎకరానికి కనీసం 14 నుండి 15 క్వింటాళ్ల రావాల్సి న పత్తి 7 నుండి 8 క్వింటాళ్లకు మించి రాలేదని రైతులు చెబుతున్నారు. కాగా అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తికి

### సిండికేట్‌తో నష్టపోతున్న రైతులు

పెద్దఎత్తున డిమాండ్ ఉంది. 165 కిలోలు ఉండే బేలు ధర 63 వేల రూపాయలకు పైగా పలుకుతోంది. సాధారణంగా ఒక క్వింటాలులో దాదాపు 34 శాతం పత్తి, 64 శాతం సీడ్, 2 శాతం వేస్టేజి ఉంటుంది. ఈ లెక్కన కిలో 381 రూపాయి చొపువ్న 34 కిలోల దూదికి దాదాపు 13 వేల రూపాయలు, సీడ్ క్వింటాలు 3,700 రూపాయలుగా ఉంది. అయితే వ్యాపారులు మాత్రం సిండికేట్‌గా మారి అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ తగ్గుతోందని ప్రచారం చేస్తూ రైతులను మోసం చేస్తుండడం విశేషం. పత్తికి కనీస మద్దతు ధర క్వింటాలు 6,380 రూపాయలుగా ఉంది. రాష్ట్రంలో తొలుత వ్యాపారులు క్వింటాకు 9 వేల నుండి 10 వేల రూపాయల వరకూ ధరలు చెల్లించి రైతుల వద్ద పత్తిని కొనుగోలు చేశారు. అయితే రానురాను పత్తి ఎక్కువగా మార్కెట్‌లకు తీసుకొస్తుండడంతో వ్యాపారులు దందాకు తెర లేపినట్లు రైతులు వాపోతున్నారు. పత్తి బేలు ధర స్థిరంగా 63 వేల రూపాయలకు పైగానే పలుకుతున్నా వ్యాపారులు మాత్రం రోజు రోజుకూ ధర తగ్గిస్తూ రైతులను దగా చేస్తున్నారు. సగటున 7 వేల రూపాయలకు కొనుగోలు చేస్తున్నట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పత్తి చేలకు ఎకరానికి 35 నుండి 50 వేల రూపాయల వరకూ పెట్టుబడి పెట్టగా దిగుబడి తగ్గగా అదే సమయంలో వ్యాపారులు సిండికేట్ కావడంతో భారీగా నష్టపోతున్నట్లు రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు.

## అదనపు కట్నం కోసం కానిస్టేబుల్ వేధింపులు



ఎకరం పొలం అమ్మి వైభవంగా పెళ్లి చేసిన అక్క, బావ

40 రోజులకే మరో ఎకరం కావాలంటూ భార్యకు వేధింపులు

పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చినా మారని తీరు

నార్సింగ్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ నిర్వాకం

న్యాయం కోసం మొయినాబాద్ పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు

**మొయినాబాద్, డిసెంబరు 26, ప్రభా తవార్త :** అదనపు కట్నం కోసం భార్యను వేధింపులకు గురిచేస్తున్న ఓ కానిస్టేబుల్ నిర్వాకం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది, బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. మొయినాబాద్ మండలానికి బతుకుదేరువుకని కడప జిల్లాలో కాశినాయన మండలం, కొండ్రాజుపల్లి నుండి బాధితురాలు అక్కబావలు సుబ్బమ్మ, శివప్రసాద్, సునీత, తండ్రి సిద్దయ్య (మతిస్థిమితం తప్పిన) చెల్లిని, తండ్రిని తీసుకొని మొయినాబాద్‌కు వచ్చి స్థిరపడ్డారు. ఆరు నెలల క్రితం మహేశ్వరం అమిర్‌పేట్‌లో స్దిరపడిన కానిస్టేబుల్ జె.సిద్దులుతో వివాహం జరిగింది. నార్సింగ్ పోలీస్‌స్టేషన్‌లో సిద్దులు కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. ఆరు నెలల క్రితం అక్క సుబ్బమ్మ, బావ శివప్రసాద్ కలిసి సునీతకు సిద్దులుతో వివాహం జరిపించారు. పెళ్లి కోసం ఎకరం భూమి అమ్మి వైభవంగా వివాహం చేశారు. అయితే పెళ్లయి 40 రోజులకే సిద్దులు ఇంకో ఎకరం భూమి కట్నం కింద కావాలని భార్యను నిత్యం వేధింపులకు గురిచేస్తున్నాడు. ఆ క్రమంలో భాగంగానే భార్య సునీతను బయటకు గెంటివేసాడు. భర్తతో ఉండాలని ఎన్నో ప్రయత్నాలు చేసినా ప్రయోజనం లేకపోయింది. పెద్దలతో మాట్లాడించి మరో ఎకరం భూమి ఇస్తామని చెప్పారు. ఆ తర్వాత భార్యను తీసుకెళ్లినా సిద్దులు వేధింపులు మానలేదు. దాంతో ఇక భరించలేక తనను భర్త సిద్దులు మానసికంగా అనుమానంతో వేధింపులకు గురిచేస్తున్నాడని బాధితురాలు ఆదివారం మొయినాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదుచేసి సిద్దులుకు ఫోన్ చేస్తే తిరిగి భార్య సునీతకు ఫోన్‌చేసి నువ్వు ఎవరెవరితో నాకు ఫోన్ చేయించొద్దు, నువ్వు ఎన్ని కేసులు పెట్టుకుంటావో పెట్టుకో నేను కోర్టులో చూసుకుంటా అంటూ భార్యను నానా దుర్భాషలాడు. అయితే పోలీసులు సిద్దులును పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చినా అతని తీరు మాత్రం మారలేదు. భార్యను వరకట్నం కోసం వేధింపులకు గురిచేస్తూనే ఉన్నాడు. దాంతో బాధితురాలు.. తనకు న్యాయం చేయాలంటూ మొయినాబాద్ పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలి భర్త సిద్దులుపై పోలీసులు కేసు నమోదుచేశారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బూట్లు, బ్యాగులు

ఎస్సీ, ఎస్టీ టీచర్స్ ఫెడరేషన్ హర్షం

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యా ర్థులకు పాఠశాల విద్య శాఖ తరపున షూస్, బ్యాగులు, టై, బెల్ట్, ఐడీ కార్డులు ఇవ్వాలని నిర్ణయించడం హర్షణీయమని ఎస్సీ, ఎస్టీ టీచర్స్ ఫెడరేషన్ (ఎస్‌సీఎస్‌టీటీఎఫ్) ప్రక టించింది. ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను విడుదల చేయాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జాడి రాజన్న, ప్రధాన కార్యదర్శి మేడి చరణ్‌దాస్ డిమాండ్ చేశారు.

జీవో 317 అమలు కారణంగా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయా లన్నారు. 13 జిల్లాల స్పౌజ్ టీచర్లకు తగున్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు.

పాఠశాలల్లో ఉపా ధ్యాయుల కొరతను అధిగమించేందుకు ఉపాధ్యాయ నియామకాలకు నోటిఫికేషన్‌ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు నోట్‌బుక్స్‌ను కూడా ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు.

## ఫిబ్రవరి 23 నుంచి ఎఐఎఫ్‌బి జాతీయ మహాసభలు

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.వి.ఆర్.వి ప్రసాద్

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** వచ్చే యేడాది 2023 ఫిబ్రవరి 23నుంచి 26 వరకు నిర్వహించే ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బి) పార్టీ 19వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.వి.ఆర్.వి ప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్ పంజాగుట్టలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ 83వ వసంతాల వేడుకలను తెలంగాణలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ జాతీయ మహాసభలకు వివిధ రాష్ట్రాలతోపాటు ఐదు దేశాల నుంచి ఆహ్వానితులు హాజరవుతారని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ కాంగ్రెస్ పార్టీ విధానాలు, వర్గ రాజకీయలకు నిరసనగా 1940 జూన్ 18నుంచి 22వరకు నాగపూర్‌లో జాతీయ మహాసభలు నిర్వహించి భారత ప్రజలకు సర్వాధికారాలు అనే నినాదంతో ఆల్ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌ను రాజకీయ పార్టీగా ప్రకటించారని తెలిపారు.

## తెలంగాణ వచ్చాక మైనార్టీలకు రుణాలు ఇవ్వడం లేదు

### మైనార్టీ వెల్ఫేర్ పథకానికి రూ.1,500 కోట్లు ఇవ్వండి

సిఎం కెసిఆర్‌కు లేఖ రాసిన ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త :** తెలంగాణ వచ్చిన తరువాత మైనార్టీలకు రుణా లు ఇవ్వడంలేదని, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వంద శాతం సబ్సిడీతో చిరు వ్యాపారులకు రుణాలు ఇచ్చామని కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. సోమవారం అసెంబ్లీ మీడియా హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మైనార్టీ రుణాలకు సంబంధించి సిఎం కెసిఆర్‌కు లేఖ రాసినట్లు తెలిపారు. ఇటీవల ప్రభుత్వం మైనార్టీ కార్పోరేషన్‌కు రూ.120కోట్లు కేటాయించిందని, ఇవి ఏమాత్రం సరిపోవన్నారు. ఇవి కేవలం 1200 మందికి మాత్రమే సరిపోతాయన్నారు రాష్ట్రంలో మైనార్టీ యువత లక్షలలో ఉన్నారని ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చేది రూ.120కోట్ల కొంత మందికే సరిపోతాయన్నారు. మైనార్టీ కార్పోరేషన్‌కు కనీం రూ.1500 కోట్లు కేటాయించాలని, అదేవిధంగా దరఖాస్తు గడువును జనవరి 5వ తేది వరకు విధించారని, మరో నెల రోజులు గడువు పెంచాలన్నారు. కెసిఆర్ పార్టీ పేరు నుంచి టిని తొలగించి తెలంగాణాను అవమానించారన్నారు. కెసిఆర్‌కు ఏపికి వెళుతున్నాడు కాబట్టే చంద్రబాబు తెలంగాణకు వచ్చాడన్నారు. సైలెంట్‌గా ఉన్న బాబు తెలంగాణకు రావడానికి కెసిఆర్ అవకాశం ఇచ్చారన్నారు. కెసిఆర్ ఏపిలో అట్రాక్ చేయలేదు,కానీ బాబు తెలంగాణాను అట్రాక్ట్ చేయగలరు. పార్టీ పేరునుంచి తెలంగాణ తొలగించడంతోనే కెసిఆర్ బలం పోయిందన్నారు. కెసిఆర్ ఎక్కడో ఓ మూలన సమైక్య భావన ఉందన్నారు. తెలంగాణ వాదాన్ని కెసిఆర్ చంపేశారని అన్నారు. తెలంగాణ వాదాన్ని కెసిఆర్ చంపేశారని, రాజకీయ బతుకునిచ్చిన చెట్టునే కెసిఆర్ నరికివేశారన్నారు చంద్రబాబు ఇక కెసిఆర్‌తో ఆడుకుంటాడని అన్నారు. కూటములు, పొత్తులపై ముందు ముందు తెలుస్తుందన్నారు. తెలంగాణలో ఇక సీరియస్ పాలిట్రిక్స్ నడుస్తాయన్నారు. మహారాష్ట్ర, కర్నాటకకకు బిఆర్ఎస్ వెళితే టిడిపి కూడా వెళుతుందన్నారు. బిఆర్ఎస్‌తో కెసిఆర్ సక్సెస్ అయ్యేది ఉండదన్నారు.

## ఐసిడిఎస్ పోస్టుల అక్రమాలపై హైకోర్టులో పిటిషన్

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలోని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గ్రేడ్-2 పోస్టుల నియామకాల్లో అక్రమాలు జరిగాయని హైకోర్టులో పిటీషన్ దాఖలైంది. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గ్రేడ్-2కు చెందిన అభ్యర్థులు ఈ పిటీషన్‌ను దాఖలు చేశారు. వెయిటేజ్ మార్కుల విధానంలో రోస్టర్ విధానం పాటించ లేదని అభ్యర్థులు ఈ పిటీషన్‌లో పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం, ఐసీడీఎస్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖను పిటీషనర్లునప్రతివాదులుగా చేర్చారు. ఈ పిటీషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను జనవరి 23వ తేదీకి వాయిదావేస్తూ నిర్ణయం తీసుకుంది.

# ఫాసిజానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఐక్యంగా పోరాడాలి

- బిజెపి పాలనలో కొనసాగుతున్న మతోన్మాదం
- సిపిఐ 98వ వ్యవస్థాపక దినోత్సవంలో సురవరం

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** దేశంలో ఫాసిజంతో పాలన కొనసాగిస్తున్న మతోన్మాద బిజెపిని ఓడించాలంటే కమ్యూనిస్టులు, వామపక్ష పునరేకీకరణ, విశాలమైన ప్రజాతంత్ర ఐక్యత అవసరమని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి అన్నారు. సిపిఐ 98వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యాలయం ముగ్దూంభవన్‌లో ఏర్పాటు చేసిన వ్యవస్థాపక దినోత్సవ సభలో సురవరం ముఖ్యఅతిథిగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో 'కమ్యూనిస్టు పార్టీ ప్రాధాన్యత- అవసరం' అనే అంశంపై సురవరం ప్రసంగించగా.. 'రాజ్యాంగ రక్షణ ఫెడరల్ వ్యవస్థ పరిరక్షణ' అనే అంశంపై మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె నాగేశ్వర్ ప్రసంగించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యదర్శి అజీజ్ పాష, జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పీజే చంద్రశేఖర్ నాయకులు ఇటి నర్సింహ, ఎన్ బాలమల్లేష్ తదితరులు పాల్గొన్నారు. శక్తివంతమైన ప్రజాఉద్యమాన్ని నిర్మించి ప్రజాతంత్ర, లౌకిక పార్టీలతో విశాలమైన ఐక్యతకు సిపిఐ, సిపిఎం కలయిక దోహదపడుతుందన్నారు. సిపిఐ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రతి యేటా ప్రజా సమస్యలపై కొత్త పోరాటాలకు రూపకల్పన చేయాలని ప్రతినబూనాలని పిలుపునిచ్చారు.

### ప్రజాస్వామ్య ముసుగులో కార్పొరేట్ పాలన: చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్ :** నేడు దేశంలో ప్రజాస్వామ్య ముసుగులో కార్పొరేట్ వ్యవస్థ పాలన సాగిస్తోం దని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. సోమవారం సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అణభేరి సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఉన్న ఎంపిలు, ఎమ్మెల్యేలంతా కార్పొరేట్ దిగ్గజాలు, కాంట్రాక్టర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారు లేనని విమర్శించారు. ప్రజా సేవ చేసేవారే కరవయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి కారణం కమ్యూనిస్టులు విడిపోయి, చీలిపోయి ఉద్యమ ప్రభావం తగ్గడమేనన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కమ్యూనిస్టులు ఏకమై మందుకెల్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి ప్రజల వద్దకు ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుకోబోతున్నామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

## 2 కోట్ల మంది రైతులకు షాక్

>> అప్‌డేట్ చేయకపోవడం వల్ల దాదాపు 6.65 లక్షల మంది రైతులు సుమారు 133 కోట్ల రూపాయల మేర వ్యవసాయ పెట్టుబడి నిమిత్తం ఆర్థిక సాయాన్ని కోల్పోయారు. ఇందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యవసాయ శాఖ అధికారుల ఉదాశీనవైఖరి, వైఫల్యమే ప్రధాన కారణంగా కేంద్రం గుర్తించినట్లు తెలుస్తోంది. కేవైసీ విషయంలో బ్యాంకులతో సహా ప్రభుత్వ సంస్థలు అమలు చేస్తున్న పథకాల్లో అక్రమాలకు తావు లేకుండా, నిధులు పక్కదారి పట్టకుండా అనర్హు లకు అందకుండా ఉండేందుకు కేవైసీ చేయడం తప్పనిసరి చేశాయి. ఇందులో భాగంగానే పిఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకంలో లబ్ధిపొందిన రైతులు విధిగా కెవైసీ చేయాల్సి ఉంది. ఇందుకు ఇప్పటికే పలుమార్లు గడువు పొడిగిస్తూ వచ్చింది. చివరిగా ఈ నెల 15వ తేదీ లోగా రైతులు తమ ఈ కేవైసీని అప్‌డేట్ చేసేందుకు అవకాశం ఇచ్చింది. అయితే కేవైసీ చేయాలనే విషయం రైతులకు తెలియక పోవడంతో వీరికి ఈ పథకం కింద పెట్టుబడి సాయం అందే అవకాశం లేకుండా పోయింది. కేవైసీ చేసే విషయంలో రాష్ట్రాల వ్యవసాయ శాఖ అధికారులు అది తమ బాధ్యత కాదన్నట్లు వ్యవహారించడంతో రైతులకు ఈ పరిస్థితి దాపురించింది. కేవైసీ చేసేలా రైతులను సన్నద్ధం, అవగాహన కల్పించడంలో ఆయా రాష్ట్రాల వ్యవసాయశాఖ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చూపించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రైతులు తమ వివరాలను అప్‌డేట్ చేసే విషయంలో అధికారులు పట్టించుకోకపోవడం వల్లనే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో దాదాపు 10 లక్షల మంది రైతులు పిఎం కిసానన సమ్మాన్ పథకం ప్రయోజనాన్ని కోల్పోయినట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారులు సైతం స్పష్టం చేస్తున్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో బిఆర్ఎస్

>> వేములవాడ రూరల్, చందుర్తి స్థానాలు మినహా మిగతా అన్ని స్థానాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు ముందంజలో ఉన్నారు. ఈ ఎన్నికలను బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ప్రధానంగా బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు పోటాపోటీగా ప్రచారం నిర్వహించాయి. మంత్రి కెటిఆర్ ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని అభ్యర్థులకు, నాయకులకు సూచనలు చేస్తూ ముందుకు నడిపించారు. ప్రతి రోజు సెస్ ఎన్నికలపై కెటిఆర్ ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన నాయకులతో మాట్లాడారు. బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేస్తే తనకు, కెసిఆర్‌కు వేసినట్లేనని మంత్రి వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ సిరిసిల్ల టౌన్ వన్ దిడ్డి రమాదేవి శ్రీనివాస్, సిరిసిల్ల టౌన్ టూ దార్నం లక్ష్మినారాయణ, తంగళపల్లి చిక్కాల రామరావు, వీర్నపల్లి మాడుగుల మల్లేశం, ముస్తాబాద్ సందుపట్ల అంజిరెడ్డి, వేములవాడ టౌన్ వన్ నామాల ఉమా, వేములవాడ టౌన్ టూ రేగులపాటి హరిచరణ్‌రావు, రుద్రంగి ఆకుల గంగారాం, గంభీరావుపేట గౌరినేని నారాయణ రావు, కోనరావుపేట దేవరకొండ తిరుపతి, ఇల్లంతకుంట మల్లుగారి రవీందర్‌రెడ్డి, ఎల్లారెడ్డిపేట వరుస కృష్ణహరి, బోయినపల్లి కొత్తపల్లి సుదాకర్‌లు గెలుపొందారు. చందుర్తి మండలం, వేములవాడ రూరల్ మండలంలో రీ కౌంటింగ్ ప్రకటించారు. దీంతో రాత్రి వరకు ఇంకా కౌంటిగ్ కొనసాగు తోంది. వేములవాడ రూరల్, చందుర్తి స్థానాలలో నాలుగైదు ఓట్లతో బిజెపి అభ్యర్థులు గెలుపొందినట్లు ఏజంట్లు పెర్కోన్నారు. ఎన్నికల అధికారికి బిఆర్ఎస్ అభ్యర్థులు రీ కౌంటింగ్ చేయాలని కోరారు. దీంతో అధికారులు రీ కౌంటింగ్ ప్రారంభించారు.

## ఎఐసిసి సెక్రటరీ లేదా పిసిసి చీఫ్ పోస్టు ఇవ్వండి

### దిగ్విజయ్‌సింగ్‌కు కొండా సురేఖ సంచలన లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్26:** కాంగ్రెస్ పీసీసీ కమిటీలతో చెలరేగిన చిచ్చు ఇంకాచల్లారడం లేదు. తాజాగా కాంగ్రెస్ సీని యర్ నేత దిగ్విజయ్ సింగ్‌కు మాజీ మంత్రి కొండా సురేఖ తాజాగా లేఖ రాసినట్లు సమాచారం. తనకు పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ లేదా ఎఐసిసి సెక్రటరీ పదవి ఇవ్వాలని కొండా సురేఖ ఆ లేఖలో కోరారు. తొలుత పీసీసీ కమిటీల కూర్పుపై కొండాసురేఖ అసంతృప్తి వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. తన కంటే జూనియర్లకు ప్రాధాన్యత ఇచ్చారని, తనను ఎగ్జిక్యూటివ్ కమిటీకి పరిమితం చేయడం బాధ కలిగించిందని చెప్పారు. ఈ క్రమంలోనే ఎగ్జిక్యూటివ్ కమిటీకి ఆమె రాజీనామా చేశారు. అయితే తాజాగా దిగ్విజయ్ సింగ్‌కు లేఖ రాసిన కొండా సురేఖ 27 ఏళ్ల రాజకీయ అనుభవం కలిగిన తనను ఎఐసిసి కార్యదర్శిగా లేదా పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమిం చాలని కోరారు. ఈ విషయాన్ని ఇప్పటికే పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిని అడిగి నట్లు లేఖలో పేర్కొన్నారు. ఇటీవల తెలంగాణకు వచ్చిన సమయంలో ఆయనను కలవలేకపోయినందుకు చింతిస్తున్నట్లుగా లేఖలో పేర్కొన్నారు. తాను 1995 నుంచి 4సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా పనిచేశానని లేఖలో పేర్కొన్నారు. తన భర్త కొండా మురళీధర్‌రావు రెండుసార్లు ఎమ్మె ల్సీగా ఎన్నికైనట్లు చెప్పారు. తామిద్దరం వెనుకబడిన తరగతుల నుంచి వచ్చామని చెప్పారు. తాము చేసిన ప్రజాసేవ, రాజకీయ అనుభవం నేప థ్యంలో ఎఐసిసి సెక్రటరీ లేదా పిసిసి ప్రెసిడెంట్ పోస్టులకు తాను అర్హు రాలినని బలంగా నమ్ముతున్నట్లు చెప్పారు. ఈ రెండు పదవుల్లో ఏదో ఒకటి ఇస్తే వాటికి న్యాయం చేస్తానని చెప్పారు.

## ఇడి అధికారులకు ఏమీ దొరకలేదు అందుకే సిబిఐ రంగంలోకి

### తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్26:** ఎమ్మెల్యేలకు ఎరకేసును సిబిఐకి అప్పగించాలన్న హైకోర్టు ఆదేశాలపై తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి సోమవారం సాయంత్రం స్పందించారు. ఈ కేసు దర్యాప్తును సిబిఐకి అప్పగించడం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. తనను విచారించినప్పుడు ఈడీ అధికారులకు ఏమీ దొరకలేదని, అందుకే సిబిఐని రంగంలోకి దించారని ఆరోపించారు. సిట్‌లో సీనియర్ పోలీసు అధికారులను నియమించారని, వారు దర్యాప్తు చేస్తున్నప్పటికీ సిబిఐకి ఇవ్వడం ఎంత వరకు సరైందని అడుగుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో,దేశంలో ఏం జరుగుతుందో ప్రజలంతా గమనించాలని పేర్కొన్నారు. హైకోర్టు తీర్పు కాపీ ఇంకా రాలేదని, న్యాయస్థానం తీర్పు ఆర్డర్ కాపీ చూశాక దానిపై నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. బిజెపి నేతలు చెప్పినట్లు జరగడం ఆశ్చర్యం కలిగిస్తోందని, ఎలాంటి విచారణకైనా సిద్ధమని పునరుద్ఘాటించారు. సిట్‌లో సీనియర్ పోలీసు అధికారులు ఉన్నప్పటికీ సిబిఐకి అప్పగించాలని బిజెపి వాదించడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థను ఎందుకు తప్పుదోవ పట్టిస్తున్నారని ప్రశ్నించిన ఆయన ప్రజలు అన్నీ గమని స్తున్నారని తెలిపారు. తాను న్యాయవ్యవస్థను గౌరవిస్తానని... దానిపై నమ్మకం ఉందని తెలిపారు. సిట్ లేదా సిబిఐతో విచారణ చేయించాలని తొలుత నిందితులే కోరారని, కావాలనే నన్ను ఈడీ అధికారులతో వేధించా రన్నారు. ఈ కేసులోని వ్యక్తులతో తమకు ఎలాంటి సంబంధం లేదని చెప్పిన బిజెపి నేతలు నిందితులకు అన్ని విధాలా సాయం చేస్తున్నారని తెలిపారు. న్యాయవ్యవస్థలో ఉన్న సాంకేతిక అంశాలను అడ్డుపెట్టుకుని వారు విచారణ రావడం లేదని పేర్కొన్నారు. ఈడీ,సిబిఐ ఏదీ వచ్చినా మేం సిద్ధంగానే ఉన్నామని, తప్పు చేయనప్పుడు మాకు భయం అవసరం లేదన్నారు. న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉందని చివరకు న్యాయమే గెలుస్తుందని తెలిపారు.

## నేడు ఢిల్లీకి ఎపి సీఎం జగన్

**విజయవాడ,డిసెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం జగన్ తాజా సమాచారాన్ని అనుసరించి ఈ నెల27వ తేది సాయంత్రం ఢిల్లీ బయలుదేరి వెళ్తారు.ఆయన మంగళవారం సాయంత్రం విజయవాడ విమానాశ్రయం నుంచి బయలు దేరతారు.అక్కడ ఆ రాత్రికి బసచేసి. బుధవారం ఆయన భారత ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అవుతారు.ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలతోపాటుగా త్వరలో ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన జీ20 సదస్సుకు సంబంధించి నిర్వహించిన సమావేశాల విషయాన్ని ప్రస్తావిస్తారు.

# అటు అమెరికా..ఇటు జపాన్

### మంచు తుఫాన్ ధాటికి విలవిల, క్రిస్మస్ సంబరాలకు దూరమైన కోట్లాది ప్రజలు





ఓవైపు మంచు తుఫాన్‌తో అమెరికాలోని పలు నగరాలు వణికిపోతుండగా.. జపాన్‌లోని ఉత్తర ప్రాంతంలో మునుపెన్నడూలేని చలిగాలులు బీభత్సం సృష్టిస్తున్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా అమెరికాలో ఉష్ణోగ్రతలు భారీగా(మైనస్ డిగ్రీలకు) పడిపోవడంతో ఆ దేశ ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. అమెరికాను మంచు తుఫాన్ వీడకముందే ఇటు జపాన్‌లో చలిగాలులు తీవ్రమయ్యాయి. తమ దేశంలో శీతల గాలులు గత సగటుకన్నా మూడు రెట్లు అధికమయ్యాయని జపాన్ అధికారులు తెలిపారు. భారీగా మంచు కురుస్తుండటంతో రెండు దేశాల ప్రజలూ కరెంట్ కష్టాల్ని ఎదుర్కొంటున్నారు. విద్యుత్ వెలుగులులేక కోట్లాదిమంది క్రిస్మస్ వేడుకల్ని జరుపుకోలేకపోయారు..

### అమెరికాను వీడని మంచు తుఫాను:34 మంది మృతి

**వాషింగ్టన్, డిసెంబరు 26:** మంచు తుఫానుతో అగ్రరాజ్యంలో పరిస్థితి దారుణంగా మారింది. క్రిస్మస్ వేళ లక్షలాది అమెరికన్లకు మంచు కష్టాలు కొనసాగాయి. మంచు తుఫాను ప్రభావం వల్ల ఇప్పటివరకు వివిధ ప్రమాదాల్లో మరనించిన వారి సంఖ్య 34కి చేరింది. పశ్చిమ న్యూయార్క్‌లోని బఫెలోలో సంక్షోభ పరిస్థితి ఏర్పడింది. మంచు తుఫాను ధాటికి నగరం అతలాకుతలమైంది. సహాయ చర్యల కోసం యుద్ధక్షేత్రంలోకి వెళుతున్నట్లు ఉందని గవర్నర్ కాథీ హోషల్ వ్యాఖ్యానించడం అక్కడి పరిస్థితికి అద్దం పడుతోంది. స్థానికంగా ప్రస్తుత పరిస్థితులు 1977 నాటి తుఫాను కంటే తీవ్రంగా ఉన్నాయని, ఈ నేపథ్యంలో అంతా ఇంట్లోనే ఉండాలని హెచ్చరించారు. ముఖ్యంగా తూర్పు అమెరికాలో తీవ్రమైన చలి వాతావరణం నెలకొంది. పండుగ రోజు దాదాపు 2 లక్షలకు పైగా ఇళ్లకు కరెంటు లేకుండా పోయింది. అట్లాంటా, షికాగో, డెన్వర్, డెట్రాయిట్, న్యూయార్క్‌లలో ప్రయాణ కష్టాలు కొనసాగాయి. ఫ్లైట్‌అవేర్ వెబ్‌సైట్ ప్రకారం 2400కు పైగా విమానాలు రద్దయ్యాయి. బఫెలో అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేశారు. కొలరాడోలో నలుగురు, న్యూయార్క్‌లో 12 మంది ఇలా మొత్తం తొమ్మిది రాష్ట్రాలలో కలిపి 34 మరణాలు నమోదయ్యాయి. ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అడుగుల మేర మంచు పేరుకుపోతోందని, విద్యుత్ అంతరాయాలతో సహాయ చర్యలకు ఆటంకం ఏర్పడుతోందని అధికారులు చెప్పారు. బాంబు సైక్లోన్ ఏర్పడిన పశ్చిమ న్యూయార్క్‌లోని గ్రేట్ లేక్స్ ప్రాంతంలో మంచు తుఫాను పరిస్థితులు కొనసాగాయి. మరోవైపు పొరుగుదేశమైన కెనడాలోని ఒంటారియో, క్యూబెక్‌లలో లక్షలాది మందికి విద్యుత్ లేకుండా పోయింది. ప్రధాన నగరాల్లో అనేక విమానాలు రద్దయ్యాయి. టొరంటో, ఒట్టావాల మధ్య రైలు సేవలు నిలిపివేశారు. ఇక్కడి బ్రిటిష్ కొలంబియాలోని మంచుతో కూడిన రోడ్డుపై బస్సుబోల్తాపడిన ఘటనలో నలుగురు మృతి చెందారు.

### మంచు తుఫాన్ వల్ల జపాన్‌లో 17మంది మృతి

టోక్యో, డిసెంబర్ 26: మంచు తుఫాన్ జపాన్‌నూ వణికిస్తోంది. మంచు తుఫాన్ ధాటికి 17మంది చనిపోగా, 90మందికిపైగా గాయపడ్డారని సోమవారం అధికారులు వెల్లడించారు. వారంరోజులుగా జపాన్ ఉత్తర ప్రాంతంలో భారీ చలిగాలులు వీస్తున్నాయని, పెద్ద మొత్తంలో మంచు కురుస్తోందని వారు పేర్కొన్నారు. రహదారులపై మంచు పేరుకుపోవడంతో వందలాది వాహనాలు ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. ఇళ్ల పైకప్పులపై కురిసిన మంచును తొలగించబోయినవారు కూడా ప్రమాదవశాత్తూ మంచులో కూరుకుపోయి చనిపోయారని అధికారులు తెలిపారు. క్రిస్మస్ రోజున జపాన్‌లోని ఉత్తరప్రాంతంలో ఓ విద్యుత్ సరఫరా టవర్‌ను మంచు కప్పేయడంతో 20 వేల ఇళ్లకు సరఫరా నిలిచిపోయింది. దాంతో, వారంతా వేడుకలకు దూరంగా ఉన్నారు. మంచు బీభత్సం కారణంగా ఆదివారం పదుల సంఖ్యలో రైళ్లు, విమానాలను రద్దు చేశారు.

## నేపాల్ ప్రధానిగా ప్రచండ ప్రమాణం: ఉప ప్రధానులుగా ముగ్గురికి అవకాశం



**కాఠ్మండ్, డిసెంబర్ 26 :** పుష్ప కమల్ దహల్ ప్రచండ(68) నేపాల్ ప్రధానిగా సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. మావోయిస్ట్ గెరిల్లా నేతగా పేరున్న ప్రచండ ఆ దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టడం ఇది మూడోసారి. నేపాల్ అధ్యక్ష భవనం శీతల్ నివాస్‌లో అధ్యక్షురాలు బిద్యాదేవి భండారీ..ప్రచండతో ప్రమాణస్వీకారం చేయించారు. ప్రచండతోపాటు ఆయన మంత్రి వర్గ సభ్యులు కూడా ప్రమాణస్వీకారం చేశారు. మంత్రివర్గంలో మూడు పార్టీలకు చెందిన ముగ్గు రికి ఉప ప్రధాని పదవులు దక్కాయి. మొత్తం 275మంది ఉన్న నేపాల్ ప్రతినిధుల సభలో ప్రచండ కూటమికి 169మంది సభ్యుల బలముంది.వారిలో సిపిఎన్..యుఎంఎల్‌కు చెందిన 78మంది, సిపి ఎన్..ఎంసికి చెందిన 32మంది, ఆర్ఎస్‌పికి చెందిన 20మంది, ఆర్‌పిపికి చెందిన 14మంది, జెఎస్‌పికి చెందిన 12మంది ఉన్నారు. ఈసారి ఎన్నికలకు ముందు నేపాలీ కాంగ్రెస్‌తో జత కట్టిన ప్రచండ నేతృత్వంలోని సిపిఎన్..మావోయిస్ట్ సెంటర్ తాజాగా ఆ పార్టీతో తెగతెంపులు చేసుకొని కెపి శర్మ ఓలీ నేతృత్వంలోని సిపిఎన్..యుఎంఎల్‌తో ఒప్పందం చేసుకుంది. ఇటీవల నేపాల్ ప్రతినిధుల సభకు జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీకి ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీకి తగినన్ని సీట్లు రాలేదు. దాంతో, ప్రధాని పదవి ఎవరు చేపట్టాలనే విషయంలో నేపాలీ కాంగ్రెస్‌తో విభేదాలు తలెత్త డంతో ప్రచండ ఆ పార్టీతో తెగతెంపులు చేసుకున్నారు. అదే అవకాశంగా కెపి శర్మ ఓలీ చెరిసగం కాలం ప్రధాని పదవికి అంగీకారం తెలిపారు. దాంతో, మొదటి రెండున్నరేళ్ల ప్రధాని పదవిలో ప్రచండ కొనసాగనున్నారు.

# గవర్నర్ విందుకు రాష్ట్రపతి

>> బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు హాజరు కాలేదు. గవర్నర్‌కు,కెసిఆర్ ప్రభుత్వానికి కొంతకాలంగా విబేధాలు కొనసాగుతున్న విషయం తెలిసిందే.రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు హాకింపేటలో స్వాగతం పలికిన సందర్భంగా ప్రోటోకాల్ ఇబ్బందులు ఏర్పడకుండా గవర్నర్‌ను కెసిఆర్ పలకరించారు. గవర్నర్‌తో కొద్దిసేపు ముచ్చటించారు. ఆ తర్వాత సిఎం కెసిఆర్ నేరుగా తన ఫామ్ హౌజ్‌కు వెళ్లిపోయారు. రాజ్‌భవన్‌లో ఎట్ హోమ్ కార్యక్రమానికి రాలేదు. రాజ్‌భవన్‌కు కెసిఆర్ దూరంగా ఉండటంపై రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

కాగా, సాయంత్రం రాజ్‌భవన్‌కు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు గవర్నర్ తమిళిసైతో పాటు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి,అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తదితరులు స్వాగతం పలికారు. గవర్నర్ ఇచ్చిన విందుకు పార్టీలకు అతీతంగా హాజరైన నేతలు సరదాగా మాట్లాడుకున్నారు. పార్టీ పరంగా పరస్పరం విభేదించుకుంటూ... విమర్శకు ప్రతి విమర్శలతో రాజకీయ వేడి పుట్టించే ఈ నాయకులు సాధారణ వ్యక్తుల్లానే సరదాగా కబుర్లు చెప్పుకుంటూ గడపడం కనిపించింది.

**కిషన్‌రెడ్డి,పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాటా మంతీ**

అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి,మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కూడా కిషన్‌రెడ్డి పక్కన ఆసీనులై మాటా మంతీ జరుపుకోగా, కొద్దిసేపటికే రాష్ట్ర మంత్రులు హరీశ్‌రావు,ఇంద్రకరణ్‌రెడ్డి,ప్రశాంత్‌రెడ్డి,మల్లారెడ్డి,పువ్వాడ అజయ్ కుమార్ తదితరులు మరోచోట ఆశీనులయ్యారు. మంత్రి కల్వకుంట్ల తారక రామారావు హాజరుకాలేదు. పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఎట్ హోం విందుకు హాజరై మంత్రులు ప్రశాంత్‌రెడ్డి,నిరంజన్‌రెడ్డిలతో మాట్లాడారు. ఇతర మంత్రు లను కూడా నవ్వుతూ పలకించారు. మంత్రుల వద్దకు పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వెళ్లి మాట్లాడుతుండటం అందరిదృష్టిని ఆకర్శించింది.ముఖ్యంగా మంత్రి మల్లా రెడ్డి తొడకొట్టి సవాల్‌కొట్టిన ఘటనలు,సవాల్ చేసిన ఘటనలు గుర్తుకొచ్చాయి.

**బండి సంజయ్.... రేవంత్‌రెడ్డి ముచ్చట్లు**

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్,పీపీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఒకేచోట కబుర్లు చెప్పుకుంటూ నడుచుకుంటూ వెళ్లిన దృశ్యం అందరినీ ఆకర్శించింది. సిపిఐ రాష్ట్రకార్యదర్శి కూనంనేని సాంబశివరావు, తెలుగుదేశం పార్టీ తెలం గాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌తోపాటు పార్టీకి చెందిన ఇతర ముఖ్య నేతలు హాజరు కాగా, చీఫ్ సెక్రెటరీ సోమేశ్‌కుమార్,డిజిపి మహేందర్‌రెడ్డి ఇతర సీనియర్ ఐఎఎస్,ఐపిఎస్ అధికారులు కుటుంబ సమేతంగా హాజ రయ్యారు. దాదాపుగా గంటకు పైగా రాజ్‌భవన్‌లో ఉన్న రాష్ట్రపతి రాత్రి 9 గంటల తర్వాత బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంకు బయల్దేరి వెళ్లారు.

## శ్రీశైలం మల్లన్నను దర్శించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

### ఘనంగా స్వాగతం పలికిన ఎపి రాష్ట్ర మంత్రులు, రాష్ట్రపతి వెంట కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ గవర్నర్ తమిళిసై తదితరులు



శ్రీశైలం మల్లన్న ఆలయంవద్ద రాష్ట్రపతి ముర్ము, తెలంగాణ గవర్నర్ తమిళిసైకి ఘనంగా స్వాగతం పలుకుతున్న ఎపి రాష్ట్రమంత్రి రోజా

**శ్రీశైలం ప్రాజెక్టు, డిసెంబరు26, ప్రభాతవార్త:** అష్టాదశ జ్యోతిర్లింగక్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను సోమవారం నాడు భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శ్రీశైల భ్రమ రాంబా మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్నారు. ముందుగా వారు సున్నిపెంట హెలిప్యాడ్‌కు ఉదయం 11.45 గంటలకు చేరుకున్నారు. భారతరాష్ట్రపతి ద్రౌపది ముర్ము వెంట తెలంగాణా రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరాజన్ వచ్చారు. సున్నిపెంట హెలిప్యాడ్ వద్ద రాష్ట్రపతి ముర్ముకు తెలంగాణా గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ ఘనస్వాగతం పలికారు. తదుపరి ఎపి ఉపముఖ్యమంత్రి, దేవదాయశాఖ మంత్రివర్యులు కొట్టు సత్యనారయణ, ఆర్ధిక, ప్రణాళిక, శాసనసభ వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, భారత పర్యాటక అబివృద్ధి, సాంస్కృతికశాఖ మంత్రివర్యులు కిషన్ రెడ్డి, నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి, స్థానిక ఏమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరి ప్రవీణ్‌కుమార్, ఏడిజిపి ఎల్‌ఎల్‌ఓ రవిశంకర్, నంద్యాల జిల్లా కలేక్టర్ మునజీర్ జిలానీ సామూన్,జిల్లా ఎస్పి రఘువీర్‌రెడ్డిలు స్వాగతం పలికారు.తదుపరి సున్నిపెంట హెలిప్యాడ్ నుండి రోడ్డుమార్గం గుండా 12.45 గంటలకు శ్రీశైలంకు చేరుకున్నారు. ఆలయ రాజగోపురం వద్ద గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్,ఏపి ఉప ముఖ్యమంత్రి కోట్టు సత్యనారయణ,పర్యాటకశాఖ మంత్రి వర్యలు ఆర్.కె.రోజారెడ్డి, దేవదాయశాఖ కమిషనర్ హరి జవహర్‌లాల్, దేవస్థానం ఈఓ ఎస్.లవన్న, ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, అర్చకస్వాములు, వేదపండింతులు, ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం ముందుగా రత్నగర్భ గణపతి స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్రపతి ముర్ము, తెలంగాణా గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ శ్రీ మల్లికార్జునస్వామికి రుద్రభిషేకం, శ్రీభ్రమరాంభ దేవి అమ్మవార్లకు కుంకుమార్చన ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు.అనంతరం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు,తెలంగాణా గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్‌కు అర్చకస్వాములు, వేదపండిం తులు, అశీర్వచనాలు వల్లించి తీర్ధప్రసాదాలను అంద జేసారు. తదుపరి స్వామివారి శేషవస్త్రలతో సత్కరించి శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామివార్ల చిత్రపటాలను ఉపముఖ్యమంత్రి కొట్టు సత్య నారయణ, ఎమ్మేల్యే శిల్పాచక్రపాణిరెడ్డి, దేవదాయ శాఖ కమీషనర్ డాక్టర్ హరిజవహర్‌లాల్, ఈఓ ఎస్.లవన్న, ధర్మ కర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డిలు అందజేసారు.

## చైనాలో లక్షల్లో పెరుగుతున్న కేసులు

### వైరస్ బాధితులతో ఆస్పత్రులు కిటకిట

### త్వరలో 20 లక్షలకు చేరనున్నట్లు అంచనా

**బీజింగ్, డిసెంబర్ 26:** చైనాలో కొవిడ్ 19 వ్యాప్తి భయానక స్థాయికి చేరింది. ఆ దేశంలోని ఒక్క నగరంలోనే రోజుకు 10 లక్షల కేసులు నమోదు కావడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. షాంఘై సమీపంలోని పారిశ్రామిక నగరం జెజియాంగ్‌లో రోజువారీగా 10 లక్షల కేసులు నమోదవుతున్నాయి. భవిష్యత్‌లో ఇక్కడ కేసుల సంఖ్య మరింత పెరగవచ్చునని స్థానిక ప్రభుత్వం అంచనా వేస్తోంది. కొత్త సంవత్సరం సమయంలో రోజువారీ కేసుల సంఖ్య 20 లక్షలకు చేరవచ్చునని అంచనా వేస్తున్నట్లు జెజియంగ్ ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ నగరంలో మొత్తం 6 కోట్ల 54 లక్షలమంది నివాసముంటున్నారు. ప్రస్తుతం స్థానిక ఆస్పత్రుల్లో 13వేలమంది కొవిడ్‌బాధితులకు చికిత్స అందిస్తున్నారు. పరిస్థితి రోజురోజుకూ ఆందో ళనకరంగా మారుతున్నా..చైనా మాత్రం అధికారికంగా కరోనా బాధితులు, మృతుల వివరాలను ప్రకటించడంలేదు. న్యుమోనియా, శ్వాసకోశ సమస్యలతో బాధపడ్తూ చనిపోయినవారినే కొవిడ్ మరణాలుగా గుర్తిస్తున్నారు. రీసెర్చ్ సంస్థ క్యాపిటల్ ఎకనామిక్స్ ప్రచురించిన పత్రంలో..రానున్న రెండు వారాలు చైనాలో అత్యంత ప్రమాదకరంగా కేసులు పెరుగుతాయని పేర్కొంది. నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలు ప్రయాణాలు సాగిస్తారని, దాంతో ఇప్పటివరకు కరోనా వ్యాప్తి జరగని ప్రాంతాలకు కూడా అది విస్తరిస్తుందని ఆ సంస్థ అంచనా వేసింది. వచ్చే ఏడాది కాలంలో చైనాలో కరోనా వల్ల మరణించేవారి సంఖ్య 10 లక్షల నుంచి 20 లక్షల వరకు ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. చైనా అధికారికంగా చెబుతున్న లెక్కలన్నీ చాలాతక్కువగా చూపుతున్నవేనని ప్రపంచ ఆరోగ్య సంస్థ విమర్శించింది.



## విమానాశ్రయాలకు సమీపంలో 5జి స్టేషన్లకు నో

### ఆదేశించిన టెలికం శాఖ

న్యూఢిల్లీ, డిసెంబరు 26: విమానాశ్రయాలకు సమీపంలో ఉండే వారికి 5జి సేవలు ఇప్పట్లో అందే అవకాశాలు కనిపించడం లేదు. ఎందుకంటే ఎయిర్‌పోర్టులకు సమాపంలో 5జి బేస్ స్టేషన్లను ఏర్పాటు చేయవద్దంటూ టెలికం ఆపరేటర్లు టెలికం శాఖ తాజాగా ఆదేశించింది. సిబ్యాండ్ 5జి బేస్ స్టేషన్లను అన్ని విమానాశ్రయాలకు సమీపంలో 2.1 కిలోమీటర్ల పరిధిలో ఏర్పాటు చేయవద్దని కోరుతూ టెలికం ఆపరేటర్లకు టెలికంశాఖ ఒక లేఖ రాసింది. టెలికం సర్వీస్ ప్రొవైడర్లు విమానాశ్రయం రన్ వే ముగింపు నుంచి 2100 మీటర్ల వరకు, రన్ వే సెంటర్ లైన్ నుంచి 910 మీటర్ల వరకు ఎలాంటి 5జి, ఐఎంటి బేస్ స్టేషన్లను 3300,3670 మెగాహెర్ట్జ్ బ్యాండ్‌లో ఏర్పాటు చేయవద్దని ఆదేశించింది. డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ పాత విమానాల్లో రేడియో ఆల్టీమీటర్లను మార్చేంతవరకు తాజా ఆదేశాలు అమల్లో ఉంటాయని టెలికం శాఖ పేర్కొంది. తాజా ఆదేశాలతో విమానాశ్రయాలకు 2 కిలోమీటర్ల లోపు ఉండే వారికి 5జి సేవలు అందకుండా పోతాయి. అంతేకాదు, విమానాల్లో రేడియో ఆల్టీమీటర్లు మార్చేందుకు చాలా సమయమే పట్టవచ్చు. దీంతో 2023లోనూ ఆయా ప్రాంతాల్లోని వారికి సేవలు అందడం అనుమానమేనని తెలుస్తోంది. సీబ్యాండ్‌లోని 5జి రేడియో తరంగాలు, విమానాల రేడియో ఆల్టీమీటర్లపై ప్రభావం చూపిస్తుండడమే సమస్యకు కారణం. ప్రమాదాలు జరుగుతాయన్న ఆందోలనతో, ముందస్తు జాగ్రత్తగా ఈ చర్య తీసుకున్నట్లు తెలుస్తోంది.



## డ్రోన్‌తో మెట్రో రైళ్లకు ఆటంకం దర్యాప్తు చేపట్టిన అధికారులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** ఢిల్లీలో మెట్రో రైలు కార్యకలాపాలకు ఓ డ్రోన్ ఆటంకం కలిగించింది. జసోలా విహార్, షహీన్‌బాగ్ నుంచి బొటానికల్ గార్డెన్ వైపుకు వెళ్లే మెట్రో రైళ్లు కొద్దిసేపు ఆగిపోయాయి. భద్రత కారణాల వల్ల రైళ్ల రాకపోకలను నిలిపివేసినట్లు ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ తెలిపింది. మజెంట లైనులో సర్వీసులు ఆగిపోయినట్లు ఢిల్లీ మెట్రోరైల్ ట్వీట్ చేసింది. మిగతా లైన్లలో యధావిధిగా రాకపోకలు కొనసాగుతున్నట్లు పేర్కొంది. దాదాపు గంట తర్వాత సర్వీసులు పునఃప్రా రంభమైనట్లు మెట్రో రైలు సమాచారం ఇచ్చింది. డ్రోన్ ఘటనపై ఢిల్లీ పోలీసులు వెంటనే స్పందించారు. డాగ్ స్క్వాడ్‌తో ఘటనా స్థలాన్ని పరిశీలించగా డ్రోన్‌లో ఔషధాలు కనిపించాయి. అది నొయిడాకు చెందిన ఓ సంస్థ డ్రోన్ అని తేలింది. ఈ డ్రోన్‌కు డిజిసిఎ అనుమతి ఉందో లేదో పరిశీలిస్తున్నామని, దర్యాప్తు ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని మెట్రో డిసిపి జె.మణి తెలిపారు.

## ప్రపంచవ్యాప్తంగా భారత్‌లోనే ప్రజలు క్షేమంగా ఉంటున్నారు

### సిద్ధిఖీ వ్యాఖ్యలను తిప్పికొట్టిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్‌రాయ్

**పాట్నా, డిసెంబరు 26:** భారత్‌లో పరిస్థితులు బాగోలేవు. అందుకే నా పిల్లలను విదేశాల్లో స్థిరపడాలని సూచించా అంటూ బీహార్ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ పార్టీకి చెందిన అబ్దుల్ బారీ సిద్ధిఖీ చేసిన వ్యాఖ్యలను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్‌రాయ్ తిప్పికొట్టారు. ప్రపంచ దేశాలన్నింటిలో కేవలం భారతదేశంలోనే ప్రజలంతా క్షేమంగా ఉన్నారని అన్నారు. ఇక్కడ మైనారిటీలతో సహా ప్రజలందరు కేవలం భారత్‌లోనే క్షేమంతా ఉండగలుగుతున్నారు. వారికి భద్రత కల్పించడమే కేంద్రం విధానం. సిద్ధిఖీ వ్యాఖ్యలు ఏదో ఆవేశంలో మాట్లాడినట్లుగా ఉన్నాయి తప్ప అందులో ఏ మాత్రం నిజం లేదు అని నిత్యానంద్‌రాయ్ తెలిపారు. దేశంలో పరిస్థితులు బాగోలేవని, అందుకే తన పిల్లల్ని విదేశాల్లో స్థిరపడాలని సూచించినట్లు ఇటీవల సిద్ధిఖీ చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ఉన్న పరిస్థితుల గురించి వెల్లడించేందుకు నేనొక ఉదాహరణ ఇవ్వాలనుకుంటున్నాను. నాకు ఇద్దరు పిల్లలు. కుమారుడు హార్వర్డ్‌లో చదువుతున్నాడు. కుమార్తె లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి పట్టా పొందింది. ఇక్కడి పరిస్థితులు బాగోలేవని, అందుకే అక్కడే ఉద్యోగాలు సంపాదించి స్థిరపడాలని వారికి సూచించాను అని సిద్ధిఖీ అన్నారు. బిజెపి ప్రస్తావన తీసుకురాకుండా పరోక్షంగా ఆయన ఈ వాఖ్యలు చేశారు.

## తైవాన్ గగనతలంలో చైనా యుద్ధ విన్యాసాలు

### 71 యుద్ధ విమానాలు, 7 యుద్ధ నౌకల మోహరింపు

**తైపీ, డిసెంబర్ 26:** ఓవైపు చైనాలో కరోనా కల్లోలం సృష్టిస్తున్నా..ఆ దేశం దూకుడు తగ్గలేదు. తైవాన్ చుట్టూ భారీ సైనిక విన్యాసాలు చేపట్టింది. డ్రాగన్ ఏకంగా 71 యుద్ధ విమానాలు, ఏడు యుద్ధ నౌకలను తమవైపు పంపిందని తైవాన్ సోమవారం వెల్లడించింది. తమ గగనతలంలో చైనా వైమానిక దళం చేపట్టిన అతిపెద్ద చొరబాటు ఇదేనని తైవాన్ పేర్కొంది. సోమవారం ఉదయం 6 గంటల సమయానికి తైవాన్ పరిసరాల్లో 71 యుద్ధ విమానాలు, ఏడు యుద్ధ నౌకల కదలికలు నమోదయ్యాయి. 24 గంటల వ్యవధిలో మొత్తం 47 యుద్ధ విమానాలు తైవాన్ జలసంధి మధ్యరేఖను దాటాయి. తైవాన్ నైరుతి గగనతలంలోని రక్షణ జోన్‌లోకి ప్రవేశించాయి. ఈ పరిస్థితిని తమ సాయుధ బలగాలు పర్యవేక్షించాయని తైవాన్ రక్షణశాఖ తెలిపింది. చైనా తమపై బెదిరింపులకు పాల్పడుతోందని తైవాన్ విమర్శించింది. కాగా, తైవాన్, అమెరికాల రెచ్చగొట్టే చర్యలకు ప్రతిస్పందనగానే తమ సైనిక విన్యాసాలని చైనా సమర్థించుకుంది. తమ సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతను కాపాడుకునేందుకు అన్ని చర్యలు చేపడ్తామని చైనా తెలిపింది. అమెరికా ఇటీవలే తైవాన్‌కు 10 బిలియన్ డాలర్ల సైనిక సాయం అందిస్తామని తెలిపింది. రక్షణ సామగ్రిని కూడా అందిస్తామని పేర్కొంది. అమెరికా నిర్ణయాన్ని చైనా తీవ్రంగా వ్యతిరేకించింది.







ప్రముఖ నిర్మాత సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్‌యెర్నేని, వై.రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మెగాస్టార్ చిరంజీవి, బాబీ కొల్లి కాంబినేషన్‌లో వాల్తేరు వీరయ్య. నటసింహ నందమూరిబాలకృష్ణ -గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వీరసింహారెడ్డి చిత్రాలు 2023 సంక్రాంతి కానుకగా విడుదల కానునానయి.. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న వాల్తేరు వీరయ్య జనవరి 13న విడుదల కానుండగా, వీరసింహారెడ్డి జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ రెండుచిత్రాలకు సంబంధించిన పాటలకు విజే శేఖర్‌మాస్టర్ కొరియోగ్రఫీ అందించారు. ఈసందర్భంగా ఆయనతో ఇంటర్వ్యూ విశేషాలు.

# ఇది ఇంకా పెద్ద పండగ

**చిరంజీవి, బాలకృష్ణ లాంటి ఇద్దరు పెద్దస్టార్ హీరోల సినిమాలకు పనిచేయటం సవాల్ అన్పించిందా?**
పాటలుచేస్తున్నపుడు రెండు సినిమాలు పండక్కి వస్తాయని తెలియదు.. అలాగే ఎలాంటి ఒత్తిడి లేకుండా పనిచేశాను. ఇపుడు రెండు సినిమాల పాటలు, లిరికల్ వీడియోలు ఒకదానితర్వాత ఒకటి విడుదల అవుతుండటంతో టెన్షన్ పుడుతోంది (నవ్వుతూ).. కానీచాలా ఆనందంగా ఉంది..

**హీరోల అభిమానుల మధ్య మా హీరో మీ హీరో అని కంపారిజన్లు పెరుగుతుంటాయి కదా.. ఈ విషయంలో ఒత్తిడి ఉంటుందా?**
అదేం లేదండీ.. ఈ ప్రాసస్ ని ఎంజాయ్ చేస్తున్నాను.. సంక్రాంతికి ఇద్దరు పెద్ద హీరోలు ఒకేసారి వస్తున్నారు . నాకైతే ఇంకా పెద్ద పండుగ .. వాల్తేరు వీరయ్యలో అన్ని పాటలు చేశాను. వీరసింహారెడ్డిలో రెండు పాటలు చేశాను.. చాలా ఆనందంగా ఉంది.



**ఇద్దరు పెద్దహీరోలతో పనిచేసినపుడు ఎలా ప్రీపేర్ అవుతారు?**
మొదట పాటికి ఏంకావాలో దాని ప్రకారం వెళ్తాం.. తర్వాత హీరో బాడీ లాంగ్వేజ్‌కి ఎలాంటి స్టెప్స్,మూమెంట్స్ అయితే బావుం టాయో అనేది మౌల్డ్ చేసుకుంటూ వెళ్తాం.. అంతే ఇంతకుమించి ఎక్కువ ఆలోచించినా సరిగ్గా ఫోకస్ చేయలేం..

**చిరంజీవి, బాలకృష్ణ టాప్ హీరోలు, ఇద్దరూ మంచి డ్యాన్సర్లు, ఈ ఇద్దరిలో ఉన్నయూనిక్ క్వాలిటీ ఏంటి?**
ఇద్దరిలోఉన్న యూనిక్ క్వాలిటీ డిడికేషన్.. ఒక మూమెంట్ వస్తే అదిపూర్తయ్యేవరకూ రిలాక్స్ అవ్వరు.. ఆ డెడికేషన్ ఇద్దరిలోచూశా... అలాగే టైమింగ్ సెన్స్.. వారిద్దరి దగ్గర నుంచి నేర్చుకోవాలిన విషయాలివి..

**ఇలాంటి స్టెప్స్ కావాలని అడుగుతుంటారా?**
అలా ఏం ఉండదండి.. కొత్తగా చేయాలని మాత్రంచెబుతుం టారు. అయితే నేను మాత్రం ఒకదానికి రెండు మూడు ఆప్షన్లు తీసుకుని వెళ్తాను.. వారి బాడీ లాంగ్వేజ్‌కి ఏది బాగుంటుం దో అది పెడతాం..

**వాల్తేరు వీరయ్యలో మీకు సవాల్‌గా అన్పించిన పాట?**
వాల్తేరు..లో అయిదు పాటలునానయి.. ఏ పాటకు ఆ పాటే ప్రత్యేకం.. ప్రతిపాటను డిఫరెంట్‌గా చేశాం.. ఈ విషయంలో కాస్త ఎక్కువగా కష్టపడ్డాం.. ఒకటి మాస్, మరొకటి క్లాస్‌లో మాస్,, మరొకటి ఫుల్ మెలోడీ,, ఇలా చేయటానికి కొంచెం ఎక్కువ వర్క్ అవుట్ చేయాలి..

**మైత్రీ మూవీ మేకర్స్ గురించి?**
ఈ మధ్యకాలంలో మైత్రీ మూవీ మేకర్స్‌లో చాలా పాటలు చేశాను.. వారితో పనిచేయటం ఒక కంఫర్ట్‌గా ఉంటుంది.. మాకు ఏది కావాలన్నా సమకూరుస్తారు. ఎక్కడా రాజీపడరు.. అద్భుతమైన నిర్మాతలు.

**డాన్స్‌ల్లో కొత్తదనం చూపించటానికి ఎలాంటి ప్రయత్నాలు చేస్తుంటారు?**
ముందు ఒక పాటకు రెండుమూడు వెర ్షన్స్ చేస్తాం.. ఎక్కువ ప్రాక్టీస్ రిహార్సల్స్ చేస్తాం. ఇలా కాకుండా మరోలా చేస్తేఎంటా ఉంటుందో చూస్తాం.. దీని నుంచే కొత్త మూమెంట్స్ ఆలోచనలు వస్తాయి.

**చాలా బిజీ కొరియోగ్రాఫర్‌గా ఉంటున్నారు. పెద్ద హీరోలు మీరే కావాలని అంటున్నారు. ఎలా అన్పిస్తుంది?**
ఇది గాడ్ గిఫ్ట్ . అదృష్టం.. చాలా ఆనందంగా ఉంది.. నటన,దర్శకత్వంపై ప్రస్తుతానికి ఆసక్తి లేదు. నాదృష్టిఅంతా కొరియోగ్రఫీ పైనే ఉంది.

**ప్రస్తుతం చేస్తున్న సినిమాలు?**
మహేష్‌గారు -త్రివిక్రమ్ గారి సినిమా, అలాగే రవితేజ గారి రావణాసుర, టైగర్ నాగేశ్వరరావు సినిమాలు జరుగుతున్నాయి.

# అన్‌స్టాపబుల్.. టీజర్ లాంచ్

పిల్లా నువ్వులేని జీవితం, ఈడోరకం ఆడోరకం.. వంటి హాస్య ప్రధాన చిత్రాలతో రచయితగా తనదైన ముద్ర వేసుకున్న డైమండ్ రత్నబాబు దర్శకత్వంలో రూపొందుతున్న హిలేరియస్ ఎంటర్‌టైనర్ అన్‌స్టాపబుల్.. బిగ్‌బాస్ విన్నర్ విజె సన్నీ, సప్తగిరి హీరోలుగా నటిస్తున్నారు.



ఈచిత్రంలోనక్షత్ర, అక్సా ఖాన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఎ2బి ఇండియా ప్రొడక్షన్‌లో రజిత్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. హైదరాబాద్, నిజామాబాద్, గోవాలోచిత్రీకరణ జరుపుకునన ఈచిత్రం షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనులకు రెడీ అవుతోంది.. తాజాగా కింగ్ నాగార్జున టీజర్‌ను విడుదల చేశారు. టీజర్ ఆద్యంతం ఆసక్తిని పెంచి మంచి వినోదం అందించింది..సన్నీ, సప్తగిరిలను మోసగాళ్లయి బెస్ట్‌ఫ్రెండ్స్‌గా పరిచయం చేశారు. ఈచిత్రానికి కోప్రొడ్యూసర్లుగా షేర్ రఫీ, బిట్టు, రాము పురుగొండ వ్యవహరిస్తున్నారు. త్వరలోనే ఈచిత్రం రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించనున్నారు.

# బర్త్‌డే స్పెషల్‌గా..



యంగ్ టాలెంటెడ్ నవీన్ పోలిశెట్టి, అందాల తార అనుష్కశెట్టి హీరోహీరోయిన్లుగా యూవీ క్రియేషన్స్ సంస్థ ఓచిత్రాన్నినిర్మిస్తోంది.. ఈ సినిమాకు పి.మహేష్‌బాబు దర్శకత్వం వహిస్తున్నారు.. ఈసినిమాలో అనుష్క చెఫ్ పాత్రలో నటిస్తున్నారు.. ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ జరుగుతోంది.. సోమవారం హీరో నవీన్ పోలిశెట్టి పుట్టినరోజు సందర్భంగా ఆయన క్యారెక్టర్ లుక్‌ను విడుదల చేశారు. ఈచిత్రంలో నవీన్ పోలిశెట్టి స్టాండప్ కమెడియన్ సిద్ధుపోలిశెట్టి క్యారెక్టర్‌లో కన్పించనున్నారు. కామెడీ టైమింగ్‌లో మంచి పేరున్న నవీన్ స్టాండప్ కమెడియన్‌గా మరింతగా నవ్వించనున్నారు.. ఈసినిమా ప్రస్తుతం రెగ్యులర్‌చిత్రీకరణలో ఉంది. వచ్చే ఏడాది తెరపైకి రానున్న ఈ మూవీపై అంచనాలు ఏర్పడ్డాయి..

# ఈ నెలాఖరున 'చేజింగ్'



క్రాక్, నాంది, యశోద సినిమాలతో ప్రేక్షకులను అలరించి మంచి గుర్తింపు సంపాదించుకున్నారు వరలక్ష్మీశరత్‌కుమార్.. సీనియర్ హీరో శరత్‌కుమార్ కుమార్తెగా సినీరంగ ప్రవేశంచేసి తనకంటూ ఓ ఇమేజ్‌ను క్రియేట్ చేసుకుంది.. తన పాత్రలోవైవిధ్యత ఉండేలా చూసుకుంటూ స్టార్ నటిగా ఎదుగుతున్న వరలక్ష్మీశరత్‌కుమార్ నటిస్తున్న తాజా చిత్రం ఛేజింగ్. కంటెంట్ ఉన్న కథలను ఎంచుకుంటూ విబిన్నమైన పాత్రలతో స్పెషల్ క్రేజ్ అందుకుంది. పాజిటివ్ రోల్స్‌తోపాటు నెగిటివ్‌రోల్స్‌కూడ చేస్తూ, తమిళ, తెలుగు ప్రేక్షకులమనసు దోచుకుంది..ఈ క్రమంలోనే ఇపుడు మరో డిఫరెంట్ కాన్సెప్ట్ స్టోరీ ఛేజింగ్ తోతెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసినిమాకు వీరకుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. మదిలగన్ మునియాండి నిర్మాతగా వ్యవహరించారు. తెలుగులోశ్రీలక్ష్మీ జ్యోతిక్రియేషన్స్ బ్యానర్‌పై ఏఎన్ బాలాజీ ఈ సినిమాను విడుదలచేస్తున్నారు. తాషి సంగీతం అందిస్తున్నారు.. ఇప్పటికే తమిళంలో సక్సెస్ అందుకున్న ఈచిత్రాన్ని తెలుగులో డిసెంబర్ 31న విడుదల చేస్తున్నారు. ఈమేరకు మేకర్స్ అధికారిక ప్రకటన చేశారు.

# రొమాంటిక్ యూత్‌ఫుల్ కథతో 'రాజయోగం'

సాయి రోనక్, అంకిత సాహా, బిస్మి నాస్ హీరో, హీరోయిన్లుగా నటిసైడ్తున్న సినిమా రాజయోగం.. ఈచిత్రానిన శ్రీ నవబాలా క్రియేషన్స్ , వైష్ణవి నటరాజ్ ప్రొడక్షన్స్ పతాకాలపై మణి లక్ష్మణ్‌రావు నిర్మిస్తునానరు. ఒక వైవిధ్యమైన కథాంశంతో దర్శకుడు రామ్ గణపతి రూపొందిస్తున్నారు.. ఈసినిమా ఈనెల 30న విడుదల కానుంది.. ఈసందర్భంగా దర్శకుడు మీడియాతో



మాట్లాడారు.. చిన్న తనంనుంచి సినిమా లంటే ఇష్టమని చదువు పూర్తయ్యాక ఎక్కువగా యానిమేషన్ ఫీల్డ్‌లో చాలా ఏళ్లు పనిచేశాన న్నారు. వర్క్‌లో భాగంగా ప్యారిస్‌లో 9ఏళ్లు ఉన్నానని అన్నారు. తర్వాత ఇండియాకు వచ్చి ఒక మంచిసినిమా తీయాలనే ఇఈ అనేసినిమా తీశాన న్నారు..అయితే అది నిరుత్సాహ పరిచిందన్నారు. ప్రేక్షకులు చిన్న సినిమాలు చూడటానికి థియేటర్స్ రావాలి అంటే ఆ సినిమాలో ఏదో విషయం ఉండాలన్నారు. అలా ఏదో ఒకటి అట్రాక్ట్ అయ్యే విషయం ఉంటేనే ప్రేక్షకులు థియేటర్లకు వస్తున్నారన్నారు.. అందుకే ఈసారి యూత్‌ను బాగా అట్రాక్ట్ చేసేలా కమర్షియల్ సినిమా తీయాలని ఫ్రెండ్స్‌తో కలిసి మంచిరొమాంటిక్ యూత్‌ఫుల్ సబ్జెక్టు తీశామన్నారు..ఇది క్రైమ్ కామెడీ అని కూడ అనుకోవచ్చున్నారు. అజయ్‌ఘోష్, ప్రవీణ్, గిరి, భద్రం, షకలక శంకర్ తాగుబోతు రమేష్ తదితరులు నటించారన్నారు.. సినిమా చాలా బాగా వచ్చిందనాన్రు. అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు హీరోగా నటించిన సాయిరోనక్ చాలా బాగా చేశాడన్నారు. అరుణ మురళీధరన్ సంగీతం అందించారన్నారు. అంకిత సాహా, బిస్మి నాస్‌లు చాలా చక్కగా నటించారన్నారు.

# నువ్వే నాప్రాణం .. ప్రీరిలీజ్ వేడుక

వరుణ్ కృష్ణ ఫిల్మ్స్ బ్యానర్‌పై శేషు దేవరావ్ మలిశెట్టి నిర్మాణంలో శ్రీకృష్ణ మలిశెట్టి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం నువ్వే నా ప్రాణం.. కిరణ్‌రాజ్, ప్రియా హెగ్డే హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రంలో సుమన్, భానుచందర్ ప్రధాన పాత్రల్లోనటిస్తున్నారు. ఈచిత్రం షూటింగ్ పూర్తిచేసుకుని



ఈనెల 30న విడుదల కానుంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. అనంతరం యూనిట్ మీడియాతో మాట్లాడింది.. నిర్మాత శేషుదేవరావ్ మలిశెట్టి మాట్లాడుతూ, తొలి సారిగా సినిమా రంగంలోకి అడుగుపెట్టా మన్నారు.. మమ్మల్ని ఆదరించి మా సినిమాను హిట్ చేయాలని కోరుకుంటు న్నానని అన్నారు. ఈచిత్రంలోసుమన్, భానుచందర్ లాంటి లెజండ్స్ నటించారన్నారు. దర్శకుడు శ్రీకృష్ణ మల్లిశెట్టి మాట్లాడుతూ, ఈచిత్రాన్ని ఒక ధ్యేయంతో తీశామన్నారు. ఈచిత్రంలో ఫైట్స్, సాంగ్స్ చాలా అద్భుతంగా వచ్చాయన్నారు.. ప్రియాహెగ్డే కూడ చాలా బాగా నటించిందన్నారు. కన్నడ, తెలుగు, చిత్రాల్లో ఇప్పటి వరకు ఏడెనిమిది చిత్రాల్లో నటించిందన్నారు. మ్యూజిక్ కూడ చాలా బాగా వచ్చిందన్నారు.. శ్వేతాశర్మ చాలా అద్భుతమైన డ్యాన్స్ పెర్ఫామెన్స్‌చేసిందన్నారు. కార్యక్రమంలో హీరో కిరణ్‌రావ్, హీరోయిన్ ప్రియా హెగ్డే, భానుచందర్, సుమన్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ఫైట్ మాస్టర్ మల్లి,లిరిసిస్ట్ వెంకట్, సీనియర్ నటుడు తిలక్, శ్వేతాశర్మ, సంగీత దర్శకుడు మణిజెన్నా, పీఆర్వో చందు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'జయహో రామానుజ' ఈవెంట్



సుదర్శనం ప్రొడక్షన్స్‌లో జయహో రామానుజ చిత్రానిన లయన్ డాక్టర్ సాయివెంకట్ స్వీయ దర్శకత్వంలోనటిస్తున్న చిత్రానికి సాయిప్రసన్న ప్రవలిక నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.. ఈ మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను తాజాగా నిర్వహించారు. బిసి కమీషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్, ఎఫ్‌డిసి కూర్మాచలం అనీల్‌కుమార్, తెలుగు ఫిలిం చాంబర్ ప్రెసిడెంట్ బసిరెడ్డి, తెలుగుఫిలింఛాంబర్ జనరల్ సెక్రటరీ ప్రసన్నకుమార్, నటుడుసుమన్, సింగర్ పద్మ, తుమ్మలపల్లిరామ సత్యనారాయణ పాల్గొన్నారు. సుమన్ మాట్లాడుతూ, ఈచిత్రం ఫస్ట్‌లుక్ చూసిన తర్వాత కాన్ఫిడెంట్ అన్పించిందన్నారు. క్యారెక్టర్‌కు గెటప్ బాగా సూటయితే సినిమా బాగా వస్తుందన్నారు.. రామానుజం పాత్రకు సాయి వెంకట్ గెటప్ చాలా బాగా సెట్ అయ్యిందన్నారు. తాను చేసిన ఢిల్లీ రాజు క్యారెక్టర్ చాలా బాగా నచ్చిం దన్నారు. కార్యక్రమంలో దర్శక, నిర్మాత లయన్ సాయివెంకట్, అశ్వాపురం వేణుమాధవ్, ఎఫ్‌డిసి చైర్మన్ కూర్మాచలం అనీల్‌కుమార్, హీరోయిన్ జోశర్మ, సింగర్, నిర్మాత సాయిప్రసన్న, నిర్మాత, డైరెక్టర్, కొరియోగ్రాఫర్ ప్రవలిక తదితరులు మాట్లాడారు.

# 'మైఖేల్' నుంచి ఫస్ట్ సింగిల్..



ప్రామిసింగ్ స్టార్ సందీప్ కిషన్ తనమొదటి పాన్‌ఇండియాచిత్రం మైఖేల్ టీజర్‌లోయాక్షన్ ప్యాక్డ్ పెర్ఫామెన్స్‌తో అందరినీ ఆశ్చర్యపరిచారు. దీని కోసం సందీప్ కిషన్ అద్భుతంగా ట్రాన్స్ పర్మేషన్ అయ్యారు.. ఈచిత్రాన్ని రంజిత్ జయకోడి దర్శకత్వం వహిస్తున్నారు.. మోస్ట్ హ్యాపెనింగ్ ప్రొడక్షన్ హౌస్ శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి , కరణ్ సి. ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పితో కలిసిభారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ భరత్ చౌదరి, పుస్కూర్ రామ్మోహన్‌రావుల జాయింట్ ప్రొడక్షన్ వెంచర్.. నారాయణ్‌దాస్ కె.నారంగ్ సమర్పకులుగా ఉన్నారు. ఈచిత్రం ఫస్ట్‌సింగిల్ విడుదల తేదీని ప్రకటిస్తూ పోస్టర్‌ను విడుదల చేశారు.. ఇది ఈనెల 28న విడుదల కానుంది.. పోస్టర్‌ల సందీప్ కిషన్, దివ్యాంశ కౌశిక్ రొమాంటిక్‌గా కన్పిస్తున్నారు.. సామ్ సిఎస్ సంగీతం అందిస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో ఈ పాటను విడుదల చేయనున్నారు. స్టార్ డైరెక్టర్ గౌతమ్ వాసుదేవ్ మీనన్ విలన్‌గానటిస్తున్నారు.. వరలక్ష్మీ శరత్‌కుమార్, వరుణ్ సందేశ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈచిత్రం విడుదల కానుంది.. త్వరలోనే విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్నారు.

# బంగారు పతకాలు సాధించి స్ట్రాంగ్ ఉమెన్‌గా..





పవర్ లిఫ్టింగ్ అంటే.. కండలు తిరిగిన మగవాళ్ల వ్యవహారం గానే ఇప్పటికీ చూస్తాం. 'ఇలాంటివి ఆడపిల్లలకు సరిపడవు' అనే మాటలే వింటాం. ఆ వివక్షనీ, వ్యతి రేకతని తోసి రజని నిరూపించు కుంటున్నారీ అమ్మాయిలు. అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధించి స్ట్రాంగ్ ఉమెన్‌గా నిలిచారు విజయవాడకు చెందిన నీలం మణిశ్రావణి, తిరుపతి అక్కాచెల్లెళ్లు మౌనిక, రష్మితలు..

**మా అమ్మ పవర్ లిఫ్టరే! ...** అమ్మ ప్రోత్సాహంతో ఇందులో అడుగుపెట్టిన 18 ఏళ్ల మణిశ్రావణి న్యూజిలాండ్‌లో కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో 'స్ట్రాంగ్ ఉమెన్ టైటిల్'ని గెలుచుకుంది. ' మాది మధ్యతరగతి కుటుంబం. నాన్న వెంకట మోహనరావు పూజా సామగ్రి విక్రేత. అమ్మ నీలం భవాని ఏషియన్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ విజేత. తమ్ముడు దేవగణేష్ ఈతలో నేషనల్ మెడలిస్ట్. నా పట్టుదలని గమనించిన అమ్మపవర్ లిఫ్టింగ్‌లో రాణిస్తానని ప్రోత్సహించింది. మంచి గురువుల ఆధ్వర్యంలో శిక్షణ ఇప్పించింది. ఇప్పుడు కోచ్ సందీప్ శిక్షణ ఇస్తున్నారు. అమ్మకోసమే ఇందులోకి వచ్చినా సీనియర్ క్రీడాకారులు సాధించిన పతకాలు నాలో స్ఫూర్తి రగిలించాయి. రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్‌లో రజతాన్ని గెలిచాక సాధించగలననే నమ్మకం వచ్చింది. హైదరాబాద్‌లో జాతీయ ఛాంపియన్‌షిప్‌లో స్క్వాడ్, బెంచ్ ప్రెస్, డెడ్ లిఫ్ట్‌లో మొత్తం 391.5 కేజీల బరువెత్తి ఓవరాల్ పసిడి పతకాన్ని గెలిచా. దాంతో కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్‌క అర్హత సాధించా. న్యూజిలాండ్‌లో జరిగిన కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఓవరాల్ పసిడి పతకంతో పాటు 'స్ట్రాంగ్ ఉమెన్' టైటిల్‌నూ సాధించగలిగా. ప్రస్తుతం మొగల్రాజపురంలోని పిబి సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బిఎస్‌సి రెండో సంవత్సరం చదువుతున్నాను. క్రీడల్లో నా తపనని గుర్తించిన మా కళాశాల ఆర్థిక సాయం అందించి ప్రోత్సహించింది. మరోవైపు విమర్శలూ ఉండేవి. అమ్మాయిలకు ఇలాంటి క్రీడలు ఎందుకనే వారు. వాటిని నేనెప్పుడూ లక్ష్య పెట్టను. ఖేలో ఇండియా యూనివర్సిటీ పోటీలకు అర్హత సాధించడమే ప్రస్తుతం నా లక్ష్యం' అంటోంది మణిశ్రావణి.

**ఎంబిబిఎస్ చదువుతూ...** ఇంట్లో క్రీడాకారులెవరూ లేరు! చిన్నప్పటి నుంచీ ఆటల్లో రాణించిన అనుభవమూ లేదు. గురువు ప్రోత్సాహంతో ఎంబిబిఎస్ చదువుతూ పవర్‌లిఫ్టింగ్‌లో అడుగు పెట్టింది తిరుపతి అమ్మాయికృష్ణాపురం మౌనం.

'మాది మధ్యతరగతి కుటుంబం. నాన్న తితిదేలో డ్రైవర్. పద్మావతి వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ మూడో ఏడాదిలో ఉన్నా. చెల్లి రష్మిత పదో తరగతి. కొన్నాళ్ల క్రితం ఇద్దరం జిమ్‌కెళ్లడం మొదలుపెట్టాం. మేం చేస్తున్న పద్ధతి చేసిన కోచ్ పవర్ లిఫ్టింగ్‌లోకి వెళ్తే బాగా రాణిస్తారని సలహా ఇచ్చారు. చిన్నప్పుడు క్రికెట్ ఆడాలని ఉండేది. కానీ నెరవేరలేదు. అందుకే వెంటనే కోచ్ సలహా మేరకు నేను, చెల్లి పవర్‌లిఫ్టింగ్‌లో శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టాం. పొద్దునే కాలేజీకి వెళ్లే వరకూ, సాయంత్రం సాధన చేస్తా. చెల్లి ఉదయం మాత్రమే సాధన చేస్తుంది. అమ్మా నాన్నలతోపాటు కాలేజీ వాళ్లూ ప్రోత్సహిస్తున్నారు. సాధన మొదలు పెట్టిన కొద్ది కాలంలోనే రాజ మహేంద్రవరంలో రాష్ట్ర స్థాయి పోటీల్లో నేను బంగారు పతకాన్ని.. చెల్లి సబ్ జూనియర్స్‌లో రజతాన్ని గెలిచాం. దీంతో జాతీయ స్థాయిలో డబ్ల్యుపిసి ఆధ్వర్యంలో నోయిడాలో జరిగిన పోటీలలో పతకాలు సాధించా. వైద్య రంగంలో కొనసాగుతూనే పవర్ లిఫ్టింగ్‌లో అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించా. వైద్య రంగంలో కొనసాగుతూనే పవర్ లిఫ్టింగ్‌లో అంత ర్జాతీయ స్థాయిలో రాణించాలనేది నా లక్ష్యం. వైద్య విద్య అంటే క్షణం తీరిక ఉండదు. మరి పవర్ లిఫ్టింగ్‌లో రాణించడం కష్టం కదా అంటుం టారు చాలామంది. అదీ నిజమే. నేను రెంటినీ ఇష్టపడతాను. ఇష్టపడితే ఏదీ కష్టం కాదుగా.. అంటోంది మౌనిక. ❑

## చెలి చిట్కా



నోటిపూతతో బాధపడుతున్నప్పుడు.. దానిమ్మ గింజలకు కాస్త చక్కెర కలుపుకొని తింటూ, నోట్లో చప్పరిస్తూ ఉంటే ఆ సమస్య తగ్గుతుంది. ❑

# 12వ పాశురం

కన్నైత్తిళం కత్తెరుమై కన్టుక్కిరంగి
నినైత్తు ములైవళియే నిన్టుపాల్ శోర
ననైత్తిల్లమ్ శేఱాక్కుమ్ నల్చెల్వన్ తంగాయ్!
పనిత్తలై వీళనిన్ వాశల్ కడైపత్తి
శినత్తినాల్ తెన్నిలంగై క్కోమానై చ్చెత్త
మనత్తుక్కినియానై ప్పాడవుమ్ నీవయ్
తిఱవాయ్
ఇనిత్తానెళున్దిరాయ ఈదెన్న పేరుఱక్కమ్
అనైత్తిల్లత్తారు మఱిన్దేలో రెమ్బావాయ్॥



## తిరుప్పావై

**12వపాట**

పాలపొంగులకన్న జ్ఞానసంపద ఉన్న
అన్నాచెల్లెలివమ్మ అరుదెంచవమ్మ
పదితలల రాక్షసుని పరిమార్చినట్టి
పరమపురుషుని కథలు పాడుచున్నాము
గోపికల గుంపొచ్చి నీగుమ్మమున నిల్చి
పిలుచుచున్నారు మంచులో తలలు తడిసి
అన్ని ఇండ్లవారు, అడ్డగించినవారు
వచ్చి చేరిరి మన వ్రతము తెలిసి
మాటలాడవు ఇదియేమి మాయనిద్ర.

**భావం:** గేదెలు పాలు పితుకువాడు లేకపోవుటచేత లేగదూడలను తల చుకొని, దూడలు పాలుతాగుతున్నట్లు ఊహించుకుని, పొదుగుల నుండి పాలు కార్చుట చేత , ఇల్లంతా బురద అయినది. అటువంటి గేదెలు సంపద యున్న ఒ గోపకుడిని చెల్లెలు ఈరోజు గోపిక. "పై నుంచి మంచుకురుస్తున్నది. మీ ఇంటి ద్వారము పట్టుకొని నిలబడియున్నాము. దక్షణముననున్న లంకాధిపతియైన రావణుని చంపిన మనోభిరాముడగు శ్రీరాముని గానము చేయుచున్నాము. ఇకనైనా మాట్లాడవా? ఏమి ఈ గాఢనిద్ర? ఇకనైనా లేవవా? ఇదంతా ఊరువారు చూస్తున్నారు"అనుచు వెలుపలి గోపికలు లోపల ఉన్న ఈ గోపికను మేల్కొలుపుతున్నారు.

**ఫలం:** అష్టాక్షరీ మంత్రము చదివిన ఫలితం లభిస్తుంది.

# సాబుదానాథాలీ పీట్

సగ్గు బియ్యాన్ని శుభ్రంగా కడిగి రాత్రంతా నానబెట్టుకోవాలి. బంగాళ దుంపలను ఉడికించి, పొట్టుతీసి గుజ్జుగా చేసుకోవాలి. పల్లీలను వేయించి పొడి చేసుకోవాలి.



**కావలసినవి :** సగ్గు బియ్యం- ఒకటిన్నర కప్పు, బంగాళదుంపలు- రెండు, జీలకర్ర- అర టీస్పూన్, పల్లీలు- నాలుగు టేబుల్ స్పూన్లు, అల్లం-చిన్నముక్క, కొత్తిమీర- ఒక కట్ట, నిమ్మరసం-ఒకటీస్పూన్, పంచదార-ఒకటీస్పూన్, ఉప్పు- తగినంత, నూనె-తగినంత.

**తయారీ విధానం :** సగ్గుబియ్యాన్ని శుభ్రంగా కడిగి రాత్రంతా నానబెట్టుకోవాలి. బంగాళదుంపలను ఉడికించి, పొట్టుతీసి గుజ్జుగా చేసుకోవాలి. పల్లీలను వేయించి పొడి చేసుకోవాలి. ఉదయాన్నే సగ్గుబియ్యంలో నీళ్లన్నీ తీసివేసి బంగాళదుంపల గుజ్జు వేసి కలుపుకోవాలి. జీలకర్ర, పల్లీలపొడి, అల్ల, కొత్తిమీర, పంచదార, నిమ్మరసం, తగినంత ఉప్పువేసి మరోసారికలుపుకోవాలి. స్టవ్‌పై పాన్‌పెట్టి ఒక చెంచా నూనె వేసి పాన్‌పై సమంగా అంటేలా రాయాలి. అర చేతులకు కొద్దిగా నూనె రాసుకుని మిశ్రమాన్ని కొద్దిగా చేతుల్లోకి తీసుకుంటూ థాలీ పీట్‌లు ఒత్తుకోవాలి. వీటిని పాన్‌పై వేసి రెండు వేపులా కాల్చుకోవాలి. పాన్‌పెద్దగా ఉంటే ఒకేసారి రెండు మూడు థాలీ పీట్‌లు వేసి కాల్చుకోవచ్చు. చట్నీ లేదా టొమాటో కెచప్‌తో సర్వ్ చేసుకుంటే చాలా రుచిగా ఉంటాయి. ❑

# కనుబొమ్మల్లో చుండ్రు ఉందా?



చుండ్రు.. జుట్టు రాలిపోవడానికి గల ముఖ్య కారణాల్లో ఒకటి. అయితే కొంతమందిలో ఇది కేవలం కురులకు మాత్రమే పరిమితం కాదు.. ప్రత్యేకించి చలికాలంలో కొంతమంది కనుబొమ్మల్లో కూడా చుండ్రు సమస్యతో సతమతమవుతూ ఉంటారు. అయితే ఇంట్లో లభ్యమయ్యే పదార్థాలతోనే ఈ సమస్య నుంచి కొంతవరకు ఉపశమనం పొందచ్చంటున్నారు నిపుణులు.

**వేపనూనెతో...** వేపలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఎక్కువగా ఉంటాయి. వివిధ రకాల చర్మ సమస్యలను నివారిస్తాయి. కొద్దిగా వేపనూనెను చుండ్రు ఉన్న ప్రదేశాల్లో అప్లై చేయడం ద్వారా సమస్య నుంచి ఉపశమనం పొందచ్చు.



**బాదంనూనెతో...** పొడిచర్మతత్వం కారణంగా కనుబొమ్మల వద్ద ఇలాంటి సమస్యతో సతమతమవుతున్నవారు బాదం నూనెతో కాస్త ఉపశమనం పొందచ్చు. కొద్దిగా బాదంనూనె తీసుకొని గోరువెచ్చగా చేసి దాంతో కనుబొమ్మలకు రోజూ వృదువుగా మర్దన చేసుకోవడం ద్వారా మంచి ఫలితం కనిపిస్తుంది. మర్నాడు ఉదయాన్నే చల్లటి నీళ్లతో ముఖాన్ని శుభ్రం చేసుకుంటే సరి! అయితే ఈ చిట్కాను రోజూ రాత్రి నిద్రపోయే ముందు పాటించడం ద్వారా సత్వర ఫలితాలు పొందే అవకాశం ఉంటుంది.

**నిమ్మరసంతో...** నిమ్మరసంలో కొద్దిగా నీళ్ల కలపాలి. ఆ తర్వాత చుండ్రు ఉన్న ప్రాంతంలో ఈ మిశ్రమాని కాటన్ బాల్స్‌తో కళ్లలో పడకుండా జాగ్రత్తగా అప్లై చేసుకోవాలి. తర్వాత 5 నిమిషాల పాటు ఆరనిచ్చి చల్లటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. నిమ్మలో ఉండే యాంటీఫంగల్ గుణాల కారణంగా ఈ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది.

**ఇవి కూడా...** రాత్రంతా నానబెట్టిన మెంతులను మెత్తని పేస్ట్‌లా చేసి ఆ మిశ్రమాన్ని కనుబొమ్మ లకు అప్లై చేయాలి. కాసేపు ఆరనిచ్చి తర్వాత వేడి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. కొద్దిగా కలబంద గుజ్జు తీసుకొని కనుబొమ్మలపై అప్లై చేసి మృదువుగా మర్దన చేసుకోవాలి. తర్వాత గోరువెచ్చటి నీటితో శుభ్రం చేసుకోవాలి.



**జాగ్రత్తలు..** ▸ కనుబొమ్మలకు ఏం అప్లై చేసినా అవి కళ్లలోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

▸ కనుబొమ్మల్లో చుండ్రు సమస్య ఉన్నప్పుడు మూకప్‌కి వీలైనంత దూరంగా ఉండడమే శ్రేయస్కరం.

▸ విటమిన్ సి అధికంగా ఉన్న పదార్థాలను డైట్‌లో భాగంగా చేసుకోవడంతోపాటు పౌష్టికాహారం తీసుకోవడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి.

▸. రోజూ వీలైనంత ఎక్కువ మొత్తంలో నీరు తాగాలి. ఈ జాగ్రత్తలు తీసుకుంటూ సహజసిద్ధమైన చిట్కాలు పాటించినప్పటికీ సమస్యలో ఎలాంటి మార్పు కనిపించక పోయినా లేదా సమస్య మరింత తీవ్రమైనట్లు అనిపించినా వెంటనే నిపుణులను సంప్రదించడం మంచిది. ❑

# చదవడంలో చేయూత..

కొంతమంది అమ్మలు పిల్లలను చదవమని చెప్పినప్పుడల్లా ఏదో ఒక కారణం చెప్పి తప్పించుకుంటారు. బలవంతంగా చదివించినా పరీక్ష రాయడానికి ఆసక్తి చూపించడు. అన్ని విషయాల్లోనూ ఉత్సాహంగా ఉండే పిల్లలు చదువు దగ్గరొకిచ్చే సరికి మొరాయించడానికి కారణాలనేకం అంటున్నారు నిపుణులు. వాటిని గుఇర్తించి సరిచేయాలిన సూచిస్తున్నారు.



రోజూ ఫలానా సమయానికి పుస్తకాలు తీసి చదవాలనే ఆంక్షలు కొంతమంది పిల్లలకు నచ్చవు. వారికిష్టమైన సమయంలోనే చదవడానికి ఆసక్తి చూపిస్తారు. అదేంటో గుర్తించాలి. అలాగే నాకు ఇష్టమైన చోట కూర్చుని చదువుతా అంటే ఆమోదించాలి. నాలుగైదు రోజులు వాళ్లను పరిశీలిస్తే వారెంచుకున్న సమయంలో ఎలా చదువుతున్నారో తెలుస్తుంది. అనుకున్నట్లుగాన హోంవర్క్ పూర్తి చేస్తున్నట్లు గమనిస్తే దాన్నే కొనసాగించడం మంచిది. కొందరు పిల్లలు ఉదయం కాకుండా సాయంత్రం ఆడుకున్న తర్వాత పుస్తకాల ముందుకు రావడానికి ఇష్టపడతారు. ముదు చదువు, ఆ తర్వాతే ఆట అంటే వారికి ఏకాగ్రత ఉండదు. వారి మూడ్ బట్టి కొంత స్వేచ్ఛనిస్తూ మరొకవైపు చదువును ఆశ్రద్ధ చేయకుండా చూడగలగాలి.

**ఏ రోజుది ఆరోజే..** పాఠాలు పూర్తిచేయడంలో ఏ రోజుది అదరోజే అన్న ప్రణాళికను పిల్లలకు అలవాటు చేయాలి. సమయాన్ని వారిష్టానికి వదిలినా. . హోంవర్క్ చదవాల్సిన పాఠ్యాంశాలను పూర్తిచేయడానికి మాత్రం వాయిదా పద్ధతి కుదరదని నిచ్చిచ్చిగా చెప్పాలి. ఎప్పటి పాఠం అప్పుడు చదివితే ఒత్తిడి ఉండదని చెప్పాలి. పరీక్షలకు రివిజన్ చేసుకొంటే చాలు, సులభంగా మంచి మార్కుల తెచ్చుకోవచ్చన్నది నేర్పించాలి.

**సాయం..** చదువు విషయంలో వారికేదైనా చేయూత అవసరమైతే అందించడానికి సిద్ధంగా ఉన్నామనేది పిల్లలకు అర్థమైతే చాలు. ఉదయం నిద్ర లేపడం నుంచి ఏ రోజు ఏ సబ్జెక్టు చదువుకుంటున్నారో అడగి ఆ ప్రణాళికను ఆరి గదిల గోడపై స్టిక్ చేయడం వారికి అన్నింట్లో సాయంగా ఉంటేచాలు. ఇంట్లో అమ్మానాన్న చదవమన్నప్పుడల్లా వారి కోసమే చదువుతున్నామనే ఆలోచన రాకూడదు. తమ భవిష్యత్తు కోసం అమ్మానాన్నలు తమకు చదవడంలో చేయూతనిస్తున్నారనే ఆలోచన, అవగాహన పిల్లల్లో తెప్పించగలిగితే చాలు తల్లిదండ్రుల కోసం కాకుండా చదువు అనేది తమ బాధ్యత అనేది పిల్లలకు తెలుస్తుంది. ❑



17 చుక్కలు
9 చుక్కల వరకు మధ్య



కె. ప్రియాంక
విశాఖపట్నం

# అమ్మాయిలూ పరుగెడదామా !

మహిళలు.. వ్యాయామం అంటే మొదట నడకకే ప్రాధాన్యం ఇస్తారు. పరుగు పెట్టమటే బోలెడు కారణాలు చెబుతారు. ఇందుకోసం గ్రౌండ్‌లోనే కాదు ఇంట్లో ఉన్న చోటే ఉండీ పరుగు తీయొచ్చు. దీనివల్ల బోలెడు ప్రయోజాలు అంటారు వ్యాయామ నిపుణులు.



▸మొదట వేగంగా నడవండి. ఆపై పరుగు లాంటి నడకతో మొదలుపెట్టండి. రెండు రోజుల తర్వాత పరుగు వేగం అందుకుంటుంది. దీనివల్ల ఎక్కువ కెలోరీలు ఖర్చయి వేగంగా బరువు తగ్గుతారు. అంతే కాదు, కండరాలూ దృఢంగా మారతాయి.

▸ రక్తప్రసరణ సమస్యలు, అధికరక్తపోటు, గుండె సమస్యలూ అదుపులోకి వస్తాయి. శరీరం తీరైన ఆకృతి సంతరించుకుంటుంది. ఆరోగ్యకరమైన చర్మం సొంతమవుతుంది.

▸ కండరాలు దృఢంగా మారడంతోపాటూ, శరీరం కూడా తీరైన ఆకృతిలోకి వస్తుంది. పరుగు వల్ల మహిలల్లో రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లు వచ్చే ప్రమాదం సగానికి తక్కువగా ఉంటుందని పరిశోధకులు చెబుతున్నాయి. ❑

# పెదవులు పగలకుండా..

▸ పెదవులపై తేనె రాసి. ఆపై వేజిలీన్ రాసి పదిహేను నిమిషాలు వదిలేయాలి. ఆ తర్వాత తడిబట్టతో తుడిస్తే పెదవులు మెరవడమే కాదు పగలకుండా ఉంటాయి. ▸కీరా గుజ్జులో తేనె కలిపి పెదువలకు రాయాలి. పదినిమిషాలు తర్వాత నెమ్మదిగా తుడవాలి. ఇలా రెగ్యులర్ గా చేస్తే పెదవులపై తేమ ఎప్పుడూ ఉంటుంది. ▸ రాత్రి పడుకునే ముందు ఆలోవెరాజెల్‌ను పెదవులకు రాసుకోవాలి. వారానికి రెండు, మూడు సార్లు ఇలా చేస్తే పెదవులపై షైనింగ్ ఉంటుంది. ▸ఎక్కువగా నీల్లు తాగితే పెదవులు పొడిబారవు. ▸ బయటకు వెళ్లేటప్పుడు కచ్చితంగా లిప్‌బామ్ రాయాలి. ▸ పదేపదే లిప్స్‌ను నాలుకతో తడపొద్దు. ఇలా చేస్తే పెదువులు తొందరగా పొడిబారతాయి. ❑

## ముగ్గులకు ఆహ్వానం

**మా చిరునామా:**

ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ : cheli@vaartha.com

# భారీ ప్రక్షాళనతో ఆరెంజ్ ఆర్మీ ఐపిఎల్‌కు రెడీ




**కోచ్చి:** ఐపిఎల్ 2022 సీజన్‌లో దారుణంగా విఫలం అయిన ఆరెంజ్ ఆర్మీ ఈసారి ప్రమాదకరమైన జట్టుగా మారుతోంది. జట్టుప్రక్షాలనకు దిగిన ఆరెంజ్ ఆర్మీ కేన్ విలియమ్సన్‌తో సహా 12 మందిని వదిలేసి పనికొచ్చేవారినే కొనసాగించింది. వారిపై కోట్లు కుమ్మరించింది. మయాంక్ అగర్వాల్; హారీబ్రూక్, హెన్రిచ్ క్లాసెన్‌లను కొనుగోలుచేసి బ్యాటింగ్ బలోపేతం చేసుకుంది. ఆదిల్‌రషీద్; మయాంక్ మార్కెండేలతో స్పిన్‌విభాగం పటిష్టం చేసుకుంది. ఓపెనింగ్‌జోడిగా మయాంక్ అగర్వాల్, అభిషేక్‌శర్మలను ఎంపికచేసింది. మయాంక్‌కోసం సన్‌రైజర్స్ 8.25కోట్లు ఖర్చు చేసింది. అభిషేక్‌శర్మతోకలిసి మయాంక్ అగర్వాల్ ఓపెనింగ్‌కు వస్తాడు.

ఇక మిడిలార్డర్‌లో రాహుల్‌త్రిపాఠి, మార్క్‌రమ్, హారీబ్రూక్‌లు రావచ్చని అంచనా. త్రిపాఠి గత సీజన్‌లో 14 మ్యాచ్‌ల్లో 413పరుగులుచేసాడు. నంబర్3 స్థానంలో దుమ్మురేపాడు. త్రిపాఠి తర్వాత ఎయిడెన్ మార్క్‌రమ్ రాణించాడు. తర్వాత 13.25 కోట్లభారీ ధరకు కొనుగోలుచేసిన హారీబ్రూక్‌ఐదోస్థానంలో బరిలోకిదిగే అవకాశం ఉంది. మిడిలార్డర్‌బ్యాటర్‌గా మంచి రికార్డుఉన్న హారీబ్రూక్ ఫినిషర్‌రోల్‌తో ఉంటాడని సన్‌రైజర్స్ భావిస్తోంది. ఇక దక్షిణాఫ్రికా బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ సన్‌రైజర్స్ వికెట్‌కీపర్‌గా ఉంటాడు. కీపింగ్‌తోపాటు జట్టుకు కావాల్సిన ఫినిషింగ్ టచ్ ఇస్తాడని ఆరెంజ్ యాజమాన్యం అంచనా. ఈ ఏడాది టి20ల్లో సూపర్‌ఫామ్‌తో ఉన్న క్లాసెన్ 155 స్ట్రైక్‌రేట్‌తో 238 పరుగులుచేసాడు. ఇక జట్టులో ఏకైక ఆల్‌రౌండర్‌గా వాషింగ్టన్‌సుందర్‌కఢోకాలేదు. బౌలింగ్, బ్యాటింగ్‌రెండింటా సత్తా చూపిస్తాడు. ఇక భువనేశ్వర్‌కుమార్ సన్‌రైజర్స్ బౌలింగ్ టీమ్‌లీడర్. తోడుగా ఉమ్రాన్ మాల్లిక్, యార్కర్లకింగ్ నటరాజన్‌పేస్ మద్దతుగా నిలుస్తారు. ఇక స్పెషలిస్టు స్పిన్నర్‌గా ఆదిల్ రషీద్ ఆడటం ఖాయం. టి20 ప్రపంచకప్‌లో రషీద్‌కీలక పాత్ర పోషించాడు.

ఈ ఏడాది 24 టి20ల్లో 7.50 ఎకానమీతో 23 వికెట్లుతీసాడు. ఇక సన్ రైజర్స్ తుదిజట్టులో మయాంక్ అగర్వాల్, అభిషేక్ శర్మ, రాహుల్ త్రిపాఠి, ఎయిడెన్‌మార్క్‌రమ్, హారీ బ్రూక్, హెన్రిచ్ క్లాసెన్ వాషింగ్టన్‌సుందర్, భువనే శ్వర్‌కుమార్ ఆదిల్‌రషీద్, నటరాజన్, ఉమ్రాన్ మాలిక్‌లు ఉంటారని అంచనా. వీరితోపాటే మయాంక్ మార్కెండే, వివ్రాంత్‌వర్మ, సమర్థ్‌వ్యాస్, సన్వీర్‌సింగ్, ఉపేంద్ర యాదవ్; మయాంక్ దగర్, నితీష్‌కుమార్‌రెడ్డి, అకీల్ హోస్సేన్, అన్‌మోల్‌ప్రీత్ సింగ్‌లు కూడా జట్టులో కొనసాగుతారు.

## టీమిండియాలో పెరిగిన రాజకీయాలు

### శార్దూల్ ఠాకూర్‌కు పెరిగిన నెటిజన్ల మద్దతు




**ముంబయి:** టీమిండియా తుది ఎంపికలో బిసిసిఐ సెక్రెటరీ జైషా జోక్యం పెరిగిపోయిందని, గుజరాత్ ఆటగాళ్లకే ప్రాధాన్యం ఇస్తున్నారని సోషల్‌మీడియాలో నెటిజన్లు కోడైకూస్తున్నారు. బంగ్లాదేశ్‌తో ఆదివారంముగిసిన రెండో టెస్ట్‌లో కుల్దీప్‌యాదవ్‌ను పక్కనపెట్టి, జయదేవ్ ఉనద్కత్‌ను తీసుకోవడంతో ఈ వ్యవహారం మరింత రచ్చకెక్కింది. రెగ్యుల్‌పేస్ ఆల్‌రౌండర్ శార్దూల్‌ఠాకూర్‌ను ఆడించకుండా గుజరాత్‌ప్లేయర్ జయదేవ్‌ను ఆడించాల్సిన అవసరం ఏముందని విమర్శలు వెల్లువెత్తాయి. జైషా ఆదేశాలతోనే ఈమార్పులుచేసారని తెలుస్తోందని వ్యాఖ్యలుచేస్తున్నారు. శార్దూల్‌ఠాకూర్‌కు మద్దతుగా టీమిండియాలో రాజకీయాలు పెరిగాయని ఫ్యాన్స్ ట్వీట్లుపెట్టారు.

శార్దూల్ జట్టులో ఉండాలని, గుజరాత్ రాజకీయాలకు బలవుతున్నాడని పేర్కొన్నారు. శార్దూల్ రంజీట్రోఫీలు ఆడుకోవడం ఉత్తమమని సూచించారు. అయితే ఈ ట్వీట్లను శార్దూల్ లైక్‌చేయడం వివాదాస్పదం అయింది. కుల్దీప్‌యాదవ్‌ను కాదని జయదేవ్ ఉనద్కత్‌ను ఎంచుకోవడంపై ఓవైపు చర్చజరుగుతుంటే శార్దూల్ పరంగాకూడా సోషల్‌మీడియాకు చేరడంతో టీమిండియాలో రాజకీయాలున్నాయన్న చర్చ ఊపందుకుంది. 2018లో ఆరంగేట్రంచేసిన శార్దూల్‌కేవలం 8 టెస్టులుమాత్రమే ఆడి 27 వికెట్లుతీసాడు. తర్వాత జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్ వంటి బౌలర్లరాకతో తుదిజట్టులోకి శార్దూల్ రాలేదు. తాజాగా బంగ్లాతో టెస్టుసిరీస్‌కు ఎంపిక అయినా ఒక్కమ్యాచ్‌కూడా ఆడలేదు.

## మినీవేలంలో భారీ ధర పలికిన నెట్‌బౌలర్లు




**కోచ్చి:** ఐపిఎల్‌లో ఏజట్టుకూ ఆడకపోయినా నెట్‌బౌలర్లుగా కొన్ని ఫ్రాంచైజీల్లో చేరిన క్రికెటర్లు ఇపుడు మినీవేలంలో భారీ ధరకు అమ్ముడుపోయారు. జట్టులో నెట్‌బౌలర్‌గా కూడా కనీస గుర్తింపులేని భావించినవారు ఇపుడు భారీ ధరపలికారు. ఐపిఎల్ మినీవేలంలో ఇలాంటివారు ఎక్కువమందే ఉన్నారు. టి20 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్‌పై హ్యాట్రిక్‌తీసుకుని అందరిదృష్టిని ఆకర్షిఇంచిన ఐర్లాండ్‌యువపేసర్ జోషువా లిటిల్‌ను గతంలో సిఎస్కే నెట్‌బౌలర్‌గా తీసుకుంది. సీజన్‌మధ్యలోనే వదిలేసి వెళ్లిపోయాడు. ఈసారి గుజరాత్‌టైటాన్స్ ఏకంగా రూ.4.4 కోట్లకు కొనుగోలుచేసింది. అలాగే కుల్వంత్‌ఖేజ్రోలియా కూడా నిలిచాడేఉ. కెరీర్‌లో ఐదు ఊపిఎల్‌మ్యాచ్‌లు ఆడిన కుల్వంత్‌మూడు వికెట్లుతీసాడు. గతంలో ఆర్సీబి, ఢిల్లీకేపిటల్స్‌లో ఆడిన ఆతడు నెట్‌బౌలర్‌గా ఆర్సీబికి పనిచేసాడు. ఈసారి ఆతడిని కోల్‌కత్తానైట్‌రైడర్స్ కొనుగోలుచేసింది. ఐపిఎల్ పర్పుల్‌క్యాప్‌సాధించిన బౌలర్ మోహిత్‌శర్మ. పవర్‌ప్లేలో తనకు గుర్తింపు తెచ్చుకున్నాడు. గత ఏడాది ఎవ్వరూ కొనుగోలుచేయలేదు. దీనితో గుజరాత్ టైటాన్స్ నెట్‌బౌలర్‌గా తీసుకుంది. ఈసారి మినీవేలంలో 50 లక్షల బేస్‌దరకే టైటాన్స్ కొనుగోలుచేసింది. ఇక దేశవాళీల్లో అద్భుతంగా రాణించిన ముఖేష్‌కుమార్ మంచి పేసర్. చబెంగాల్‌క్రికెటర్‌గా ఆతడికి మినీవేలంలో గట్టిపోటీ వచ్చింది. ఢిల్లీకేపిటల్స్ ఆతడిని రూ.5.75 కోట్లకు కొనుగోలుచేసింది. గతంలో ఇదే ఫ్రాంచైజీలో ముఖేష్ నెట్‌బౌలర్‌గా పనిచేసాడు. ఈ ఏడాది అండర్19 ప్రపంచకప్‌సాధించిన భారత జట్టులో నిషాంత్ సింధు కూడా కీలకమే. ఎటమచేతివాటం స్పిన్నర్‌అయిన నిషాంత్ లెఫ్ట్‌హ్యాండ్ బ్యాటర్‌కూడా. మినీవేలంలో కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో పోరాడిన సిఎస్కే చివరకు రూ.60 లక్షలకు నిషాంత్‌ను కొనుగోలు చేసింది. గత సీజన్‌లో సిఎస్కేవద్దనే నెట్‌బౌలర్‌గా ఉన్న ఆతడిని రవీంద్రజడేజాకు బ్యాకప్‌గా తయారుచేయాలనేది సిఎస్కేప్లాన్‌గా ఉంది.




## టెస్టుసిరీస్ తొలిమ్యాచ్‌లోనే ప్రపంచరికార్డ్

**కరాచి:** పాకిస్థాన్‌తో రెండుమ్యాచ్‌ల టెస్టుసిరీస్ ఆడుతున్న న్యూజిలాండ్ 145 ఏళ్లక్రికెట్‌చరిత్రలో రికార్డును నమోదుచేసింది. కరాచీ వేదికగా ప్రారంభించిన తొలిమ్యాచ్‌లో ప్రపంచరికార్డును నమోదు చేసింది. టాస్‌గెలిచిన ఆతిథ్యఊపాకిస్థాన్ తొలుత బ్యాటింగ్ ఎంచుకోగా న్యూజిలాండ్‌కెప్టెన్ టిమ్‌సౌథీ బౌలింగ్ దాడిప్రారంభించాడు. ఈక్రమంలో నాలుగో ఓవర్‌లో బంతిని అజాజ్‌పటేల్‌చేతికి ఇవ్వగా స్పిన్‌తో తిప్పేసాడు. ఈ బాల్‌ను అంచనావేయడంలో పాక్ ఓపెనర్ అబ్దుల్లా షఫీక్ ఏడుపరుగులకే విఫలం కాగా వికెట్‌కీపర్ టామ్‌బ్లండల్ ఆతడిని స్టంపౌట్‌చేసాడు. ఇక ఏడో ఓవర్‌మొదటి బంతికి బ్రాస్‌వెల్ బౌలింగ్ లోనూ వన్‌డౌన్ బ్యాటర్ షాన్‌మసూద్‌ను మూడు పరుగులకే ఇదేరీతిలో బ్లండల్ స్టంపౌట్‌చేసాడు. ఈ క్రమంలోనే ప్రపంచరికార్డు నమోదయింది. 145 ఏళ్లపురుషుల టెస్టుక్రికెట్ చరిత్రలో ఇలా తొలిరెండు వికెట్లు స్టంపౌట్‌ద్వారా లభించడం ఇదేమొదటిసారి కాగా ఓవరాల్‌గా రెండోసారి. 1976లో ఆస్ట్రేలియా వెస్టిండీస్ మహిళాజట్లమధ్య జమైకాలో జరిగిన టెస్టులో తొలిసారి ఈ ఫీట్‌నమోదయింది. ఈమ్యాచ్‌లో ఆసీస్ ఆఫ్‌స్పిన్నర్ మారీ కార్నిష్ నాలుగు వికెట్లు తీసాడు. టూయీ బ్రౌనీ, జాస్మిన్‌సామీ, గ్లోరియా గిల్‌లను ఔట్‌చేసారు. అందులోమూడు స్టంపౌట్‌లే ఉన్నాయి.

## న్యూజిలాండ్ సిరీస్‌కోసం పాక్‌జట్టు ప్రక్షాళన



**కరాచి:** సద్దఏశంలో ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో వైట్‌వాష్‌కు గురైన పాకిస్థాన్ మరోపోరుకు సిద్ధం అయింది. న్యూజిలాండ్‌తో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను ప్రారంభించింది. కరాచీ వేదికగా సోమవారం ప్రారంభం అయిన తొలి టెస్టు ద్వారా నాలుగేళ్ల విరామం తర్వాత సర్ఫరాజ్ అహ్మద్ మళ్లీ వచ్చాడు. మహ్మద్ ఱిజ్వాన్‌ను తప్పించిన మేనేజ్ మెంట్ ఆతడి స్థానంలో తుదిజట్టుకు సర్ఫరాజ్‌ను ఎంపికచేసింది. దక్షిణాఫ్రికాతో చివరిసారి ఆడిన సర్ఫరాజ్ నాలుగేళ్ల తర్వాత జట్టులోకి వచ్చాడు. అంతర్జాతీయ టెస్టుల్లో 2010లో ఎంట్రీ ఇచ్చిన 35 ఏళ్ల ఇవికెట్‌కీపర్ బ్యాటర్‌గా ఉన్న సర్ఫరాజ్‌కు పాక్‌గడ్డపై ఇదే తొలిటెస్టు.

ఇక 2018లో అరంగేట్రంచేసిన పేసర్ మిర్‌హంజాకూడా కివీస్‌తో సిరీస్‌లో పునరాగమనంచేసాడు. తొలుత జట్టుకు ఎంపికచేయలేదు. చివరినిమిషంలో పేసర్‌కు చోటు దక్కింది. ఛైర్మన్ రమీజ్‌రజాను తప్పించి నజమ్‌సేథీని నియమించిన పాక్ చీఫ్‌సెలక్టర్‌గా మాజీ కెప్టెన్ షాహిద్ ఆఫ్రిదికి పగ్గాలు ఇచ్చింది. ఈక్రమంలోనే న్యూజిలాండ్‌సిరీస్‌కు వైస్‌కెప్టెన్ రిజ్వాన్‌ను తప్పించారు. ఒకటిరెండు మ్యాచ్‌ల స్కోర్ ఆధారంగా రిజ్వాన్‌ను తప్పించేస్తారా, సర్ఫరాజ్‌ను తీసుకోవడం మంచిదే కానీ అందుకోసి రిజ్వాన్‌ను ఎందుకు బలిచేసారని సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. ఈనిర్ణయం ఆఫ్రిదిదా లేక బాబర్ ఆజందేనా అంటూ ట్వీట్లతో నిరసన తెలిపారు.

## మ్యూచువల్ ఫండ్స్ 7% వృద్ధి

**ముంబై, డిసెంబరు 26:** గతేడాది మెరుగైన వృద్ధిని సాధించిన దేశీయ మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ ఈ యేడాది ఆశించిన స్థాయిలో ఫలితాలను సాధించలేకపోయిందని విశ్లేషకులు తెలిపారు. భారత ఈక్విటీ మార్కెట్లు పెద్దగా రాణించకపోవడంతో మ్యూచువల్‌ఫండ్స్ (ఎంఎఫ్) పరిశ్రమలో నిధులు, ఇన్వెస్టర్లు కూడా పెరగలేదు. ముఖ్యంగా యేడాది ప్రారంభంలో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, గ్లోబల్ సరఫరా, అధిక ద్రవ్యోల్బణం, వడ్డీరేట్ల పెంపు ధోరణి వంటి కారణాలతో ఈ యేడాది ఎంఎఫ్ పరిశ్రమ నెమ్మదించింది. దీనివల్ల పరిశ్రమ నిర్వహణలో ఉన్న ఆస్తుల విలువ స్వల్పంగా రూ.2,65 లక్షల కోట్లు అంటే 7శాతం మాత్రమే పెరిగింది. గతేడాది పరిశ్రమ ఆస్తుల వృద్ధి రూ.7లక్షల కోట్లు అంటే 22శాతంగా నమోదైంది. అయితే వచ్చే 2023లో పరిశ్రమ నిలదొక్కుకుంటుందని, ఎంఎఫ్ నిర్వహణ లోని ఆస్తుల విలువ రూ.44 లక్షల కోట్లకు చేరుకుంటుందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. దీనికి కొత్త ఇన్వెస్టర్లు, ఆర్థిక వృద్ధి వంటి అంశాలు దోహదపడతాయంటున్నారు. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా డేటా ప్రకారం, ఈ యేడాది నవంబరు నాటికి ఎంఎఫ్ పరిశ్రమ నిర్వహణలోకి ఆస్తుల విలువ రూ.40.37 లక్షల కోట్లతో రికార్డు స్థాయికి చేరుకుంది. 2020లో రూ.31 లక్షల కోట్లుగా ఉన్న పరిశ్రమ నిర్వహణలోకి ఆస్తులు రెండేళ్లలో గణనీయంగా పెరిగాయి. ఈ యేడాది స్వల్పంగా పెరిగినప్పటికీ వరుసగా పదో యేటా ఎంఎఫ్ నిర్వహణలోని ఆస్తుల విలువ వృద్ధి నమోదు చేసింది.




## జోరు తగ్గిన ఐపిఒలు

**ముంబై, డిసెంబరు 26:** గత యేడాది లో పోలిస్తే 2021 లో ఐపిఒల సంఖ్య దాదాపు సగానికి పడిపోయింది. కానీ పబ్లిక్ ఇష్యూలో షేర్లు దక్కించుకున్న వారికి మాత్రం సగటున 32 శాతం వరకు ప్రతిఫలం అందడం విశేషం. ఈ యేడాది ఇప్పటి వరకు 38 కంపెనీలు ఐపిఒకు వచ్చాయి. క్రితం సంవత్సరం ఈ సంఖ్య 65గా ఉన్న విషయం విదితమే. ఈయేడాది పబ్లిక్ ఇష్యూకి వచ్చిన కంపెనీలు దాదాపు రూ.59వేల కోట్లు సమీకరించాయి. 2021లో ఈమొత్తం రికార్డుస్థాయిలో 1.31 లక్షల కోట్లుగా నమోదైంది. సగటు ఐపిఒ పరిమాణం కూడా క్రితం సంవత్సరంతో పోలిస్తే రూ.2,022 కోట్ల నుంచి రూ.1,844 కోట్లకు పడిపోయింది. 2022లో ఐపిఒకి వచ్చిన కంపెనీల్లో దాదాపు 80 శాతం కంపెనీలు లాభాల్లో ఉండడం విశేషం. అదానీ విల్మర్ 2022లో ఇన్వెస్టర్లకు లాభాలను తెచ్చి పెట్టాయి. ఇది దాదాపు 183శాతం రిటర్న్ను ఇచ్చింది. తర్వాత హారి ఓం పైప్స్ 137శాతం రాబడితో ఇన్వెస్టర్లను మురిపించింది. మొత్తంగా ఈయేడాది ఐపిఒ




కి వచ్చిన వాటిలో నాలుగు కంపెనీలు ఇన్వెస్టర్ల సంపదను రెట్టింపు చేశాయి. మరో 18 కంపెనీలు రెండంకెల రాబడినివ్వడం విశేషం. ఈయేడాది ఇన్వెస్టర్ల సంపదను హారించేసిన ఐపిఒలూఉన్నాయి. వాటిలో ప్రభుత్వ రంగ సంస్థ ఎల్‌ఐసి కూడా ఉండడం విశేషం. రూ.21వేల కోట్ల సమీకరణ లక్ష్యంతో ఐపిఒకి వచ్చిన ఈ కంపెనీ షేర్లు 8.1 శాతం నష్టంతో స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదయ్యాయి. ఇష్యూ ధరతో పోలిస్తే ప్రస్తుతం 20శాతం నష్టంతో ట్రేడవుతున్నాయి. అయితే దేశంలోనే అతిపెద్ద ఐపిఒగా ఎల్‌ఐసి నిలిచింది. రూ.20,557 కోట్లతో అగ్రస్థానం దక్కించుకోగా తర్వాతస్థానాల్లో డెలివరీ రూ.5,235 కోట్లు, అదానీ విల్మర్ రూ.3,600 కోట్లు, వేదాంతా ఫ్యాషన్ రూ.3,149కోట్లు, గ్లోబల్ హెల్త్ రూ.2,205 కోట్లు ఉన్నాయి. 38 ఐపిఒల్లో కేవలం రెండుమాత్రమే కొత్తతరం టెక్నాలజీ కంపెనీలు. గత యేడాది ఐపిఒకు వచ్చిన పేటిఎం, కొన్ని సాంకేతిక సంస్థల షేర్లు పేలవ ప్రదర్శన చేయడం వల్ల ఈ యేడాది ఇలాంటివి 2 మాత్రమే ఐపిఒకు వచ్చాయి. హర్షఇంజినీర్స్ ఐపిఒకు 75 రెట్ల ఆదరణదక్కింది. ఎలక్ట్రానిక్స్‌మార్ట్ ఇండియా 72 రెట్లు, డిసిఎక్స్ సిస్టమ్స్ 70 రెట్లు తర్వాత స్థానాల్లో నిలిచాయి. ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న ధరలను అదుపు చేసేందుకు ఆయా దేశాల కేంద్ర బ్యాంకులు తమ ద్రవ్య విధానాన్ని కఠినతరం చేశాయి.

## క్రిప్టో బిలియనీర్లకు 116 బిలియన్ల కరెన్సీ నష్టం




**ముంబై, డిసెంబరు 26:** క్రిప్టో కరెన్సీ ఎంత వేగంగా అంచనాలను మించి విలువను పెంచుకుంది. దీంతో చాలా మంది క్రిప్టోకరెన్సీ పరిశ్రమలో భారీఎత్తున పెట్టుబడులు పెట్టి బిలియనీర్లుగా మారిపోయారు. కానీ గత కొంతకాలంగా క్రిప్టో కరెన్సీ పరిశ్రమలో బేర్‌మార్కెట్, దివాలా దాఖలాల మధ్య, వ్యవస్థాపకులు, పెట్టుబడిదారులు భారీఎత్తున తమ సంపదను కోల్పోయారు. కేవలం 2022 మార్చి నుంచి అంటే తొమ్మిది నెలల్లోపే 116 బిలియన్ల సంపదను కోల్పోయినట్లు కాయిన్ టెలిగ్రాఫ్ నివేదించింది. అలాంటి 17 మంది వ్యక్తులు ఏకంగా తమ వ్యక్తిగత ఈక్విటీని కోల్పోయారని, వారిలో 15 మందికిపైగా మార్చి నుంచి తమ సంపదలో సగానికిపైగా నష్టపోయారని నివేదిక పేర్కొంది.

## అంబానీ కంపెనీ వేలంలో ట్విస్ట్..

**ముంబై, డిసెంబరు 26:** నష్టాలతో కూరుకుపోయిన అనిల్ అంబానీకి చెందిన చాలా కంపెనీలు వరుసగా వేలం జరుగుతోంది. ఇప్పటికే నావల్, రిలయన్స్ ఇన్‌ఫ్రాటెల్ కంపెనీల బిడ్డింగ్ జరిగింది. అయితే ఇప్పుడు ఆయనకు చెందిన రిలయన్స్ కేపిటల్ కొనుగోలుకు చాలా మంది నుంచి పోటీ పెరుగుతోంది. రిలయన్స్ కేపిటల్ వేలం ప్రక్రియ రోజురోజుకూ ఆసక్తికరంగా మారింది. ఎందుకంటే హిందూజా గ్రూప్ తన కొత్త ఆఫర్ ప్రకటించడమే దీనికి ప్రధాన కారణంగా ఉంది. రూ.8,640 కోట్లను ఆఫర్ చేసిన టొరంటో ఇన్వెస్ట్‌మెంట్స్ కంటే కంపెనీ రూ.760 కోట్లు ఎక్కువగా ఆఫర్ చేస్తూ రూ.9,400 కోట్లతో కొత్త బిడ్ దాఖలు చేసింది. దీంతో పోటీలో ఉన్న బిడ్డర్లు ఆశ్చర్యానికి గురవుతున్నారు. రిలయన్స్ కేపిటల్ వ్యాపారాన్ని చేజిక్కించుకోవాలని నిర్ణయించిన హిందూజా గ్రూప్ నిర్ణయంతో కంపెనీకి క్రేజ్ పెరుగుతోంది.



బిడ్డింగ్ సమయం పూర్తైన తర్వాత కంపెనీ భారీ మొత్తానికి బిడ్ దాఖలు చేయడం పోటీలోని హీట్‌ను పెంచేస్తోంది. అయితే ఇది బిడ్డింగ్ ప్రక్రియకు పూర్తిగా విరుద్ధమైనదని అంటున్నారు. ఈపరిస్థితుల్లో కొత్తగా హిందూజాగ్రూప్ వేసిన బిడ్ చెల్లుబాటు అవుతుందా? లేదా అనే విషయాలు తెలియాల్సి ఉంది. దీనికిముందు హిందూజా రూ.8,110 కోట్ల బిడ్ దాఖలుచేసింది. అయితే కట్‌ఆఫ్ తర్వాత ఆఫర్‌ను రూ.9,400 కోట్లకు పెంచింది. హిందూజా కొత్త ఆఫర్‌లో రిలయన్స్ కేపిటల్ కోర్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీకి రూ.8,800 కోట్ల చెల్లింపు ఉంది. కంపెనీ ఇన్సూరెన్స్ నుంచి బ్రోకింగ్ వరకు 20 ఎంటిటిలను కలిగి ఉంది.

## స్మార్ట్‌ఫోన్ మార్కెట్ 5% పతనం!


**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** దేశీయ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ ఈ యేడాది అనేక కారణాలతో నెమ్మదించింది. అధిక ద్రవ్యోల్బణం, సరఫరా సమస్యలు, విడి పరికరాల కొరత వంటి కారణాలతో ప్రస్తుత యేడాది స్మార్ట్‌ఫోన్ మార్కెట్ 5 శాతం పడిపోయింది. అయితే ప్రతికూల ప్రభావం ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో వచ్చే యేడాది కూడా మార్కెట్ ఒత్తిడిని ఎదుర్కోవాల్సి ఉంటుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతానికి దేశవ్యాప్తంగా 60 కోట్ల కంటే ఎక్కువ మంది స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు ఉన్నారు. ఎక్కువ సంఖ్యలో ప్రజలు ఫీచర్ ఫోన్ల నుంచి స్మార్ట్‌ఫోన్లకు మారడం ద్వారా పరిశ్రమ వృద్ధి చెందనుంది. వచ్చే యేడాది ఇది సాధ్యం అయ్యే అవకాశాలున్నాయని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కౌంటర్ పాయింట్ రీసెర్చ్ ప్రకారం, వచ్చే యేడాది స్మార్ట్‌ఫోన్ మార్కెట్ వేగంగా పెరగనుంది. ఈ యేడాది ఇప్పటికే మూడింట ఒక వంతు స్మార్ట్‌ఫోన్‌లలో 5జి సేవలు అందుబాటులోకి వచ్చాయి. 2023లో ఇది 50శాతానికి పెరగవచ్చని పరిశ్రమ విశ్లేషకులు అంకిత్ మల్హోత్రా చెప్పారు. కొత్త యేడాదిలో ద్రవ్యోల్బణం కూడా తగ్గుముఖం పడుతుందని ఆశిస్తున్నాం. తద్వారా కొత్త స్మార్ట్‌ఫోన్ కొనుగోళ్లు పెరుగుతాయని కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ పేర్కొంది.



## వాణిజ్యం

### న్యూఇయర్‌లోనూ వర్క్ ఫ్రమ్ హోమ్..

**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** కరోనా వైరస్ పుట్టినిల్లైన చైనాలో కేసులు రోజురోజుకూ క్రమంగా పెరుగుతున్నాయి. కొత్త రకం వేరియంట్ లక్షల మందిని ఆసుపత్రుల పాలు చేస్తోందని వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో కంపెనీల్లోనే కాకుండా ఉద్యోగుల్లోనూ భయాలు మొదలయ్యాయి. దీనిలో భాగంగా కంపెనీలు 2023లోనూ హైబ్రిడ్ విధానాన్ని ఎంచుకోవచ్చని భావిస్తున్నారు. ఫ్లిప్‌కార్ట్, మారికో, టాటా స్టీల్, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ, బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్‌తో పాటు మరిన్ని కంపెనీలు హైబ్రిడ్ విధానాన్ని కొనసాగించేందుకు అనుకూలంగా ఉన్నాయి. మరిన్ని కంపెనీలు ఇదే బాటను ఎంచుకునే అవకాశం ఉంది. దీని వల్ల ఉద్యోగులకు మంచి అవకాశం లభించవచ్చు. పైగా హైబ్రిడ్ మోడల్ వర్క్ అనేది కంపెనీలు, ఉద్యోగుల మధ్య ప్రాధాన్యత



ఎంపికగా మారుతోంది. పైగా ఇటు ఉద్యోగాన్ని, అటు కుటుంబాన్ని ఏకకాలంలో బ్యాలెన్స్ చేసేందుకు వర్క్ ఫ్రమ్ హోం దోహదపడుతుందని చాలా మంది ఉద్యోగులు భావిస్తున్నట్లు పలు సర్వేల్లో వెల్లడైంది. చాలా ఐటి సేవల కంపెనీలు తమ ప్రాజెక్టులకు అనుగుణంగా ఉద్యోగులు వారంలో కనీసం మూడు రోజులు ఆఫీసులకు వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నాయి. దీనికి సంబంధించి రోస్టర్ తయారు చేయాలని మేనేజర్లకు కూడా సమాచారం ఇచ్చాయి. దీని వల్ల ఆఫీసుల్లో ఉద్యోగులు ఒకరిని ఒకరు కలవడం మంచి రిలేషన్‌షిప్ పెరగడానికి దోహదపడుతోందని కంపెనీలు భావిస్తున్నాయి. ఇది వారం ప్రొడక్టివిటీని కూడా పెంచడానికి సహాయకారిగా నిలుస్తుందని వారు అంటున్నారు. కంపెనీ గత కొన్ని నెలలుగా హైబ్రిడ్ మోడల్‌ను అమలు చేస్తోందని ఫ్లిప్‌కార్ట్ చీఫ్ పీపుల్ ఆఫీసర్ వెల్లడించారు. ఇదే సమయంలో ఎల్‌టిమైండ్ ట్రీ ప్రస్తుతం 100 శాతం ఉద్యోగులు ఆఫీసులకు రప్పిస్తున్నప్పటికీ, ఉద్యోగుల డిమాండ్, అవసరాలకు అనుగుణంగా హైబ్రిడ్ మోడల్ గురించి ఆలోచించవచ్చని కంపెనీ తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.